ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 176, పేజీలు : 10+4 వెల : 6.50


## మణిపూర్‌లో ఇంటర్నెట్ పాక్షిక పునరుద్ధరణ

5లో

## 20యేళ్లలో తొలిసారి సింగపూర్‌లో మహిళకు ఉరి!



## చంద్రుని కక్ష్యకు చేరువగా.. దూసుకుపోతున్న చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), జులై 25 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని కక్ష్యకు మరింత చేరువైంది. మంగళవారం మధ్యాహ్నం భూకేంద్రాల నుంచి జరిపిన ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతమైంది. చంద్రయాన్-3ని భూ బదిలీ కక్ష్యకు దూరంగా, చంద్రుని కక్ష్యకు దగ్గరగా చేర్చడానికి చేపట్టిన 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ ఇది. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి మంగళవారం మధ్యాహ్నం 2.19 గంటల నుంచి 2.41 గంటల దాకా అంటే 22 నిమిషాల పాటు ఈ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ ≫2



## రాష్ట్రానికి భారీ వర్ష సూచన

### వాయుగుండంగా మారే దిశలో ఉపరితల ఆవర్తనం

**విజయవాడ,జులై 25ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం. ప్రభావంతో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ ఉపరితల ఆవర్తనం బుధవారం నాటికి వాయుగుండంగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి.ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వానలు కురుస్తాయని విజయవాడ(అమరావతి) వాతావరణం కేంద్రం అధికారిణి స్టెల్లా తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల రీత్యా రాష్ట్ర వ్యాప్తంగా మరో అయిదు రోజుల పాటు భారీ వర్షాలు కురవను ≫2

## 'అన్నదాత సుఖీభవ'తో ప్రతి రైతుకు రూ.20వేలు

- గతంలోని అన్ని పథకాలు పునరుద్ధరిస్తాం
- రాష్ట్రంలో గంజాయి తప్ప మరేసాగు సాగడంలేదు
- మీడియాతో చంద్రబాబు



**అమరావతి, జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయరంగం ఎంత సంక్షోభంలో కూరుకుపోతుందో చెప్పటానికి వైఎస్సార్సీ నాలుగేళ్లపాలన నిదర్శనమని, రైతన్న వెంటిలేటర్‌పై ఉంటే సిఎంలో స్పందన లేదని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. మంగళవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఖరీఫ్ ప్రారంభమైనా రాష్ట్రంలో ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 27శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు.. నెల్లూరులో మరీతక్కువగా 42శాతం, చిత్తూరులో 36, కడప 48, అనంతపురం 26, కర్నూలు 28, తూర్పు గోదావరి, 42, పశ్చిమగోదావరిలో 40శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. జూన్ 1 నాటికే వర్షాలు పడిఉంటే ఇప్పటికే చాలా వరకు సాగు ప్రారంభం కావాలి కానీ, పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. రైతుల పరిస్థితి, వ్యవసాయ స్థితితులపై ఇంతవరకు సమీక్ష చేసింది లేదన్నారు. ప్రత్యామ్నాయ పంటల గురించి ఆలోచించటం లేదన్నారు.,. ఎటువంటి ప్రణాళికులను ప్రభుత్వం తయారుచేయలేదని అన్నారు. నాలుగేళ్లలో సాగును చంపేసి, రైతులను ఈ సిఎం ముంచేశారన్నారు.. రైతులపై ప్రేమ, బాధ్యత, వ్యవసాయంపై అవగాహన లేదన్నారు. రైతన్న నేడు వెంటిలేటర్‌పై ఉన్నాడని, ఇది చాలా భయంకరమైన పరిస్థితి అని అన్నారు. నాలుగేళ్లలో 3 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. నాలుగేళ్లలో రైతులక అప్పులు తప్ప ఈ ప్రభుత్వం ఒరగబెట్టింది శూన్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు తప్ప, ఏ సాగు అయినా బాగుందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ పంటవేసే రైతు అయినా బాగున్నాడా? అని ప్రశ్నించారు. పల్నాడు, గుంటూరు జిల్లాలు అనగానే మిర్చి, గోదావరి జిల్లాలు పేరు చెప్పగానే ధాన్యం రైతులు, అనంతపురం జిల్లాలో వేరుశనగ, కర్నూలు జిల్లాలో పత్తిరైతు, ఉత్తరాంధ్రలో ≫2



## రైతులకు చేయూత

### ఉద్యాన పంటల అధిక ఉత్పత్తికి ప్రణాళిక

### ఆరు ఆహార శుద్ధి కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

### ఐదు యూనిట్లకు శంకుస్థాపన

**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయంరంగంలో ఉద్యాన పంటల అధిక ఉత్పత్తికి ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతులు పండించిన పంట ఉత్పత్తులకు అదనపు విలువ చేకూర్చడం ద్వారా వాటికి గిట్టుబాటు ధర కల్పించడంమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపింది.ఇందు కోసం గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళవారం ఉదయం తన వ్యక్తిగత కార్యాలయం నుంచి రాష్ట్రంలో రూ.1,719 కోట్లు తలపెట్టిన 11 ఆహారశుద్ధి ప్రాజెక్టులను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో ఆరు యూనిట్లుకు ప్రారంభోత్సవం చేసారు.అయిదు యూనిట్లకు శంకుస్థాపన చేసారు. ఆపరేషన్ గ్రీన్స్ కింద ఒక్కొక్కటి రూ.5.5 కోట్లుతో అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం తుమ్మగుంట పల్లి, చిత్తూరు జిల్లా గంగవరం మండలం పత్తికొండ, బైరెడ్డిపల్లి మండలం చప్పిడిపల్లి, సోమల మండలం కామిరెడ్డివారి పల్లెలో నాలుగు టామాటా విలువ ఆధారిత యూనిట్లు ఏర్పాటు చేసారు. ఒక్కో యూనిట్ సామర్థ్యం ఏడాదికి 3,600 టన్నులు, ఒక్కో యూనిట్‌లో 15 మంది చొప్పున నాలుగు యూనిట్లు ద్వారా 60మందికి ఉపాధి లభిస్తుంది.2,414 మంది ≫2


## ఉత్పత్తుల అభివృద్ధిలో నాబార్డు పాత్ర కీలకం: గవర్నర్

2లో

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ సస్పెన్షన్

**విజయవాడ,జులై 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు,రాష్ట్ర పన్నుల చీఫ్ కమీషనర్ కార్యాలయంలో సూపరింటెండ్‌గా పని చేస్తున్న కెఆర్ సూర్యనారాయణపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటువేసింది. ఆ మేరకు ప్రభుత్వం ప్రొసిడింగ్స్ జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యేంత వరకు ఆయనపై సస్పెన్షన్ ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంటూ రాష్ట్ర పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్ ప్రోసీడింగ్స్‌ను జారీ చేసారు.

2019 నుంచి 2021 మధ్య కేఆర్ సత్యనారాయణతో పాటు సహ ఉద్యోగులు మెహర్‌కుమార్, సంధ్య, వెంకట చలపతి, సత్యనారాయణలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరించారని ప్రభుత్వం అభియోగం మోపింది. ఎపి జిఇఎ ఎపి కమర్షియల్ ట్యాకెస్ సంఘాల అధ్యక్షుడిగా ఉన్న సూర్యనారాయణ వ్యాపారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసారని ప్రభుత్వం అభియోగాల్లో తెలిపింది.వీటిపై విజయవాడ సిటీ పోలీసులు కుడా కేసు నమోదు చేసారని,అయితే ఆయన ఇప్పటికి విచారణకు సహకరించకుండా పరారీలో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ ఉద్యో ≫2



భారీ వర్షాల కారణంగా నోయిడాలో నీటమునిగిన వందలాది కార్లు

# రాష్ట్రానికి భారీ వర్ష సూచన

≫న్నాయి. భారత వాతావరణ శాఖ అంచనాలను అనుసరించి పశ్చిమ మధ్యస్థ అనుకుని వున్న వాయవ్య బంగాళా ఖాతం మీదుగా ఉత్తరాంధ్ర -దక్షిణ ఒడిశా మీదుగా ఆవర్తనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉంది. ఆ దృష్ట్యా ప్రజలు, సముద్ర, నది తీరవాసులు అప్రమత్తంగా ఉండాలని,మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, అనంతపురం, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని పలు చోట్ల మాత్రం కుంభవృష్టి కురిసింది.విజయవాడ నగరంలోను,పరిసర పట్టణాలు, గ్రామాల్లోను పూర్తిగా ముసురు వాతావరణం నెలకొని ఉంటుంది.గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలను వాన ముంచెత్తింది. నగరంలోని రోడ్లు జలమయమయ్యాయి, వాగులు పొంగిపొర్లాయి. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కృష్ణానదికి ఉపనదులు,వాగులు,వంకలు,యేర్ల నుంచి వరద నీరు వచ్చి చేరడం పరవళ్ళు తొక్కుతుంది.

# అస్మదీయులకు ఒకరూలు.. తస్మదీయులకు మరో రూలా?

## కేంద్రాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూలై 25:** కొన్ని రాష్ట్రాల్లో చట్టాలను అమలుచేసేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందంటూ సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. నాగాలాండ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ను కల్పించే విషయంలో వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీ సొంత పార్టీ పాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మీకు అనుకూలంగా లేని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మీ ప్రభుత్వాలు ఉన్న దగ్గర మాత్రం ఎలాంటి చర్యలు ఉండటం లేదు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలంటూ నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఆదేశాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంపై దాఖలైన ధిక్కార పిటిషన్ను విచారిస్తూ రిజర్వేషన్ అనేది రాజ్యాంగపరమైన హక్కు. మహిళల రిజర్వేషన్ కూడా అందులో భాగమే. వాటిని అమలు చేయకుండా ఎలా ఉంటారు? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. మహిళల విద్య, ఆర్థిక స్థితిగతులు, సామాజిక స్థాయి పరంగా నాగాలాండ్ మెరుగైన స్థితిలో ఉంది. ఇలాంటి రాష్ట్రంలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని మేం అంగీకరించలేకపోతున్నాం అని పేర్కొంది. ఈ విచారణ సందర్భంగా బీజెపిపాలితరాష్ట్రమైన మణిపూర్లో నెలకొన్న ఉద్రిక్తతల గురించి కూడా ప్రస్తావించింది.

# రైతులకు చేయూత

≫రైతులకు లబ్ది కలుగుతుంది.విజయనగరంలో రూ.4కోట్లతో నిర్మించిన ఆరోగ్య మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ను సీఎం జగన్ ప్రారంభించారు.ఏటా 7,600ల టన్నుల ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ద్వారా రాగిపిండి. మిల్లెట్ బిక్కీలు, బిస్కెట్లు,సేమ్యా తయారు చేస్తారు. 20మందికి ఉపాధి లభిస్తుంది. ఈ యూనిట్ నిర్వహణ కోసం 1000మంది రైతులతో ఏర్పడిన ఆరోగ్య మహిళా రైతు ఉత్పత్తిదారుల్లో సభ్యులు అందరు మహిళే ఉంటారు.ఇక్కడ పనిచేసేది కూడా వారే. కర్నూలు జిల్లాలో ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం ఒక్కో యూనిట్ రూ.లక్ష చొప్పున రూ.కోటితో 100 సోలార్ డీహ్రా డ్రైషన్ యూనిట్లు ఏర్పాటు చేసారు. ఒక్కో యూనిట్ ఆరు టన్నుల చొప్పున ఏటా మొత్తం ఆరు వేల టన్నుల ఉల్లిని ప్రాసెస్ చేసే సామర్థ్యం ఈ యూనిట్లకు ఉంది. వీటిని సిఎం జగన్ ప్రారంభించారు. రూ.1,692 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఐదు ఆహారశుద్ది పరిశ్రమలకు సిఎం జగన్ భూమి పూజ చేసారు.వీటిలో చాక్లెట్ల కంపెనీ, వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్, మూడు టమాటా ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. వీటి ద్వారా 745 మంది లభించనుంది.36,588 మంది రైతులకు లబ్ది చేకూరుతుంది.వీటిలో ప్రధానమైనది మాండలెజ్ చాక్లెట్ కంపెనీ యూనిట్, బిస్కెట్లు, చాక్లెట్లు తయారీ కంపెనీ నిర్మిస్తోంది. ఏటా 2.20లక్షల టన్నుల కోకో ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ద్వారా 500 మందికి ఉపాధి లభిస్తుంది.18వేల మంది రైతులకు లబ్ది కలుగుతుంది.సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామం వద్ద 11 ఎకరాల్లో రూ.75 కోట్లతో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు.ఏటా 55,620 టన్నుల వేరుశనగను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటవుతున్న ఈ యూనిట్ ద్వారా 200మందికి ఉపాధి లభిస్తుంది.15వేల మంది రైతులకు లబ్ది కలుగుతుంది.ఆపరేషన్ గ్రీన్స్ స్కీమ్లో భాగంగా ఒక్కొక్కటి రూ.5.5 కోట్ల అంచనాతో అనంతపురం జిల్లాలో కల్యాణదుర్గం, కుందుర్పి, సత్యసాయి జిల్లాలో చెన్నే కొత్తపల్లిలో టమాటా ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క యూనిట్ సామర్థ్యం ఏటా 3600 టన్నులు,వీటి ద్వారా 45 మందికి ఉపాధి లభిస్తుంది. ప్రతి ఏటా 3.14లక్షల టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్ల ద్వారా 925 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలుగుతుందన్నారు.40,307 మంది రైతులకు మేలు జరుగుతుందన్నారు.వీటితో పాటు రైతు భరోసా కేంద్రాలు అనుబంధంగా నిర్మించిన 421 కలెక్షన్ సెంటర్లు, 43 కోల్డ్రూమ్స్ను రైతులకు అంకితం చేసినట్లు ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం అవసరమైన ముడి సరుకును రైతుల నుంచి సేకరించే సందర్భంగా వారికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు మించి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. రైతులకు ఏ విధంగా నైనా ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసారు. ప్రభుత్వం రైతుల ఉత్పత్తులను దళారుల పాలు కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ను ఏర్పాటు చేస్తామనే వాగ్దానాన్ని అమలు చేస్తూనే మరింతగా ప్రయోజనాన్ని వారికి కలిగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు.ప్రతి వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు.ఆర్బికెల్లో నిర్మించే గోదాములు,సార్టింగ్,గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు.రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్రెడ్డి. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది. మార్కెటింగ్ ,సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఉద్యానశాఖ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి సిఇఒ ఎల్.శ్రీధర్రెడ్డి, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చంద్రయాన్-3

≫చేపట్టారు. చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండించి దాని కక్ష్యను పెంచారు. ప్రస్తుతం భూమికి 236 కిలోమీటర్ల దగ్గర దూరం, 1,27,609 కిలోమీటర్ల ఎక్కువదూరంలో ఈ ఉపగ్రహాన్ని చేర్చి చంద్రుని కక్ష్య సమీపంలోకి తెచ్చారు. ఈ ఎ1న 6వ సారి ఈ ఆపరేషన్ చేపట్టి చంద్రుని కక్ష్యకు చంద్రయాన్-3ని చేర్చే అవకాశం ఉంది. కాగా, ఈ నెల 14న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఎల్విఎం3-ఎం4 రాకెట్ ద్వారా అంతరిక్షం లోని నిర్ణీత కక్ష్యకు చేర్చారు.



జ్యోతి ప్రజ్వలనతో నాబార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# ఉత్పత్తుల అభివృద్ధిలో నాబార్డు పాత్ర కీలకం: గవర్నర్

**విజయవాడ,జూలై 25,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ, వ్యాపార, వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిలో నాబార్డు ప్రధాన పాత్ర పోషించిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. రాష్ట్ర ప్రాజెక్టుల అభివృద్ధికి కూడా నాబార్డు ఎంతో తోడ్పడిందని కొనియాడారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నాబార్డు అందిస్తున్న సహకారం అభినందనీమన్నారు. గ్రామీణ ప్రగతికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న కార్యచరణ పథకాలల్లో నాబార్డు భాగస్వామ్యమవుతుందన్నారు.మంగళవారం విజయవాడ గ్రీన్ట్రీలో నాబార్డు ఆవిర్భావ దినోత్సవంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సభను ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. నాబార్డు ప్రగతి సమాచారం, భవిష్యత్తు ప్రణాళిక బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ 1982 జులై12వ తేదిన నాబార్డు ఆవిర్భవించిందన్నారు.ఈ రోజు ఈ సంస్థ 42వ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. నాలుగు దశాబ్దాల్లో నాబార్డు రూ.8.01లక్షల కోట్ల టర్నోవర్కు చేరిందని తెలిపారు,రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్యర్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా నాబార్డు వాళ్ళు ఎంతో ఉపయోగకరమైన పనులు చేస్తున్నారని అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. రూ.47,695 కోట్లుతో ఇన్స్ట్రాక్చర్ ప్రాజెక్టులకు నాబార్డు రీజినల్ అధికారులు ఎపిలో ఆమోదం తెలిపారన్నారు. అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు,పిఎసిఎస్ అభివృద్ధిలోను నాబార్డు పాత్ర ఎంతో ప్రముఖమైందన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలోను నాబార్డు ప్రధాన పాత్ర పోషించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవనాధారమైన వ్యవసాయ సంబంధిత అభివృద్ధికి కుడా ఎంతో కృషి చేసిందని తెలియజేసారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నాబార్డు తన సహకారం కొనసాగించాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో నాబార్డు అధికారులు గవర్నర్ను పొందూరు ఖద్దరుతో చేసిన కండువా కప్పి సత్కరించారు. నాబార్డు సిజిఎం ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ నాబార్డ్ చాలా అవకాశాలు రైతులకు,మహిళలకు ఉపయోగపడే విధంగా పనిచేసిందన్నారు. వ్యవ సాయ, గ్రామీణ స్థాయిలో రూ.1600 కోట్లు పెట్టుబడి ప్రభుత్వంతో కలిసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసామన్నారు. సివిల్ సప్లైస్ కార్పోరేషన్తో కలిసి రూ.3000 కోట్లు మూలధర పెట్టుబడి పెట్టామన్నారు.ఆదివాసీ ప్రాజెక్టుల్లో 30వేల ఎకరాల్లో అభివృద్ధికి పెట్టుబడి పెట్టామన్నారు.

ఆదివాసీ, గ్రామీణ ఉత్పత్తుల అమ్మకాలకు మాల్స్లో స్టాల్స్ ఏర్పాటు చేసామన్నారు.సహజ వనరుల ఎక్కువగా ఉన్న ఎపిలో ప్రత్యేక కార్యాలయాలు తమకున్నాయన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 279218
2nd Prize Rs.7000/- 57459
3rd Prize Rs.3500/-
16359 36869 43788 47308 61523
62834 65106 67391 69189 78056
4th Prize Rs.200/-
0349 1412 4478 4523 4777 6727 7058
7070 7662 8706
5th Prize Rs.100/-
0899 1030 2453 2603 2932 4193 4648
6764 8428 9515
6th Prize Rs.50/-
0001 1414 2582 3956 5893 7614 9179
0054 1442 2765 4092 6098 7846 9245
0067 1575 2797 4104 6162 7986 9680
0076 1627 2819 4172 6183 8005 9700
0083 1843 2963 4394 6202 8011 9724
0184 1889 3013 4656 6412 8074 9792
0452 1947 3183 4658 6618 8263 9804
0667 1970 3196 4725 6933 8357 9921
0771 2135 3269 4752 7207 8372 9941
0851 2291 3338 5002 7264 8516 9971
0918 2350 3470 5165 7302 8553
1120 2403 3478 5177 7329 8563
1166 2433 3550 5265 7425 8953
1211 2496 3572 5472 7434 9009
1240 2516 3831 5785 7541 9038

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 395956
2nd Prize Rs.7000/- 90809
3rd Prize Rs.3500/-
03265 06476 08291 40646 46864
53164 54008 58720 61027 85393
4th Prize Rs.200/-
1517 4428 5381 6010 7400 7631 7824
8089 8710 9089
5th Prize Rs.100/-
0096 1033 1620 3102 3484 3497 4087
4501 5205 9021
6th Prize Rs.50/-
0040 1549 2474 3726 5184 6807 8685
0092 1592 2505 3760 5279 6825 8829
0168 1602 2557 3799 5319 6846 8854
0237 1665 2705 3865 5533 7520 8943
0361 1723 2718 3869 5756 7550 8958
0604 1885 2720 3962 5801 7559 9169
0608 1891 2889 4229 5840 7807 9231
0630 1981 3002 4374 5847 7825 9589
0825 2005 3089 4412 5916 7853 9629
1066 2229 3464 4460 6260 7863 9842
1176 2278 3487 4512 6343 8247
1219 2286 3592 4541 6551 8338
1300 2364 3607 4575 6616 8450
1311 2447 3629 4809 6653 8526
1547 2466 3654 5157 6691 8585

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 645239
2nd Prize Rs.7000/- 95623
3rd Prize Rs.3500/-
15936 37401 45106 53860 62945
68506 69949 72699 91145 99449
4th Prize Rs.200/-
1151 3380 5216 5657 6163 6794 8108
8166 8178 9545
5th Prize Rs.100/-
1360 2063 2383 3099 4393 4719 4758
6657 7517 9896
6th Prize Rs.50/-
0006 1695 3915 4819 6069 7728 9245
0093 1833 3933 4918 6137 7864 9259
0333 1878 3960 5062 6145 8206 9295
0361 2034 4018 5175 6323 8258 9326
0398 2439 4068 5288 6341 8397 9334
0442 3033 4075 5378 6604 8492 9497
0696 3142 4181 5460 6773 8493 9608
0794 3197 4221 5487 6823 8532 9755
0893 3278 4242 5534 7177 8553 9928
0906 3377 4294 5541 7366 8600 9948
0988 3448 4450 5610 7419 8672
0999 3487 4504 5687 7538 8694
1061 3516 4544 5825 7617 8783
1083 3751 4564 5826 7669 8964
1554 3913 4742 5928 7704 9048

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 847763
2nd Prize Rs.7000/- 66722
3rd Prize Rs.3500/-
09842 17349 22869 38651 42107
57267 57427 77499 81291 91917
4th Prize Rs.200/-
0462 0521 0577 1524 2718 3518 4615
5932 5957 7244
5th Prize Rs.100/-
0673 1628 4741 5141 5232 5365 6163
6816 6836 7970
6th Prize Rs.50/-
0088 1577 3210 4483 6073 7817 8945
0187 1732 3213 4671 6409 7977 8973
0311 1822 3365 4918 6527 8060 9153
0402 1869 3572 4956 6537 8072 9220
0429 1960 3600 4963 6597 8128 9349
0589 1991 3641 5028 6620 8132 9363
0604 2022 3683 5166 6989 8172 9430
0860 2279 3874 5174 7262 8234 9520
1021 2281 3954 5195 7399 8388 9595
1079 2595 3998 5599 7457 8393 9645
1133 2655 4009 5631 7549 8412
1311 2676 4128 5656 7643 8419
1469 2801 4298 5792 7722 8861
1498 3029 4410 5793 7777 8899
1560 3035 4418 5884 7807 8938

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 223945
2nd Prize Rs.7000/- 91381
3rd Prize Rs.3500/-
14850 29815 30822 36876 41012
59995 66892 72434 83607 89941
4th Prize Rs.200/-
2303 2470 2508 3545 3701 4604 6903
7494 8610 9034
5th Prize Rs.100/-
0047 1926 2636 3796 3835 4275 4802
5342 9293 9313
6th Prize Rs.50/-
0124 1139 2446 4064 5748 7514 9459
0208 1365 2486 4316 5857 7743 9548
0219 1435 2526 4380 5914 7830 9624
0262 1571 2615 4451 5973 7915 9687
0282 1741 2961 4503 6049 8073 9715
0384 1807 2967 4554 6127 8129 9785
0475 1887 3110 4890 6200 8132 9832
0590 1939 3162 4923 6439 8148 9855
0733 1952 3177 4941 6463 8478 9868
0748 2067 3268 5022 6559 8555 9947
0922 2112 3332 5044 6594 8594
1046 2124 3363 5102 6699 9170
1047 2134 3567 5295 6804 9180
1087 2217 3635 5445 6854 9300
1125 2257 3645 5661 7350 9371

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 358697
2nd Prize Rs.7000/- 56966
3rd Prize Rs.3500/-
06023 21729 24611 26454 50341
53658 59997 61159 78732 86596
4th Prize Rs.200/-
0594 0889 1532 2612 3281 4955 6617
7416 7812 9814
5th Prize Rs.100/-
1037 3414 3612 4536 5247 6723 7546
8154 9628 9916
6th Prize Rs.50/-
0061 1233 2919 4708 6228 8190 9293
0138 1376 3164 4798 6473 8267 9389
0405 1447 3295 5173 6737 8342 9401
0480 1578 3380 5204 6738 8381 9498
0568 1631 3513 5218 6956 8392 9572
0579 1643 3709 5279 7031 8404 9605
0608 1708 3719 5309 7184 8416 9689
0713 1718 3856 5583 7358 8760 9882
0747 1950 4096 5728 7426 8829 9924
0770 2128 4153 5729 7819 8877 9926
0875 2481 4164 5900 7823 9040
0952 2568 4299 5921 7934 9067
0983 2690 4522 5932 7973 9089
1110 2829 4531 6091 8048 9201
1181 2871 4681 6200 8120 9279

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 942315
2nd Prize Rs.7000/- 93624
3rd Prize Rs.3500/-
02476 07108 07675 17638 52943
58877 69189 86281 89950 92837
4th Prize Rs.200/-
1089 3522 3839 4417 4499 4982 6952
7085 8316 8326
5th Prize Rs.100/-
2297 2351 2644 3871 5057 6388 7831
8124 8130 8974
6th Prize Rs.50/-
0075 1264 2754 4210 5716 6877 8357
0167 1387 2773 4218 5801 7160 8676
0228 1461 2897 4289 5926 7275 8891
0329 1511 2955 4435 5937 7296 9060
0367 1565 3050 4681 6035 7346 9110
0426 1587 3058 4745 6232 7511 9116
0437 1604 3164 4904 6248 7572 9127
0624 1679 3169 4974 6349 7722 9138
0646 1712 3400 4991 6438 7785 9350
0763 1828 3465 5014 6674 8003 9884
0797 1864 3478 5130 6681 8037
1148 2089 3490 5183 6745 8063
1181 2304 3580 5198 6793 8211
1227 2485 3980 5374 6856 8273
1231 2725 4023 5437 6857 8344

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 499756
2nd Prize Rs.7000/- 67465
3rd Prize Rs.3500/-
09820 34487 35494 37121 66681
66714 76779 90745 95922 98451
4th Prize Rs.200/-
0132 0508 2863 2988 3893 4478 5098
6555 8547 8840
5th Prize Rs.100/-
0146 2692 3263 4228 5040 5165 6805
8780 9111 9278
6th Prize Rs.50/-
0076 1445 2544 3877 5701 7551 8877
0200 1460 2576 4035 5798 7655 9143
0250 1786 2745 4057 5907 7748 9318
0290 1950 3002 4138 5958 7864 9459
0429 1977 3022 4170 6008 7983 9500
0437 2014 3244 4201 6013 8028 9565
0442 2021 3256 4253 6423 8286 9650
0701 2067 3378 4466 6545 8320 9750
0889 2074 3405 4849 6669 8368 9821
0917 2080 3460 5001 6718 8608 9887
1107 2191 3464 5037 6787 8649
1124 2240 3471 5084 6932 8650
1164 2375 3690 5358 7257 8653
1251 2397 3795 5429 7283 8767
1281 2535 3836 5460 7330 8859

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 833805
2nd Prize Rs.7000/- 25217
3rd Prize Rs.3500/-
00685 08460 35402 49118 49817
53090 55033 59997 92739 99131
4th Prize Rs.200/-
2115 3000 3133 3534 4271 5531 7001
7779 8223 9578
5th Prize Rs.100/-
0259 2431 3173 4834 5038 5351 6415
7825 8000 8073
6th Prize Rs.50/-
0003 2701 3668 5080 7204 8008 9355
0063 2786 3709 5164 7230 8064 9373
0211 2879 3837 5269 7272 8085 9416
0328 2880 3867 5472 7354 8098 9621
0876 2997 3873 5503 7385 8194 9695
0926 3058 4029 5525 7514 8314 9697
1009 3151 4105 5852 7515 8694 9700
1372 3192 4313 6035 7523 8717 9720
1424 3219 4374 6258 7621 8881 9945
1788 3258 4411 6325 7735 9022 9979
1899 3297 4474 6451 7842 9044
2023 3323 4480 6824 7896 9145
2478 3359 4577 7033 7973 9161
2645 3567 4849 7072 7978 9217
2660 3582 4953 7190 8006 9321

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 243575
2nd Prize Rs.7000/- 36733
3rd Prize Rs.3500/-
05226 13560 15486 30318 34395
56490 60026 86181 91183 95753
4th Prize Rs.200/-
0332 1026 1361 2599 4868 5479 7787
8095 8212 8949
5th Prize Rs.100/-
1136 1166 2691 2705 6062 6562 7422
7997 8315 8439
6th Prize Rs.50/-
0214 1482 3486 4743 6429 7907 9064
0228 1774 3514 4917 6431 7977 9118
0415 1849 3620 5062 6476 8164 9175
0660 1857 3655 5246 6515 8470 9391
0741 1862 3767 5277 6778 8722 9421
0973 2244 4125 5386 7040 8777 9541
1104 2341 4217 5487 7161 8784 9739
1179 2516 4433 5497 7181 8796 9877
1198 2625 4480 5525 7188 8810 9882
1223 2641 4539 5669 7254 8850 9969
1326 2653 4591 5677 7380 8913
1341 2811 4634 5988 7580 8935
1370 2896 4655 6087 7791 8976
1379 3081 4685 6122 7825 8986
1400 3284 4738 6258 7846 9032

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 169928
2nd Prize Rs.7000/- 58923
3rd Prize Rs.3500/-
14598 25435 36720 47508 58405
69485 71218 71978 82637 93224
4th Prize Rs.200/-
0665 0993 1226 1884 2706 3327 4016
4648 4745 7503
5th Prize Rs.100/-
0834 1244 3319 3644 5605 7392 8430
8642 9465 9674
6th Prize Rs.50/-
0004 1314 2902 3776 5227 6748 9214
0148 1435 2915 3797 5266 7016 9250
0196 1462 2942 3820 5370 7085 9303
0203 1660 3098 3848 5487 7225 9440
0213 1877 3154 4034 5500 7353 9464
0220 1997 3233 4145 5696 7622 9700
0523 2079 3235 4225 5816 7759 9702
0750 2119 3242 4247 5857 7908 9703
0782 2124 3274 4268 6017 8100 9728
0815 2207 3368 4280 6021 8149 9916
0982 2353 3451 4282 6058 8152
1052 2484 3467 4522 6196 8242
1113 2532 3645 4623 6356 8260
1265 2671 3715 4638 6477 8444
1299 2809 3737 5026 6735 8658

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 135138
2nd Prize Rs.7000/- 68895
3rd Prize Rs.3500/-
13651 24446 35641 46252 57895
68387 79535 81251 81836 92628
4th Prize Rs.200/-
0746 1418 3354 4170 4872 5227 5811
7452 7843 9343
5th Prize Rs.100/-
1662 1780 2495 3641 3953 4461 5234
5451 7436 8779
6th Prize Rs.50/-
0115 1869 3084 4686 6493 7490 9404
0338 1944 3240 4860 6547 7603 9474
0430 2238 3268 5189 6649 7685 9491
0723 2291 3345 5308 6652 7817 9516
0814 2408 3406 5435 6758 7981 9618
0931 2441 3704 5445 6970 8123 9806
0974 2557 3828 5449 7141 8189 9864
1049 2631 3843 5488 7283 8222 9881
1154 2757 4163 5610 7287 8478 9960
1186 2846 4224 5859 7361 8602 9997
1249 2883 4246 5861 7367 8624
1387 3015 4468 5970 7369 8876
1434 3056 4475 6006 7370 8978
1641 3073 4631 6038 7416 8987
1644 3080 4648 6204 7420 9035

# ననియాల అటవీ ప్రాంతంలో 'చిరుత' మృతి

## వేటగాళ్ల విద్యుత్ తీగల ఉచ్చు కారణమా?

## డిఎఫ్ఒ చైతన్యకుమార్రెడ్డి సమక్షంలో పంచనామా.. కేసు నమోదు!



అటవీ ప్రాంతంలో పడి ఉన్న చిరుతపులి మృతదేహం

**కుప్పం(రామకుప్పం), జూలై 25 ప్రభాతవార్త :** కౌండిన్య రాయల్ ఫారెస్ట్ పరిధిలోని రామకుప్పం మండలం ననియాల అటవీ ప్రాంతం కర్ణాలపట్టు సమీపంలో ఓ చిరుతపులి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. గొర్రెలు మేపేందుకు అటవీ ప్రాంతంలో వెళ్లిన గొర్రెల కాపరులు చిరుతపులి మృతదేహంను గుర్తించి కుప్పం అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఈసంఘటనకు సంబంధించి అటవీ అధికారులు తెలిపిన మేరకు వివరాలిలా.. కర్ణాలపట్టు అటవీ ప్రాంతంలో ఓ చిరుతపులి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు సమాచారం అందించారన్నారు. హుటాహుటిన డిఎఫ్ఒ చైతన్యకుమార్రెడ్డి, ఇన్చార్జ్ ఎఫ్ఆర్వో వై చంద్రశేఖర్రెడ్డి, కుప్పం డిఆర్వో కృష్ణ ప్రసాద్ తదితరులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. కాగా మృతి చెందిన చిరుతపులి ఉన్న అటవీ ప్రాంతంలో దుర్వాసన భారీగా వచ్చిందని చిరుతపులి మృతి చెంది సుమారు ఐదు రోజుల పాటు అయి ఉంటుందని అటవీ అధికారులు తెలిపారు. కాగా వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చుకు తగిలే చిరుతపులి మృతి చెందినట్లు అటవీ అధికారులు ప్రాథమిక విచారణలో తేల్చారని సమాచారం. డిఎఫ్ఒ చైతన్యకుమార్రెడ్డి సమక్షంలో చిరుతపులికి అటవీ ప్రాంతంలోనే పంచనామా నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

# ప్రతి రైతుకు రూ.20వేలు

≫జీడిమామిడి, వీరిలో ఒక్కరైనా బాగున్నారా? అని ప్రశ్నించారు. ఏ ఒక్కరైతు అయిన ఈ ప్రభుత్వంలోనేను బాగున్నానని, బాగుపడ్డానని చెప్పే పరిస్థితిలో ఉన్నాడా? అని అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్గా, కోస్తాను అక్వాహబ్గా మార్చాలని పనిచేశానని అన్నారు.. వాణిజ్య పంటల సాగువిస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆహారపు అలవాట్లు మార్పునకు తగినట్టు పంటల మార్పిడిని ప్రోత్సహించామన్నారు.. జగన్మోహన్రెడ్డి హయాంలో, ఈ దుర్మార్గపు పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగవుతున్నది గంజాయి పంట మాత్రమే అన్నారు.. మరే ఇతర పంటల సాగుని ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు.. నాలుగేళ్లలో 4 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రానిది రెండోస్థానం అన్నారు. రైతుల ఆతహత్యల్లో దేశంలో మూడోస్థానం అన్నారు. ఇవన్నీ ప్రమాద ఘంటికలే అన్నారు. రాబోయే రోజుల్లో ఏమవుతుందోనన్న భయం లెక్కల్లో చూపకుండా మోసం చేయటం, తప్పుడు లెక్కల్లో ఇతను సిద్ధహస్తుడు అని అన్నారు. వాస్తవంగా చనిపోయిన రైతు కుటుంబాలకు సాయం చేస్తే రూ.210 కోట్ల వరకు ఇవ్వాలని, కేవలం 672 మంది చనిపోయినట్టు చూపించి, రూ.47 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. రాష్ట్రంలో 93శాతం రైతాంగం అప్పులపాలైందన్నారు. సగటున ప్రతి రైతుపై రూ.2,45,554 అప్పు ఉందన్నారు. దేశంలో చూస్తే రూ.74వేలు ఉందన్నారు. దేశం కంటే రాష్ట్రం 4 రెట్ల ఎక్కువ అప్పులు రైతులపై వేసిందన్నారు. ఈ అప్పులు తప్ప రైతులకు ఒరగబెట్టింది శూన్యం అన్నారు. దీనికంతటికీ కారణం ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు. అధికార వ్యామోహం, దోపిడీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితే ఈ ప్రాంతంలో భూముల విలువ పెరుగతుందని, సాగునీరు అందుబాటులో ఉంటే విస్తీర్ణంతోపాటు, భూమి విలువ పెరుగుతుందన్నారు.. అలాగే పరిశ్రమలు, రోడ్లు వస్తే విలువ పెరుగుతుందన్నారు.. దానివల్ల వ్యవసాయంలో నష్టపోయినా భూమిని అమ్ముకుని రైతులు ఒడ్డెక్కేవారన్నారు.. ఒకపుడు ఇక్కడ రైతాంగం ఒక ఎకరా అమ్మి హైదరాబాద్లో4,5 ఎకరాలు కొనేవారని, ఇపుడు హైదరాబాద్లో ఒక ఎకరం అమ్మితే ఇక్కడ వంద ఎకరాలు కొనే పరిస్థితి ఉన్నారు. ఎవరు దీనికి కారణం? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, అధికార వ్యామోహం, దోపిడీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు.. ధాన్యం రైతులుగిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయాడని, రూ.1530 ఇవ్వాల్సి ఉంటే, రూ.1000 కూడ ఇచ్చింది లేదన్నారు.. ఆర్బికెలు దోపిడీ కేంద్రాలుగా మారాయని అన్నారు. వ్యవస్థల్ని పూర్తిగా రివర్స్ గేర్లో నడిపించి, వాటిని చంపేశారని అన్నారు. దీని ప్రభావం రైతులపై పడిందన్నారు. కరోనా సమయంలో దేశంలో ఎవరూ బయటకు రావలేదని, కానీ రైతులు పంటలు పండించి, దేశానికి అన్నం పెట్టారని అన్నారు.అలాంటి రైతులకు పంట పండించటానికి, పంట ఉత్పత్తులు అమ్ముకోవటానికి అన్నింటిలోనూ కష్టాలే అన్నారు.

**రైతుల చొవర, త్యాగాన్ని బూడిదలో పోసిన పన్నీరుగా చేశారు**

అమరావతి ప్రజారాజధాని,, ఈమాట మేం చెప్పటం కాదు.. ప్రపంచంలోని అన్నిదేవాలయాలు, మసీదులు, చర్చిల్లోని పవిత్రమైన నీటిని, మట్టితో పూజలుచేసి సత్సంకల్పంతో నిర్మాణాలు తలపెట్టామని, నిన్న సిఎం పేదలకు ఇళ్లపట్టాలిస్తూ, పెద్ద దానకర్ణుడిగా మాట్లాడారని, రైతుని రైతుగా గౌరవించకుండా కులం, మతం, ప్రాంతం అంటగట్టి సిగ్గుఎగ్గులేకుండా ఏది పడితే అది మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు చెప్పింది.. హైకోర్టు ఇచ్చేసిందని చెబుతున్నారని, రైతులు ముందుకొచ్చి చూపిన చొరవను, వారి త్యాగాన్ని బూడిదలోపోసిన పన్నీరు చేశారన్నారు. రాజధాని ఏదంటే తెల్లముఖం వేసే పరిస్థితి కల్పించారని అన్నారు.

# సస్పెన్షన్

≫గిగా ఉంటూ విచారణకు సహకరించక పోవడంతో ప్రజా ప్రయోజనాల రీత్యా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం వివరించింది. సస్పెన్షన్ కాలంలో ముందస్తు కాలంలో విజయవాడను వీడి వెళ్లొందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## వారం - వర్జ్యం

**26-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి

అష్టమి ఉ.10-07; స్వాతి రా.08-46

వర్జ్యం రా.02-27 ల 04-04

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. సహనంతో ప్రవర్తించండి.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శ్రమ అధికం.

**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**ధనస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** అకారణంగా ఆందోళన చెందుతారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కుంభం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మీనం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ప్రముఖులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అధిక ప్రాధాన్య సమస్యల పరిష్కారానికే నియోజకవర్గస్థాయి సమావేశాలు



మంగళవారం పార్వతీపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ

## ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్

### సాలూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం

**విజయనగరం,పార్వతీపురం మన్యం, జులై25, ప్రభాతవార్త:** అధిక ప్రాధాన్యత అంశాలు పరిష్కారంలో అధికారులు శ్రద్ధవహించాలని నియోజకవర్గ స్థాయి సమావేశాలతో అధిక సమస్యలకు పరిష్కారం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. నియోజకవర్గ స్థాయి సమీక్షసమావేశం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌స్థాయి సమావేశంకు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర,జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ నియోజకవరస్థాయి సమావేశాలు జరిపంది సత్వర పరిష్కారం చూపేందేకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈకార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. 3 నెలలలోపు రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారంకావాలని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి, ప్రభుత్వస్థాయిలో ఉన్న అంశాలను అన్ని అంశాలు ఉన్నతస్థాయిలో పరిస్కారం దొరుకుతుందని అన్నారు. మన్యంకు జాతీయ స్థాయి అవార్డు రావడంపై మంత్రి హర్షం వ్యక్తం చేసారు. అది కార్లులను అభినందించారు.సాలూరులో1.5 ఎకరాలలో స్థలంలో ట్రక్‌బే ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలకు తనకు అందజేయాలని అన్నారు. ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ సమస్యలుపై అధికార్లు వెంటనే స్పందించాలని అన్నారు.అత్యంత ప్రాధాన్యత ఉన్నపనులపైప్రత్యేక శ్రద్ధవహించాలని అన్నారు. అధికార్లు శ్రద్ధ లేక పోవడంపై పెద్దగెడ్డపనులు ఇంకాపూర్తి కాలేదని అన్నారు.అభివృద్ధి సంక్షేమంపై ప్రజా ప్రతినిధులను సంప్రదించవసి ఉందని అన్నారు.

24 అంగన్వాడీ భవనాలు ఇంకా అంశపూర్తిగా ఉన్నాయని అన్నారు.వాటిని వెంటనే పూర్తిచేయాలని అన్నారు.సాలూరు-మక్కువ రహదారి 55కోట్లుతో మంజూరి అయిందని అన్నారు. జిల్లా కలెక్టర్ వాటి పనులు పరిశీలించాలని అన్నారు. ఆర్‌అండ్‌బి అధికార్లు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని అన్నారు.పెద్దగెడ్డ, చెరుకు పల్లిగెడ్డ పనులు ఆక్వాడేక్ట్ పనులు చేపట్టాలని అన్నారు. సురాపాడుపై ప్రతిపాధనలు సమర్పించాలని అన్నారు. పాఠశాలలో ప్రహారీగోడలు గేట్లు సిసికెమారాలు, సెక్యూరిటీ గార్డులు ఉండాలని అన్నారు.వీటిపై అధికార్లు దృష్టిసారించాని అన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ శాఖల వారిగా వచ్చే ప్రతిపాధనలుపై వాటిపై పనులపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రాధాన్యతా భవనాలు పూర్తిచేయాలని అన్నారు. దలవలసవద్ద పెద్దగెడ్డపై డైవర్షన్‌లో ముంపుకు గురిఅవుతున్న భూములకు ప్రత్యామ్నాయ భూమి ఇవ్వడానికి భూములు గుర్తించామని అన్నారు.ప్రహరీగోడలు,గేట్లులేని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించాలని అన్నారు.

విద్యుత్ కార్యనిర్వహణ ఇంజనీరు గుమ్మడం గృహ కాలనీ పరిశీలించి విద్యుత్ కల్పించుట చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు.చిలక మెండుంగి, బంద మెండంగి తాడిపుట్టి,దోయవర్ మీదుగా మక్కువ మండలం సిరివర వరకు13కోట్లుతో రహదారి, సాలూరు నుంచి పారన్నవలస రహదారిలో వేగావతిపై అసంపూర్తి ఉన్న శివరాంపురం బ్రిడ్జిని5.95కోట్లుతో నిర్మించుటకు అంచనాలు తయారు చేయడం జరిగిందని అన్నారు.అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆనే సమస్యలుపై చర్చి పరిస్కార మార్గం చూచించారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాముల పుష్ప శ్రీవాణీ తదితరులు . జేసి గోవిందరావు, పిఓసి విష్ణుచరన్ జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకటరావు, ఆర్‌డిఓ మేమలత,తదితర అధికార్లు పాల్గొన్నారు.



## దేవుని బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పుష్కరిణి మరమ్మతులు

**తిరుమల,జులై 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేయనుంది. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆగస్టు 1వతేదీ నుండి 31వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు.

## అధికారం కోసమే చంద్రబాబు, లోకేష్ ఆరాటం: మంత్రి అంబటి

**విజయవాడ, జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్ష నేత చంద్రబాబు,ఆయన కుమారుడు లోకేష్‌లు అధికారం కోసం ఆతృతపడుతున్నారని ఏపీ జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. నారా లోకేష్ యువగళం ఒక ఫ్లాప్ యాత్ర అన్నారు.ఈ యాత్ర నుంచి సీఎం జగన్‌కు ఆయన భయం పరిచయం చేస్తానంటూ బీరాలు పలుకుతున్నాడన్నారు.విజయవాడలో ఆయన నందమూరి లక్ష్మీపార్వతి రచించిన 'అల్లుడు సద్దులు" పుస్తకావిష్కరణకు మంగళవారం ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ అసలు జగన్ గర్జిస్తే లోకేష్ చిన్న పిల్లాడు చేష్టలు చేసారన్నారు.టిడిపికి పట్టిన శని లోకేష్ అన్నారు.ఆయన పేరు మీద టిడిపి గంగలో కలిసి పోతుందన్నారు.చంద్రబాబు తోడల్లుడు వెంకటేశ్వరరావు కుడా ఒక పుస్తకం రాసారన్నారు.చంద్రబాబు అధికార దాహంతో ఆతృతపడుతున్నారన్నారు. లక్ష్మీపార్వతి భుజం మీద నుంచి తుపాకి పెట్టి చంద్రబాబు ఎన్టీఆర్‌ను కాల్చేసారని ఆయన తోడల్లుడు వెంకటేశ్వరరావు రాసారన్నారు.చంద్రబాబు పూర్తి నిజస్వరూపం లక్ష్మీపార్వతికి ఇంకా తెలియదేమో అనుకుంటానన్నారు.చంద్రబాబు బావమరిదికి ఆయన నిజస్వరూపం తెలుసు అన్నారు. బంధుత్వాలను,డబ్బును వాడుకుని రాజకీయాల్లోకి వచ్చినవ్యక్తి చంద్రబాబు అన్నారు.రోజుకు రూ.రెండు కోట్లు సంపాదించే పవన్ ట్యాక్స్ కడుతున్నాడో లేదో? అనే అనుమానం వ్యక్తం చేసారు.త్వరలో పవన్‌పై కుడా పుస్తకం రాయాల్సి వస్తుందేమోనన్నారు.పవన్‌కి కుడా ఒక పుస్తకం పంపించాలని లక్ష్మీపార్వతిని ఆయన కోరారు.



## వెంకన్న దర్శనంలో నటి రమ్యకృష్ణ

**తిరుమల,జులై 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సినీనటి రమ్యకృష్ణ, కుమారుడు రిత్విక్‌తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్న రమ్యకృష్ణ ఆనందనిలయంలో మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు కుమారుడుతో కలసి వచ్చిన రమ్యకృష్ణతో భక్తులు, అభిమానులు సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తిచూపారు. అయితే రమ్యకృష్ణ కుమారుడు చేయిపట్టుకుని మీడియాతో కూడా మాట్లాడకుండా వెళ్లిపోయారు.

## చెంగల్వరాయునికి షోడశాభిషేకాలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం



**శ్రీకాళహస్తి,,జూలై 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చేభక్తులు కూడా ఆధ్యాత్మిక చింతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యంస్వామి ఆలయంకుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమార స్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖస్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులుప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్ర మణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు.

## ‘ఆడుదాం,ఆంధ్రా’ అక్టోబర్ 2 నుంచి ఆరంభం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి



**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అక్టోబర్ 2 నుంచి వినూత్న కార్యక్రమం నిర్వహిస్తుంది."ఆడుదాం,ఆంధ్రా" పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సుమారు మూడు లక్షల మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ మ్యాచ్ నిర్వహణకు సంబంధించి అన్ని స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఆడుదాం ఆంధ్రలో క్రికెట్,బా ట్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో సుమారు 3 లక్షలు మ్యాచ్‌లను నిర్వహించనున్నట్లు చెప్పారు. వీటికి ఆధారంగా 3 కే మారథాన్ రన్, యోగా, టెన్నికాయిట్ ఈవెంట్లు కూడా నిర్వహిస్తామని వివరించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ,ఖోఖో క్రీడల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.35వేలు, రూ.15వేలు,రూ.5వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా స్థాయిలో పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.60వేల, రూ.30వేలు, రూ.10వేలు అందించనున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు రూ.5లక్షలు, రూ.3లక్షలు, రూ.2 లక్షలను ఇవ్వనున్నారు.మన రాష్ట్రానికి చెందిన ఆడుదాం ఆంధ్రకు అంతర్జాతీయ స్దాయి గుర్తింపు పొందిన వివిధ రంగాలకు చెందిన క్రీడాకారులు అంబటి రాయుడు,కరణం మల్లేశ్వరి, పివి సింధు,డి.హారిక, శ్రీకాంత్,వి.జ్యోతి సురేఖలను వంటి వారిని బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించి. భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు.

## కోడికత్తి కేసులో సిఎం జగన్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ఎన్ఐఎ కోర్టు

**విజయవాడ,జులై 25,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో కుట్ర కోణంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని సిఎం జగన్ తరపున న్యాయవాది వేసిన పిటిషన్ విజయవాడ ఎన్ఐఎ కోర్టు కొట్టివేసింది.వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ జగన్ వేసిన పిటిషన్‌పై వచ్చే నెల 1న విచారణ జరుపుతామని కోర్టు తెలిపింది. నిందితుడు శ్రీనివాస్ నాలుగేళ్లగా జైలులోనే ఉన్నారని, బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పైనా ఆగస్టు 1 విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం నిందితుడు శ్రీనివాస్ రాజమహేంద్రవరం జైలులో ఉన్నారని విజయవాడ ఎన్ఐఎ కోర్టులో రెగ్యులర్ విచారణకు హాజరు కావడం ఇబ్బందిగా మారిందని అతని తరపు న్యాయివాది ధర్మాసనం దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై న్యాయమూర్తి జైలు సూపరింటెండెంట్ వివరణ కోరారు. రాజమహేంద్రవరం జైలు రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఎన్ఐఎ కేసులో రిమాండ్‌లో ఉన్న ఖైదీకి జైలు నుంచి విచారణ సాధ్యంకాదని కోర్టు దృష్టికి తీసుకుని తెచ్చారు.కోర్టు ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

## గుంతకల్లు-మద్దికెర డబ్లింగ్ మార్గం తనిఖీలు నిర్వహించిన భద్రతా కమిషనర్

### మల్లప్ప గేట్ నూతన రైల్వే స్టేషన్ ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గుంతకల్లు-మద్దికెరల మధ్య కొత్తగా నిర్మించిన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గాలను, కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజన్ సక్సెనా, డిఆర్ఎం మనీష్ అగర్వాల్, జోన్‌కు చెందిన చీఫ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా రైళ్ల నిర్వహణకు, సమయపాలనకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఈ మార్గంలోని మల్లప్పగేట్ హాల్టింగ్ స్టేషన్, క్రాసింగ్ స్టేషన్‌గా ఆధునీకరించి అప్‌గ్రేడ్ చేసి మార్చారు. గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు-డోన్‌ల మధ్య, గుంతకల్లు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు- డోన్‌ల మధ్య గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెరల మధ్య 11.7కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుదీకరణ పనులను ఆయా విభాగాలు యుద్ధ ప్రాతిపాదికన పనులను చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పలు పూర్తి చేశాయి. నాలుగున్నర దశాబ్దాల క్రితం 1979 విజయదశమి రోజున నంచర్ల గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నాటి డివిజనల్ సూపరింటెండెంట్ ఎ.రాధాక్రిష్ణ మల్లప్పగేట్ నూతన హాల్టింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు.

నాటి నుంచి నేటి వరకు కేవలం హాల్టింగ్ స్టేషన్‌కే పరిమితమైన ఈ స్టేషన్‌కు, డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టుతో మల్లప్పగేట్ హాల్టింగ్ స్టేషన్‌కు దశ తిరిగింది. ఈ స్టేషన్‌లో తాజాగా అప్ అండ్ డౌన్ రైలు మార్గాలతోపాటు, క్రాసింగ్‌నిమిత్తం అదనంగా ఏర్పాటు చేసిన మరో రెండు లూప్ లైన్‌లను వారు ఈ సందర్భంగా ప్రారంభించారు. గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య 4.5 కిలోమీటర్లలో నూతనంగా నిర్మించిన ద్వియాంశిక (బైడైరెక్షన్) రైలు మార్గాన్ని భద్రతా కమిషన్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. కాగా మల్లప్ప గేట్-మద్దికెరల మధ్య మిగిలిన 7.2ల మధ్య డబ్లింగ్ విద్యుదీకరణ పనులను పూర్తి చేశ్వారు. ప్రత్యేక వాహనాల్లో మోటర్ ట్రాలీ, లైట్‌రన్, స్పీడ్‌రన్‌లను వేగ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు.

ఈ తనిఖీల్లో ప్రిన్సిపాల్ సిఎస్ఓ జి.కె.ద్వివేది, పిడి.మిశ్రా, నీరజ్ అగర్వాల్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సాయిప్రసాద్, మిథల్, పద్మావతి, సిహెచ్ఎస్ రెడ్డి, గోపాల్‌తోపాటు వరున్‌బాబు, సంజీవ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, గంగరాజు, మనోజ్, చంద్రశేఖర్, పిఆర్ఓ మురళీధర్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ మహిళా ఎంఎల్‌లపై కేసు నమోదు

**విజయవాడ (నందిగామ), జులై25,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎంఎల్ఏ వంగలపూడి అనిత,మాజీ నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యలపై స్థానిక టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది, స్థానిక చందమామపేటలో నివాసముంటున్న ఒక పాత్రికేయుని ఇంటిపై వారు తమ అనుచరులతో కలిసి దాడి చేసారనే అభియోగంపై ఈ కేసు నమోదైంది.సామాజిక మాధ్యమాల్లో వంగలపూడి అనితను ఉద్దేశించి వచ్చిన కథనంపై ఆమె తీవ్ర నిరసన వ్యక్తం చేసారు.ఈ కథనం ప్రచురణకు బాధ్యుడంటూ స్థానికంగా నివాసముంటున్న పాత్రికేయుని ఇంటికి వచ్చారు. ఆమెతో పాటుగా మాజీ శాసనసభ్యురాలు సౌమ్యలు మరి కొంత మంది అక్కడ ధర్నాచేసారు.ఈ సందర్భంగా వారు ఇంట్లోకి వచ్చి వార్తా కథనాన్ని చూపిస్తూ అనుచితంగా వ్యవహరించారన్నది పాత్రికేయుని కుటుంబసభ్యుల ఆరోపణ.ఆ మేరకు వారిచ్చిన ఫిర్యాదును అనుసరించి కేసు నమోదు చేసినట్లు నందిగామ టౌన్ సిఐ హనీష్ తెలిపారు.

## దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ భద్రతా అధికారిగా రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రిన్సిపల్‌చీఫ్ సేఫ్టీ ఆఫీసర్‌గా కె.వెంకటరమణారెడ్డిని నియమిస్తూ రైల్వే బోర్డు సోమవారం ఆదేశాలు జారీచేసింది. గతంలో గుంతకల్లు డిఆర్ఎంగా పని చేసిన ఆయనను గత వారంలో రైల్వే బోర్డు జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా భారీగా రైల్వే డిఆర్ఎంలను నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గుంతకల్లు డిఆర్ఎంగా మనీష్ అగర్వాల్‌ను నియమించగా, వెంకటరమణరెడ్డిను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్‌గా నియమించారు.

## లక్ష్మీపార్వతి ‘అల్లుడు సుద్దులు’ ఆవిష్కరణ



'అల్లుడు సుద్దులు' ఆవిష్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీ పార్వతి రచించిన " అల్లుడు సుద్దులు'పుస్తకాన్ని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు ఆవిష్కరించారు.సత్యనారాయణ పురంలోని ఓ సమావేశ ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీపార్వతి మాట్లాడుతూ తాను రచించిన "అల్లుడు సుద్దులు" వ్యంగ్య రచన అన్నారు. సాహిత్యంలో సెటైరికల్ రచనలు ఆనవాయితీ అన్నారు.శ్రీ రమణ పుస్తకాలు రాజకీయ వ్యంగ్య రచనలు బాగుంటాయని తెలిపారు.ఇక,తనకు,తన అల్లుడు చంద్రబాబుకి మధ్య పిల్లి, ఎలుక పోరాటంలా కొనసాగుతొందన్నారు. తనకు అల్లుడికి మధ్య 26 సంవత్సరాలుగా ఈ పోరాటం సాగుతునే ఉందన్నారు.

లోకేష్‌కు అనుభవం,అర్హత లేకుండా మంత్రి పదవిని ఇచ్చారన్నారు.ఇవన్ని కలిసి సెటైరికల్‌గా ఈ పుస్తకాన్ని రాసినట్లు తెలిపారు. తండ్రి,కొడుకులు చంద్రబాబు, లోకేష్‌తో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పండిస్తున్న హాస్యాన్ని చిత్తూరు మాండలికంతో మిళితం చేసి ఒక ప్రయత్నంగా ఈ రచనను చేసానన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఒక క్రమ శిక్షణ కలిగిన పార్టీ అన్నారు. నాయకులంతా స్థిత ప్రజ్ఞులుగా అభివర్ణించారు.మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ నందమూరి లక్ష్మీపార్వతి భాషా సంపద కలిగిన వ్యక్తి అన్నారు. చంద్రబాబు, లోకేష్‌లపై ఒక బాధితురాలిగా ఆమెకు మంచి అవగాహన ఉంద న్నారు.అల్లుడు సుద్దులు మంచి రచనగా నిలుస్తోందన్నారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ గౌతంరెడ్డిడ్డ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## రామాయపట్నం పోర్టు అభివృద్ధికి చర్యలు

### కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం లాభదాయకం: కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్

**విజయవాడ.జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రామాయపట్నం పోర్టును అభివృద్ది చేయాలన్న ఆ రాష్ట్ర ప్రభుత్వ సూచనకు అనుగుణంగా కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ తెలిపారు.కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వపరంగా నిర్మించడానికి సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని భావిస్తున్నట్లు తెలిపారు .స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశంపై ఉక్కుశాఖ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిందని తెలిపారు.విభజన చట్టంలోని వివిధ అంశాలపై ఏపీకి చెందిన పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని),కింజరపు రామ్మోహన్ నాయుడు లోక్‌సభలో అడిగిన వివిధ ప్రశ్నలకు నిత్యానంద్‌రాయ్ లిఖిత పూర్వకంగా బదులు ఇచ్చారు. విభజన సమస్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో తాము మధ్యవర్తి మాత్రమే వహిస్తామన్నారు.మౌలిక వసతుల ప్రాజెక్టులు, ఉన్నత విద్యాసంస్థలు, దీర్ఘకాలిక ప్రాజెక్టులని స్పష్టం చేసారు. ఎపిలో రూ.106 కోట్లతో సౌత్‌కోస్ట్ రైల్వేజోన్(విశాఖజోన్) కార్యాలయం నిర్మిస్తామని తెలిపారు.ఇందుకోసం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.10 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.సమీప పోర్టుల నుంచి తీవ్ర పోటీ ఉన్నందు వల్ల దుగరాజపట్నం పోర్టు ఏర్పాటు ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాలేదన్నారు. రామయపట్నం పోర్టును నాన్- మేజరు పోర్టుగా ఇప్పటికే నోటిఫై చేసారన్నారు. మైనర్‌పోర్టును డి-నోటిఫై చేయాలని ఎపి ప్రభుత్వాని తెలిపినట్లు మంత్రి నిత్యాందరాయ్ వెల్లడించారు. రామయపట్నం పోర్టు వద్దంటే మేజర్‌పోర్టుకు మరో ప్రదేశం గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించామన్నారు.

విశ్వవిద్యాలయాలు,పోలవరం రాజధానికి రూ.21,154 కోట్లు ఇచ్చామని కేంద్రం స్పష్టం చేసింది.ఐఐటికి రూ.1,022 కోట్లుల,ఐసర్ రూ.1,184 కోట్లు విడుదల చేసామని నివేదికలో పేర్కొంది. ఎయిమ్స్‌కు రూ.1,319 కోట్లు,గిరిజన వర్శిటీకి రూ.24 కోట్లు,వ్యవసాయ వర్శిటికి రూ.135 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, పోలవరానికి రూ.14,969 కోట్లు విడుదల చేసామన్నారు.

వార్త

విధిని, వాస్తవాన్ని మరచి దారి తప్పితే అధోగతి తప్పదు.
-ట్రయాన్ ఎడ్వర్డ్స్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న నకిలీలు!

జనారోగ్యం జాతిమహాభాగ్యమనే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులుఎంతగా చెప్తున్నా, ఎన్నిలక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామ సీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. ముఖ్యంగా వర్షాకాలం ఆరంభమైన తర్వాత కొత్తనీరు, పాతనీరు కలయికతో వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో లక్షలాది మంది రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్యంకోసం చేసే ఖర్చుల్లో డెబ్బైశాతం పైగా మందుల కొనుగోళ్లకే వ్యయం చేస్తున్నారు. అయితే ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ఉండడంతో జనారోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా నమోదైన మందులకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా రకరకాల మందులు చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు ఐదువేల కోట్ల రూపాయలకుపైగా ఉండవచ్చునని అంచనా. దేశంలోని నకిలీ మందులు యేటా ఐదవంతుపైగా ఉంటుందని 'అసోచామ్' ఏనాడో వెల్లడించింది. ప్రజారోగ్యాన్ని తూట్లుపొడుస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంతగా తనిఖీలు లేకపోవడంతో ఇష్టానుసారంగా నకిలీ మందుల వ్యాపారం జరుగుతున్నది. మార్కెట్ ఐటమ్స్ అంటే బాహాటంగానే అమ్ముకుంటున్నారు. ముప్పై నుంచి యాభైశాతం వరకు కూడా డిస్కౌంట్లు ఇస్తూ పెద్దపెద్ద బోర్డులు పెట్టి అమాయకులను దగాచేస్తున్న సంఘటనలు దేశవ్యాప్తంగా తరుచుగా జరుగుతున్నాయి. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు. నకిలీ, నాసిరకం మందులతో ప్రాణాలు పోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడు వాపు వ్యాధికి వాడేమందులో కల్తీ జరిగినందుకే ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. మరెందరో అస్వస్థతకు గురయ్యారు. దాంతో దేశంలో పెద్దఎత్తున ఆందోళనలు, నిరసనలు, వ్యక్తమయ్యాయి. పరిస్థితిని గ్రహించిన ఆనాటి పెద్దలు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య, ఔషధ విభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని, ఎత్తిచూపుతూ జస్టిస్ లెంటిన్ తన నివేదికలో సమగ్రంగా వివరించారు. ఆ నివేదికలో కమిషన్ చేసిన ప్రతిపాదనలను, సిఫార్సులను ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అటుంచి జబ్బుతగ్గకపోతే వైద్యుడివైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక మళ్లీ వైద్యుడు పరీక్షలమీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలుచేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనేఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారత్‌లో ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా, బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచి కనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. రోగులకు వెంటిలేటర్లు,ఉన్న వెంటిలేటర్లుపనిచేయక, అరకొర వైద్యంతో అధికారంగా కావాల్సిన వైద్యవ్యవస్థలో అంచనా వేశాయి. చివరకు ప్రాణావాయువు అందించలేకపోవడంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు.ఇక గ్రామాలలో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగాచెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారుకూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందులపేర్లు కూడా రాయలేని వారు కూడా ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇక వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాల వ్యవహారం ఇక మిక్కిలి తయారైంది. ఎలాంటి అనుమతులు పొందకుండా పరీక్ష కేంద్రాలు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేయడంలో నిర్దిష్టమైనచట్టం రూపకల్పనలు చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి పెండింగ్ గిలో పెట్టారు. వ్యాధిని సకాలంలో గుర్తించకపోతే జబ్బు ముదిరి ప్రాణాలను బలితీసుకుంటున్నాయని విషయం అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో అసలు మరణాలకు దారితీస్తున్న సాంక్రమితేతర వ్యాధులే కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలో వెల్లడించింది. ఈవిషయంలో దక్షిణాసియాలోనే ఇతర దేశాలతో పోలిస్తే భారత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.ప్రస్తుతం సీజన్ మారిన తర్వాత వచ్చిన వ్యాధులు, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే కొన్నిచోట్ల విజృంభిస్తుండడంతో ఆస్పత్రిపాలైనవారు ఎందరో ఉన్నారు. పాలకులు గత అనుభవాలనైనా పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

ఇద్దరితో గాని, ముగ్గురితోగాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడిని పొందినప్పుడు కలుగుతుంది.



ఎస్.రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### మెరుగైన సేవలు అందించాలి

ఆర్టీసి వారు బస్సుల్లో ప్రయాణం సురక్షితం అంటూ ఘనమైన ప్రకటనలు ఇస్తుంటారు. కాని వాబూపల్లె ప్రాంతాల్లో నడిపే సింహభాగం బస్సులు శిధిలావస్థలో ఉంటాయి. వాటికి సరైన నిర్వహణ లేకపోవడం వలన దుమ్ముపట్టి ఉండడమే కాకుండా ఎప్పుడు ఆగిపోతాయో తెలిసే స్థితి తరచుగా ఎదురవుతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అర్థరాత్రిళ్లు నడిరోడ్డు మీద బస్సులు ఆగిపోయిన సంఘటనలను పేపర్లలో చదివాక రాత్రిళ్ల గ్రామీణప్రాంతాల్లో ఆర్టీసిబస్సులో ప్రయాణం చేయాలంటేనే భయం వేస్తోంది. ఇక సింహ భాగం స్టాపులలో సరైన షెల్టర్లు లేకపోవడం వలన, బస్సులు సకాలంలో రాకపోవడం వలన ప్రయాణికులుఎండ,వానా, చలిలో దమ్ముకొట్టుకుంటూ నడిరోడ్డుపైన వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసి మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### హామీలు ఆచరణయోగ్యమేనా?

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలోపెట్టుకొని,అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి.ఇచ్చే హామీలు ఆచరణ యోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి?తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. అంతేకాని తమ స్వార్థం కోసం ఉచిత పథకాలు ప్రకటించి దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేయ్యడం భావ్యంకాదు. చేసింది చెప్పుకోవడం సులభం.కానీ చెప్పింది చేయడం కష్టమని హామీలు గుప్పించే నాయకులు గుర్తించాలి. ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకివస్తే, ఆతరువాత దేశ ఆర్థిక పరిస్థితి, దేశ భవిష్యత్తును కాపాడేదెవరు? ఈ విషయంపై రాజకీయ పార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### హింసావాదం పనికిరాదు

ఇటీవల కాలంలో మనదేశంలో హింసావాదం పెరిగిపోతుంది. దీనికి కారణం చలన చిత్రాలు యూట్యూబ్‌లు. దేశరాజధాని ఢిల్లీలో జరిగిన కొన్ని హత్యలు భయంకరంగా ఉన్నాయి. ఒక యువతిని చంపి ముక్కలు ముక్కలుగా నరికి అక్కడక్కడ వెదజల్లడం, శవాలను నరికి ఫ్రిజ్‌ల్లో ఉంచడం ఇటువంటి నేరాలు చూస్తుంటే మనం ఎక్కడ ఉన్నాం. ఇండియాలోనా లేక విదేశాలలోనా? మనదేశంలో హింసావాదం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పెండింగ్ బిల్లులకు మోక్షమెప్పుడు?

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్‌ఐ, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులు నెలలతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు,ఉద్యోగులు వైద్యఅవసరాల కోసం,గృహ నిర్మాణంకొరకు, పిల్లలచదువుకు,వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్, టిఎస్‌జిఎల్‌ఐ నుండి లోన్లు, తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఉద్యోగులు తమ చేతి నుండి లక్షల రూపాయలు నేరుగా చెల్లించి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.వారి మెడికల్ బిల్లు కూడా సంవత్సరకాలంగా చెల్లించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతినెల జీతాలు ఆలస్యం కావడంవల్ల ఇంటి రుణాలు, విదా ్యరుణాల ఈయంఐలు కూడా కట్టడం ఆలస్యం కావడం వల్ల పెనాల్టీలు పడుతూ ఉన్నాయి. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి.

-తంగళ్లపల్లి కుమారస్వామి, భూపాలపల్లిజిల్లా

### దీనావస్థలో యూనివర్సిటీలు

ఒకప్పుడు యూనివర్సిటీలు విద్యార్థులు, ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటు రావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనపడడం లేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మెంట్స్ మూతపబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

### కోర్టు ధిక్కారం

పలువురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయకుండాకోర్టుధిక్కారానికి పాల్పడుతున్నారు.ఇలా అమలుచేయని సందర్భాల్లో బాధితులు మరలకోర్టుని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విధంగా దాఖలైన పిటిషన్‌లు ఇప్పటికేనాలుగువేలు దాటిపోయాయి.కేసుల పరిష్కారం కాదు కదా అసలు న్యాయస్థానం ఆదేశించినా కోర్టు వాయిదాలకు సంబంధిత అధికారులు హాజరు కావడంలేదు. ఈ విధంగా కోర్టులను లెక్కచేయనప్పుడు ఆన్యాయస్థానాల అవసరం ఉందా? ఇదే సామాన్యులుధిక్కరిస్తే పర్యవసానం ఈ విధంగానే ఉంటుందా?

- పి.ఆంజనేయులు, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విపక్షాల ప్రధాని అభ్యర్థి ఎవరు?

దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో బిజెపి ఉత్తరప్రదేశ్,గుజరాత్‌లతోపాటుఈశాన్య రాష్ట్రాలలో మాత్రమే బలంగా ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమితో బలంగానే పోటీ పడగలుగుతుంది. 2004 నుండివరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న యూపిఏ 2014 నుండి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న ఎన్డీయేలు మరి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం మారే సంప్రదాయం మారి మరొక సారి ఎన్డీయే అధికారంలోకి వస్తుందా లేక సర్కారు మారుతుందా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.



డాక్టర్ తిరునాహరి శేషు

మరొక పది నెలల్లో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికలలో గెలుపుకోసం దేశంలోని రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకి పదును పెడుతున్నట్లుగా కనిపిస్తుంది.2024 లోక్‌సభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అటు కాంగ్రెస్‌పార్టీ ఇటు భారతీయ జనతాపార్టీలు తమతో కలిసి వచ్చే భాగస్వామ్య పక్షాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. మూడోసారి భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారంలోకి రాకుండా అడ్డుకునే వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తన భాగస్వామ్య పక్షాలతోపాటు దేశంలో బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలతో కూటమి ఏర్పాటు చేసింది. మరొకవైపు హ్యాట్రిక్ విజయంపై కన్నువేసిన బిజెపి కూడా తన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో ఎన్నికలను ఎదుర్కోవడానికి వ్యూహాలను రూపొందించుకుంటుంది. 2024లోక్‌సభ ఎన్నికలలో ఒంటరిగా భారతీయ జనతాపార్టీని ఓడించలేమని భావిస్తున్న కాంగ్రెస్, బిజెపి వ్యతిరేక శక్తులతో బలమైన కూటమిని ఏర్పాటు చేసి బిజెపిని ఓడించాలని ప్రయత్నిస్తుంటే బిజెపి కూడా తమతో కలిసివచ్చే భావసారూప్య పార్టీలతో ఒక బలమైన కూటమిగా ఎన్నికలను ఎదుర్కొని విజయం సాధించాలని భావిస్తున్న క్రమంలో మరొకసారి జాతీయ రాజకీయాలలో ఏ కూటమిలో ఏపార్టీ భాగస్వామ్యం అవుతుంది? ఏ కూటమి బలం ఏ కూటమి అధికారంలోకి రావడానికి అవకాశాలున్నాయనే అంశంపై జాతీయ స్థాయిలో రాజకీయ విశ్లేషణలు జరుగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో అధికార ఎన్డీయేకి విపక్షాల ఇండియా కూటమికి మధ్య యుద్ధం జరుగబోతుందని పశ్చిమబంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారంటే రెండు కూటముల మధ్య పోటీ ఏస్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. యూపిఏ భాగస్వామ్య పక్షాలతోపాటు బిజెపి వ్యతిరేక 26 పార్టీలతో కలిసి కొత్తగా ఏర్పాటు చేసుకున్న ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇంక్లూజివ్ అలయన్స్) కూటమిలోని పార్టీలకు 17వ లోక్‌సభలో 150 మంది సభ్యులను కలిగి ఉంది. రాబోయే ఎన్నికలలో ఎన్డీయేని ఎదుర్కోటానికి ఇప్పటికే ఈ కూటమి పాట్నా, బెంగళూరులో సమావేశాలు నిర్వహించి మూడో సమావేశాన్ని ముంబైలో నిర్వహించాలని నిర్ణయించుకుంది. కూటమిలోని ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ కర్ణాటక మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో తన లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే ప్రస్తుతం ఈ మూడు రాష్ట్రాలలో 82లోక్‌సభ స్థానాలుంటే కాంగ్రెస్‌కి ఉన్నవి రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే. అలాగే కూటమిలోని సమాజ్‌వాది పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌జెడి జనతాదళ్ యునైటెడ్ బీహార్‌లో టిఎంసి, బెంగాల్‌లో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ శివసేనలు, మహారాష్ట్రలో తమ లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే ఇండియా కూటమి 2024లోక్‌సభ ఎన్నికలలో కేంద్రంలో అధికారానికి చేరువవుతుంది. ఈ కూటమిలో ఉన్న సోనియా గాంధీ రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, శరత్ పవర్, నితీష్‌కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, మమతాబెనర్జీ దేశవ్యాప్తంగా ఎన్నికలను ప్రభావితం చేయగలిగిన వారే కాబట్టి కూటమికి వీరందరూ అదనపు బలంగా మారే అవకాశం లేకపోలేదు. అయితే ఈ కూటమిలోనే భిన్న ధ్రువాలైన కొన్ని పార్టీలు చివరివరకు కూటమితో కలిసి నడుస్తాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కూటమి మనుగడపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఇండియా కూటమికి సమాధానంగా అధికార ఎన్డీయే కూటమి కూడా 38 పార్టీలతో ఢిల్లీ సమావేశంలో తన బలప్రదర్శన చేసిందనే చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికలలో 33 లోక్‌సభ స్థానాలు గెలిచిన తరువాత బిజెపి తన వైఖరికి భిన్నంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే



నుండి వివిధ కారణాలతో దూరమైన పార్టీలను ఎన్డీయేలోకి ఆహ్వానిస్తూ ఎన్డీయేకూటమిని బలోపేతం చేసే ప్రయత్నాలను మొదలు పెట్టింది. అయితే ఎన్డీయే కూటమిలోని 27 పార్టీలకు ప్రస్తుత లోక్‌సభలో ఒక్క లోక్‌సభ సభ్యుడు కూడాలేదు. ఒక్క అన్నా డిఎంకే మినహా ఎన్డీయేకూటమిలోని పార్టీలు అన్ని చిన్నవే.ఎన్డీయే కూటమిలోని సగానికిపైగా పార్టీలు ఆంధ్రప్రదేశ్ నుండి కూటమి సమావేశాలలో పాల్గొన్న జనసేన పార్టీ లాంటివే. అలాగే ఈ కూటమిలో డజన్‌కిపైగా పార్టీలు ఈశాన్య రాష్ట్రాలకు చెందినవే. శివసేన చీలిక షిండే వర్గం, ఎన్‌సిపి చీలిక అజిత్ పవార్ వర్గం, ఎల్‌జెపి చీలిక పశుపతి వర్గంలే ఈ కూటమిలో పెద్ద పార్టీలు ఎన్డీయేలోని ఒక్క బిజెపి మినహా మిగతా పార్టీల ప్రభావం నామమాత్రం అనే చెప్పాలి. రాజకీయ చరిత్రపరంగా చూస్తే ఎన్డీయే కూటమికంటే ఇండియా కూటమి బలంగా కనిపిస్తుంది. కాబట్టి ఢిల్లీలో జరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇండియా కూటమి అవినీతి వారసత్వం రాజకీయాల కూటమి అది నిలబడేదికాదనే ఘాటైన విమర్శలె చేశారు. అధికార ఎన్డీయే కూటమి నుండి నరేంద్రమోడీ ప్రధానమంత్రి అభ్యర్థిగా కనపడుతుంటే మరి ఇండియా కూటమి నుండి ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరు? మోడీని ఢీకొట్టే నేత ఎవరు? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు ఇండియా కూటమి నుండి సమాధానం లేదు. 1991 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బాంబుదాడిలో రాజీవ్‌గాంధీ మరణించిన తర్వాత ప్రధాని పదవికి పివి నరసింహారావుతో శరత్ పవార్ బలంగా పోటీపడినా ప్రధానమంత్రి కాలేకపోయారు. అయితే వయోభారంతో పవార్‌లాంటి మరాఠా యోధుడు ప్రధాని పదవికి పోటీ పడకపోవచ్చు. కానీ ఇండియా కూటమిలో నితీష్ కుమార్, మమతాబెనర్జీ, స్టాలిన్ లాంటివారు ప్రధానమంత్రి కాగల అర్హత ఉన్నవారే. ఇండియా కూటమిలోని ప్రధానపక్షమైన కాంగ్రెస్ ప్రధాని పదవిపై ఆసక్తి లేదని ప్రకటించిన నేపథ్యంలో విపక్ష కూటమి నుండి మోడీకి సరితూగే నాయకుడిని ప్రధాని అభ్యర్థిగా ప్రజల ముందు నిలబెట్టాలని ఇండియా కూటమి భావిస్తుంది. ఇండియా కూటమి ప్రధానమంత్రి అభ్యర్థిగా నితీష్‌కుమార్ కంటే ముత్తువేల్ కరుణానిధి స్టాలిన్‌కి ఎక్కువ ఆమోదయోగ్యత లభిస్తుంది అనే అభిప్రాయంతో ఉంది. ఉన్నత వ్యక్తిత్వం అవినీతి మచ్చలేని నాయకుడిగా వివాదరహితుడిగా పేరున్నస్టాలిన్ ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రచారంలోకి తేవడం ద్వారా దేశవ్యాప్తంగా మైనార్టీలను దళితులను ఇతర వెనుకబడిన తరగతులను విస్తృతంగా ఆకర్షించే అవకాశం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ద్రవిడియన్ మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్‌ని సుపరిపాలనను దేశ వ్యాప్తం చేస్తారనే అభిప్రాయం ప్రజలలో కల్పించే అవకాశంఉంది. కాబట్టి మోడీకి ప్రత్యామ్నాయం స్టాలిన్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్టాలిన్ ప్రధాని అభ్యర్థిత్వం తెరమీదకి రాకూడదనే మోడీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలో భాగంగానే గవర్నర్ ఎన్ ఆర్ రవి ప్రభుత్వానికి సహకరించకపోవడం, తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై ప్రభుత్వంపై దూకుడుగా వ్యవహరించడం స్టాలిన్ కేబినెట్ సహచరులు సెందిల్ బాలాజీ పొన్ముడిలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేత దాడులు చేయిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్టాలిన్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్టాలిన్ వ్యవహారశైలి పాలనాతీరు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుంది. అలాగే సోనియాగాంధీ ఆశీస్సులతోపాటు దేశంలోని అనేక పార్టీలు వివిధ వర్గాలు స్టాలిన్ పట్ల సానుకూలతలను వ్యక్తం చేసే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా ఏ కూటమివైపు మొగ్గకుండా తటస్థంగాఉన్న బిజూజనతాదళ్ నేత ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి కూడా స్టాలిన్‌తో సత్సంబంధాలు కలిగిన వారే. వారు కూడా మోడీ కంటే స్టాలిన్ వైపు మొగ్గుచూపే అవకాశం లేకపోలేదు. జాతీయ రాజకీయాలలో ప్రభావం చూపించాలనే ప్రయత్నాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు మద్దతు కూడా స్టాలిన్‌కే దక్కుతుంది అనటంలో సందేహం లేదు. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో బిజెపి ఉత్తరప్రదేశ్,గుజరాత్‌లతోపాటుఈశాన్య రాష్ట్రాలలో మాత్రమే బలంగా ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమితో బలంగానే పోటీ పడగలుగుతుంది. 2004 నుండివరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న యూపిఏ 2014 నుండి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న ఎన్డీయేలు మరి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం మారే సంప్రదాయం మారి మరొక సారి ఎన్డీయే అధికారంలోకి వస్తుందా లేక సర్కారు మారుతుందా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. ●

# పెరుగుతున్న హింసోన్మాదాన్ని అరికట్టలేమా?

ఐ.ప్రసాదరావు

ఈ ఆధునిక కాలంలో మానవుడు అన్ని రంగాల్లో ఎంత అభివృద్ధి చెందుతున్నాడో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న సందర్భాల్లో అదే సమయంలో మానవుడు ఎంత వికృతంగా, ఆటవికంగా ప్రవర్తిస్తూ, సమాజం భయభ్రాంతులకు గురయ్యే సంఘటనలతో కొందరు తమ పనులతో చీకటి అధ్యాయాలు రచిస్తున్నారు. గత సంవత్సరం వెలుగులోకి వచ్చిన 'శ్రద్ధావాకర్' హత్యతతో ముఖ్యంగా మన భారతదేశ జనాభా యావత్తును దిగ్భ్రాంతి చెందింది. 35 ముక్కలుగా బాడీని కోసి హత్య చేసిన ఈ ఉదంతంతో వెలుగు చూసిన ఈ నవీన నేరా సంస్కృతి 'బాడీ చోపింగ్ కిల్లింగ్స్'గా దేశంలో ఇటీవల అనేక ప్రాంతాల్లో వెలుగుచూస్తూ సభ్యసమాజం భయపడేలా, మానవునిలో రాక్షసప్రవృత్తికి పరాకాష్టగా పరిణమిస్తుంది. ఇటీవల మేనెలలో 'మణిపూర్'లో మహిళల నగ్న ఊరేగింపు, హత్య, అఘాయిత్యాలు వెలుగులోకి వచ్చిన మరుక్షణం నుంచి యావత్ దేశం దిగ్భ్రాంతి చెందుతున్న వేళ గత సంవత్సరకాలంగా భారత్‌లో జరిగిన వివిధ బాడీ చోప్పింగ్ కిల్లింగ్స్ నవీన యుగంలో మానవుని ఆకృత్యాలకు పరాకాష్ఠగా చెప్పుకోవచ్చు. తూర్పు ఢిల్లీలోని పాండవ నగర్‌లో తల్లికొడుకు కలిపి తన కుటుంబ పెద్దను 22 ముక్కలుగా నరికి చంపిన ఘటన,తదుపరి ముంబైలో లాల్‌బాగ్ ఏరియాలో సొంత తల్లినే హతమార్చిన కుమార్తె రింపుల్ జైన్ ఉదంతం, సెంట్రల్ కాశ్మీర్ బద్గాం జిల్లాలో తన ప్రేమను నిరాకరించిన సందర్భంగా ప్రియురాలిని హత్య చేసినఘటన, ఈ సంవత్సరం మార్చిలో ఛత్తీస్‌గఢ్ బిలాస్‌పూర్‌లో పవన్ సింగ్ తన భార్యను హత్యచేసిన ఉదంతాలు ప్రస్తుత సమాజంలో మానవుని హింసాప్రవృత్తికి, మానసిక రుగ్మతలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ముఖ్యంగా దేశంలో ఇటీవల కాలంలో నేర సంఘటనలు, హింసా ప్రవృత్తి రోజురోజుకు పెరుగుతున్నది. దీనికి ముఖ్య కారణం అక్రమ సంబంధాలు, వివాహేతర సంబంధాలు, ప్రేమ వ్యవహారాలు, ఆస్తి తగాదాలు, మోజులు, వ్యామోహాలు, పేదరికం, ధనాపేక్ష, ఆధునికత పేరుతో విచ్చలవిడితనం, మితిమీరిన ఆకర్షణలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, కొన్ని టివి. సీరియల్స్, వెబ్ సీరిస్, వివిధరకాల వెబ్‌సైట్లు, ఒటిటిలు, సినిమాలు, సంఘటనలు,కుటుంబ కారణాలు, సామాజిక వివక్షతలు,మద్యం మత్తు, మందుల ప్రభావం, చెడు అలవాట్లు, స్నేహాలు ఇటువంటి పరిణామాలకు కారణమని తెలుస్తోంది. దీనికితోడు శారీరక మానసిక రుగ్మతలు కారణం అని వైద్యులు చెబుతున్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి కోసం తల్లిదండ్రులను వదలి పిల్లలు దూరంగా ఉండటం,వారిపై నియంత్రణలేకపోవడం కూడా పిల్లల ప్రవర్తనలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మనిషిని హత్య చేసిన అనంతరం ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు ముక్కలుముక్కలుగా నరికి పలు ప్రాంతాల్లో విసిరి వేయడం, ఎవరికి కనపడకుండా ఫ్రిజ్‌లో దాయడం, క్యారీ ప్యాకెట్లలో మూటకట్టి దూరప్రాంతాలకు తరలించడం,అనుమానం రాకుండా పూడ్చిపెట్టడం,కాల్చివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి పరి స్థితుల్లో సమాజంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కుటుంబస్థాయి నుంచి వివిధ సంస్థలు, ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకోవాలి. కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో శ్రద్ధవహించాలి. వారి ప్రవర్తనలు, స్నేహాలపై దృష్టిపెట్టాలి. పిల్లలకు కావాల్సిన అవసరతలు తీర్చడంతోపాటు బరువు బాధ్యతలు నేర్పాలి. నైతిక విలువలు, మానవ విలువలను నేర్పాలి. నీతి,న్యాయం,ధర్మం,ధైర్యం వంటి అనేకఅంశాలను చిన్నతనం నుంచే అవపోసన పట్టించాలి. ●

# వానాకాలం కలవరపెడుతున్న పిడుగుపాట్లు

డి.జె.మోహనరావు

రావడం కొంచెం ఆలస్యమైనా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వానలు రానే వచ్చాయి. ఆకాశం మేఘాలతో అప్పుడప్పుడు జిగేల్మని మెరుపులతో వర్షం కురుస్తూ ఉంటుంది. నింగిలో ఉన్నంత వరకూ మెరుపు చూడడానికి మనోహరంగా ఉంటుంది. అది భూమిని తాకిందా! విళయాన్ని, ప్రళయాన్ని సృష్టిస్తుంది. దాని పేరే 'పిడుగు'. భూమి మీద ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నప్పుడు నీరు ఆవిరిగా మారి ఆకాశంలో దాదాపు 25వేల అడుగుల ఎత్తువరకు మేఘాలు ఏర్పడతాయి. పై నుంచి సూర్యరశ్మి అధికంగా తాకడం వల్ల తక్కువ బరువున్న ధనావేశిత మేఘాలు పైకివెళ్లి అధికబరువుండే రుణావేశిత మేఘాలు కిందకి వస్తాయి. ఈ రెండింటి మధ్య దూరం ఎక్కువైనప్పుడు ధనావేశం కొరకు గాలి ద్వారా భూమివైపు రుణావేశ మేఘాలు వచ్చే క్రమంలో శక్తివంతమైన విద్యుద్ఘాతం ఏర్పడుతుంది. దాని పేరే పిడుగు. పిడుగు దాదాపు ముప్పైకోట్ల ఓల్టుల విద్యుత్‌ను కలిగి ఉంటుంది. ఇంటి కొరకే వాడే విద్యుత్ కేవలం 230 ఓల్టులతో పోలిస్తే ఇది ఎంత ప్రమాదకరమో చెప్పనవసరం లేదు. కొండ ప్రాంతాలలో రాత్రి, తెల్లవారుజామున, మైదానాలలో పగటిపూట, ఎండాకాలంలో సముద్రతీర ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా ఎక్కువగా పిడుగులు పడతాయని అమెరికాకి చెందిన నాసాతెలిపింది.సూర్యని ఉపరితలం ఉష్ణోగ్రత పదివేల డిగ్రీల ఫారిన్ హీట్ ఉంటే మెరుపు యాభైవేల ఫారిన్ హీట్ ఉంటుంది.ఒక పిడుగు నుండి వచ్చే విద్యుత్‌తో 100వాట్స్ బల్బును మూడు నెలలకిపైగా వెలిగించవచ్చు. పిడుగులు పడేచోట అక్కడున్న మనుషులు, పశువులు మరణంతోపాటు ఆస్తినష్టం కూడా ఎక్కువగా ఉంటుంది.ఇవి ఎక్కువగా ఎత్తుగాఉండే చెట్లు, టవర్లు, నీరు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో పడతాయి. మనదేశంలో వర్షాకాలంలో 47.2 శాతం, వేసవి కాలంలో 41.5 శాతం,రుతుపవనాల అనంతరకాలంలో 7.7శాతం పడుతున్నాయి. 2020జూన్ 25న ఒక్కరోజులోనే బీహార్ రాష్ట్రంలో 83 మంది ఉరుములు, మెరుపుల తాకిడికి ప్రాణాలు కోల్పోయారు. నేషనల్ క్రైమ్‌రికార్డ్సు విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా వీటివల్ల యేటా రెండువేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారతీయ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ, వాతావరణ శాఖ సంయుక్తంగా ప్రచురించిన వార్షిక నివేదిక ప్రకారం 2020 నుండి 2021సంవత్సరాల మధ్యలో 1697 మంది చనిపోయారు. ఇందులో ఎక్కువ మరణాలు ఉత్తర భారతదేశంలోనే ఉండడం గమనార్హం.మొత్తం మరణాల రేటు సంవత్సరానికి మిలియన్‌కు 0.25 మంది అని తేలిపింది. 2022 సంవత్సరంలో పిడుగుపాటు కారణంగా దేశంలోరికార్డుస్థాయిలో 2183 మంది మరణించారు. గత 14 యేళ్లలో ఇదే అత్యధికం. మనకంటే అభివృద్ధి చెందిన పడమటి దేశాలతో పోలిస్తే పిడుగుపాటు వలన 100 రెట్లు ఎక్కువగా ప్రాణాలు పోతున్నాయి. లైట్నింగ్ రెసిలెంట్ ఇండియా క్యాంపెయిన్ 2019-2021 నివేదిక ప్రకారం పిడుగులు పడడంలో మధ్యప్రదేశ్ మొదటిస్థానంలో తరువాత రెండు,మూడు



స్థానాలలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలున్నాయి. మొత్తం చావులలో 66శాతం పురుషులు, 34శాతం స్త్రీలున్నారు. 62శాతం పెద్దలు, 38శాతం పిల్లలు, ఇందులో గిరిజనులు 68శాతం, గిరిజనేతరులు 32శాతం కాగా, ఇంకా పట్టణ వాసులు 96 శాతం,గ్రామ ప్రజలు నాలుగుశాతంగానూ ఉన్నట్లు తెలిపింది. ఇందులో ఎక్కువగా వ్యవసాయ పనులు చేసే రైతులు, పశువుల కాపరులు,వారితో తోడుగా వెళ్లే పిల్లలు ఉంటున్నారని నివేదించింది. ఢిల్లీకి చెందిన జియో స్పేషియల్, ఇంజినీరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన ఆర్.యం.యస్.ఐ అధ్యయనంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, జార్ఖండ్‌లలో ఇటీవలసంవత్సరాలలో గరిష్టంగా పిడుగులు పడ్డాయని తేలింది.గతంలో చూసుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఐదు ఘోరమైన పిడుగుపాట్ల సంఘటనలు జరిగాయి.అవి 1769 సంవత్సరంలో ఇటలీలో 90వేల కిలోల గన్‌పౌడర్ నిలువ ఉన్న ప్రాంతంలో పిడుగుపడి దాదాపుమూడు వేలమంది మరణించారు. 1963 సంవత్సరంలో ఫిలడెల్ఫియాలో ఎగురుతున్న విమానంపై పిడుగు పడి 81మంది ప్రయాణికులు చనిపోయారు. 1971సంవత్సరంలో పెరూలోని లిమా నుండి పుకల్పాకు వెళ్తున్న విమానం పిడుగుపాటుకు గురై అందులో ఉన్న 91మంది ప్రాణాలు కోల్పోయారు. 1994 సంవత్సరం నవంబర్ 2వ తేదీ నాడు ఈజిప్టులో ఆర్మీరిజర్వు చెందిన ఇంధనట్యాంకులు పేలి 469మంది మరణించారు. న్యూ సౌత్ వేల్స్‌లోని ఒక పొలంలో పిడుగుపాటుకు 68 ఆవులు బలయ్యాయి. వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరుబయట పనిచేసే భవన నిర్మాణ కార్మికులు, నీటి గొట్టాలు బిగించేవారు, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసేవారు,వాహనదారులు, పాదాచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారు.పిడుగుపాటుకి గురైన 10మందిలో 9మంది బతికి బయటపడుతున్నావీరు జ్ఞాపకశక్తి లోపించడం, తలతిరగడం, తిమ్మిర్లు వంటి లక్షణాలతో జీవితాంతం బాధపడతారు. పిడుగు నుండి వచ్చే ఎక్కువ శబ్దంవలన చెవి నుండి మెదడుకు తీసుకువెళ్లే న్యూరాన్లు బలహీనపడి శాశ్వత చెవుడు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే పిడుగు భూమి మీద పడేటప్పుడు వెలువడే అధిక వెలుతురు రేడియేషన్ కారణంగా పాక్షికంగా లేదా పూర్తిగా అంధత్వానికి లోనవుతారు. పిడుగులు ఎక్కువగా పడటానికి కారణం వాతావరణంలోని మార్పులు,భూతాపం, అటవీ నిర్మూలన, పర్యావరణ క్షీణత వంటి వాటివల్ల పడవలసిన వాటి కంటే ఎక్కువ పిడుగులు పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.మెరుపు నుండివచ్చే వేడివలన గాలిలోని నైట్రోజన్,ఆక్సిజన్‌తో కలిసినైట్రేట్‌లు,ఇతర సమ్మేళనాలను ఏర్పడతాయి. వర్షాలు కురిసినప్పుడు ఈ పోషకాలు భూమి లోపలికిచేరి మొక్కలు పెరగడానికి సహాయపడుతుంది. ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ శాఖ అమెరికాకు చెందిన ఎర్త్ నెట్‌వర్క్,ఇస్రో సహకారంతో 30 నుండి 40 నిమిషాల ముందే పిడుగు పడబోయే ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతంలోఉన్న ప్రజలకు ఫోన్లకు ఎస్ఎమ్ఎస్‌లు పంపి అప్రమత్తం చేస్తున్నారు. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటియోరాలజీ మొబైల్ ఫోన్ యాప్ దామినిని ప్రవేశపెట్టారు. ఇది ఫోన్ చుట్టూ కనీసం 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల సమాచారాన్ని తెలుపుతుంది. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ పిడుగుల బారినుండి రక్షించుకోవడానికి కొన్నిసూచనలు చేసింది. ఉరుములతో కూడిన వర్షం వచ్చే అవకాశం ఉందని తెలిస్తే బయటకు వెళ్లరాదు. వర్షం వచ్చేటప్పుడు పొలాల్లో ఉండకూడదు.చెరువులు, నదులుకు దూరంగా ఉండాలి. చెట్ల కిందకు అసలు వెళ్లకూడదు. ఎత్తైన టవర్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి.చెరువులు, నదులలో ఈత కొట్టకూడదు. ఇంట్లో స్విచ్‌లు ఆపివేయాలి. ●

# రెండు దేశాల మధ్య నమ్మకం పోయింది

## బ్రిక్స్ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్



**న్యూఢిల్లీ,జులై 25:** 2020లో వాస్తవాధీన రేఖ వెంట చోటు చేసుకొన్న పరిణామాల కారణంగా భారత్-చైనా మధ్య వ్యూహాత్మక, ప్రజా రాజకీయ సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం కనుమరుగైందన్నారు. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశంలో ఆయన చైనా అత్యున్నత దౌత్యవేత్త వాంగ్‌యితో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఇబ్బందికర పరిస్థితులను తొలగించేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని అజిత్ ధోవల్ పేర్కొన్నారు. చైనా పొలిటికల్ బ్యూరో సభ్యుడైన వాంగ్ యీ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ దీనికి గైర్హాజరయ్యారు. చైనా తరఫున వాంగ్ యీ, భారత తరఫున అజిత్ ధోవల్ సరిహద్దు సమస్యపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ఇక బ్రిక్స్ సమావేశంలో ధోవల్ మాట్లాడుతూ సైబర్ భద్రతపై సమష్టిగా కలిసి పనిచేయాలని మిత్ర దేశాలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు ప్రధాని మోదీ, షీజిన్‌పింగ్ బాలిలో జరిగిన జీ 20 సమావేశంలో అంగీకరించినట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించిన కొద్దిసేపటికే, ధోవల్-వాంగ్ భేటీపై భారత విదేశాంగ శాఖ ప్రకటన వెలువరించింది. దీనిలో భారీ సదస్సు అంశం ప్రస్తావించకపోవడం విశేషం. మరోవైపు చైనా ప్రతినిధి వాంగ్‌యీ మాట్లాడుతూ, ఇరు దేశాలు పరస్పరం వ్యూహాత్మక విశ్వాసాన్ని పెంచుకుని, సహకారంపై దృష్టిపెట్టి అడ్డంకులను దాటాలన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పూర్వ స్థితికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చైనా ఎప్పుడూ ఆధిపత్య ధోరణి ప్రదర్శించబోదని, భారత్‌తో సహా ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. బహుళ ధ్రువ ప్రపంచాన్ని, అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్య ధోరణికి చైనా మద్దతు ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. భారత్-చైనా సంబంధాలు కేవలం ఇరు దేశాలకే కాకుండా, ఈ ప్రాంతం మొత్తానికి చాలా కీలకమని వాంగ్‌యీ, ధోవల్ అంగీకరించారు. ఇటీవల ఇండోనేషియా రాజధాని జకార్తాలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వాంగ్‌యీ భేటీ అయ్యారు. వీరిద్దరు సరిహద్దు సమస్యపై చర్చించిన కొన్ని రోజులకే ఈ భేటీ జరగడం విశేషం. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం తన కెరీర్‌లోనే అత్యంత కఠిన సమస్యగా ఇటీవల జైశంకర్ వ్యాఖ్యానించారు. ఈ వివాదం తేల నంత వరకు ఇరుదేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## చైనా విదేశాంగమంత్రి కిన్‌గాంగ్ తొలగింపు,కొత్త మంత్రి వాంగ్‌యి



**బీజింగ్, జులై 25:** ఒక నెల రోజులుగా ప్రజలకు కనిపించకుండా ఉన్న చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్‌ను మంగళవారం పదవి నుంచి తొలగించారని దేశ అధికారిక మీడియా తెలిపింది. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్త విదేశాంగమంత్రిగా వాంగ్‌యిని చైనా అత్యున్నత శాసనసభ నియమించింది. దీంతో విదేశాంగ మంత్రి పదవి నుంచి కిన్‌గాంగ్‌ను తొలగించినట్లు అధికార వార్తాసంస్థ గ్జిన్హువా తెలిపింది. చైనాకు విదేశీ వ్యవహారాల మంత్రులుగా సేవ లందించిన వారిలో పిన్నవయస్కుడు కిన్‌గాంగ్. ఆయన వయస్సు 57.ఆయన అంతకుముందు యుఎస్‌కు రాయబారిగా పనిచేశారు.అయితే ఆయన గత జూన్ 25నుంచి జనంలోకి రాలేదు. ఆరోగ్య కారణాలతో కిన్‌గాంగ్ విధుల్లో లేడనిమాత్రమే ఆయన మంత్రిత్వశాఖ తెలిపింది. అయితే ఈ విషయమై పూర్తి వివరాలు లభ్యంకాని దృష్ట్యా ఊహాగానాలకు తెరలేసింది. కిన్ తొలగింపునకు ఇతమిద్ధంగా కారణాలు తెలియనప్పటికీ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తర్వులపై సంతకం చేశారు. కాగా, దేశ అధ్యక్షుడు జిన్ పింగ్‌కు కిన్ ఎంతో విశ్వాసపాత్రుడు. ఏదిఏమైనా విదేశాంగమంత్రి పదవి నుంచి కిన్‌గాంగ్‌ను తొలగింపుపై దేశ అగ్రనాయకత్వం పెదవి విప్పడంలేదు. రష్యా డిప్యూటీ విదేశాంగమంత్రి ఆండ్రేయ్ రుడెంకోను కిన్‌గాంగ్ బీజింగ్‌లో సమావేశం అయిన తర్వాత గత జూన్ 25 నుంచి ఆయన కనిపించలేదు. దాంతో ఆయనను తొలగించారని ఊహాగానాలు చెలరేగాయి.



## మయన్మార్ నుంచి మణిపూర్‌కు..
# రెండు రోజుల్లో 700 మంది

**ఇంఫాల్, జులై 25:** తెగల మధ్య వైరం కారణంగా మణిపూర్‌లో రెండు నెలలకుపైగా ఘర్షణ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో శాంతి నెలకొల్పేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ క్రమంలోనే మరో కొత్త అంశం మణిపూర్ ప్రభుత్వాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. సుమారు 700 మందికిపైగా మయన్మార్ వాసులు మణిపూర్‌లోకి ప్రవేశించినట్లు తెలిసింది. వీరిలో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అస్సాం రైఫిల్స్ సెక్టార్ 28 అందించిన సమాచారం ప్రకారం 718 మంది మయన్మార్ వాసులు జులై 23-24 తేదీల్లో మణిపూర్‌లోని చందేల్ జిల్లాలోకి ప్రవేశించారు. వీరిలో 301 మంది పిల్లలు, 208 మహిళలు, 209 మంది పురుషులు ఉన్నారు. వీరంతా సరైన ప్రయాణ పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ప్రవేశించారని తెలిపింది. 'సరైన ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి భారత్‌లోకి ప్రవేశించిన వారిని వెనక్కి పంపేయాలని అస్సాం రైఫిల్స్‌కు సూచించాం. వీసా, అధికృత ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి ఎవరిని మణిపూర్‌లో అనుమతించవద్దని కేంద్ర హోం శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మయన్మార్ వాసులను మణిపూర్‌లోకి అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అస్సాం రైఫిల్స్‌కు తెలియచేశాం' అని మణిపూర్ చీఫ్ సెక్రటరీ డా.వినీత్ జోషి తెలిపారు. మణిపూర్‌లో ఆందోళనకారులకు మయన్మార్ నుంచి ఆయుధాలు సరఫరా అవుతున్నట్లు గత నెలలో ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. గత నెలలో మయన్మార్ నుంచి మణిపూర్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న నలుగురిని భద్రతా దళాలు అరెస్టు చేశాయి. ఈ క్రమంలో మయన్మార్ వాసులు మణిపూర్‌లోకి ప్రవేశించడంపై మణిపూర్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

# ఇండియన్ ముజాహిద్దీన్, పిఎఫ్ఐలోనూ ఇండియా ఉంది



ప్రతిపక్షాలపై మోడీ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 25:** విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. మంగళవారం నిర్వహించి బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విపక్ష పార్టీలపై ప్రధాని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించినట్లు విశ్వసనీ వర్గాలు పేర్కొన్నాయి. ఒక లక్ష్యమంటూ లేని ముందుకెళ్లే విపక్షాలను నేను ఇంత వరకుచూడలేదు. పేరులో ఇండియా ఉంటే సరిపోదు. ఈస్ట్ ఇండియా కంపె నీతోపాటు ఇండియన్ ముజాహిదీన్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది అంటూ ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు చేసినట్లు బిజెపినేత రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. బెంగళూరులో గతవా రం జరిగిన విపక్షాల భేటీపై కూడా మోడీ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఇండియా పేరుతో తమను తాము పొగుడుకుంటున్నారు. భారత జాతీయ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్. పాపు లర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఇందులో కూడా ఇండియా ఉంది. ఇండియా అనే పేరును పెట్టుకున్నంత మాత్రాన ఏమీ ఒరిగిపోదు. దేశం పేరును ఉపయో గించి ప్రజలను తప్పుదోవ పట్టించలేరు అని ప్రధాని మాటలను ఉటంకిస్తూ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. మణిపూర్ హింసాకాండపై ప్రధాని ప్రకటన చేయాలని గత మూడురోజుల నుంచి విపక్ష పార్టీలు పార్లమెంట్‌ను స్తంభింప చేయడంతో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటమి, నిరాశ, నిస్సహాయంతో అలసిపోయిన ప్రతిపక్షాలకు మోడీని వ్యతిరేకించటం ఒకటే ఎజెండా పెట్టుకు న్నాయని అభివర్ణించారు. ప్రతిపక్షంగా ఉండేందుకు వారు నిర్ణయిం చుకు న్నారని వారి ప్రవర్తన తెలియజేస్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బిజెపి సులువుగా మళ్లీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మణిపూర్ వివాదంతో పార్లమెంట్‌లో కీలక చట్టాన్ని ప్రవేశపెట్టాలని భావించిన కేంద్రం వ్యూహానికి ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు రోజు మణిపూర్ భయానక వీడియో వెలుగులోకి వచ్చింది. దీంతో వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయసభలు పెద్దగా పని లేకుండానే పదే పదే వాయిదాపడుతూనే ఉన్నాయి. ఈ వీడియో బయటకు వచ్చిన తర్వాత మణిపూర్ హింసపై మోడీ మొదటిసారి నోరు విప్పారు. దోషులను వదిలిపె ట్టమని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రధాని మణిపూర్ ఆడబిడ్డలకు జరిగిన దానిని ఎప్పటికీ క్షమించలేమని అన్నారు. అయితే విపక్షాలు మాత్రం మోడీ ప్రకటనపై సంతృప్తి చెందలేదు. దీనిపై ఉభయ సభల్లోనూ ప్రధాని మాట్లాడాల్సిందేనని పట్టుబట్టాయి.

## పాకిస్థానీలు ఆ 'చిప్ప'ను పక్కన పడేయాలి

### ఆర్మీచీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్య



**ఇస్లామాబాద్, జులై 25:** పాకిస్థాన్ విదేశీ రుణాలపై ఆధారపడడాన్ని మానే యాలని ఆ దేశ ఆర్మీచీఫ్ జనరల్ ఆసిం మునీర్ పిలుపునిచ్చారు. సొంత కాళ్లపై నిలబడడం నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఆయన ఖానేవాల్ మోడల్ అగ్రికల్చర్ ఫామ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, 'పాకిస్థానీలు ఉత్సాహవంతులు, ప్రతిభావంతులు, గర్వించదగినవారు. పాక్ వాసులు కచ్చితంగా చిప్పను (బెగ్గర్స్ బౌల్ వినియోగాన్ని) ఆపాలి' అని వ్యాఖ్యానించారు. అన్ని రకాల శక్తులను పాక్‌కు భగవంతుడు ఇచ్చాడని ఆసిం మునీర్ అన్నారు. తమ దేశ ప్రగతిని ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదని తెలిపారు. దేశం, ప్రజల మధ్య తల్లీబిడ్డల బంధం ఉందని ఆయన వెల్లడించారు. ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడే వరకు పాక్ ఆర్మీ విశ్రమించదని మునీర్ స్పష్టం చేశారు. త్వరలోనే పాక్ ఓ వ్యవసాయ విప్లవాన్ని చూస్తుందని జోస్యం చెప్పారు. దేశం మొత్తం మోడల్ ఫామ్‌లను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇవి చిన్న రైతులకు ఆధునిక సేద్యంలో సాయం చేయడానికి ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. పాకిస్థాన్ చైనా నుంచి మరో భారీ రుణం అందుకోవడానికి సిద్ధమైన సమయంలో ఆర్మీచీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరో 600 మిలియన్ డాలర్ల రుణాన్ని పొందేందుకు ప్రయత్నాలు తీవ్రం చేశారు. ఈ జులై నెలలోనే పాక్ ప్రభుత్వం మొత్తం 2.44 బిలియన్ డాలర్ల మేరకు అప్పు చేసింది. వీటిల్లో చైనా నుంచి తెచ్చుకొన్న 2.07 బిలియన్ డాలర్లు కూడా ఉన్నాయి. ఇటీవల ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ తన నివేదికలో పాక్ కష్టాలను వెల్లడించింది. పాక్ ఎదుర్కొంటున్న ఆర్థిక నిల్వల కొరత ప్రభావం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంపైనే కాకుండా, భవిష్యత్‌లో దేశ అవసరాలను తీర్చుకునేందుకు భయంకరమైన సవాల్ విసురుతుందని అభిప్రాయపడింది. తాజా ఆర్థిక సంవత్సరంలో అసలు, వడ్డీ కలిపి పాకిస్థాన్ 25 బిలియన్ డాలర్ల మేర చెల్లించాల్సి ఉంది. కానీ తాజా పరిస్థితుల నేపథ్యంలో చెల్లింపు ప్రక్రియ వాయిదా పడింది. రానున్న రోజుల్లో పాక్‌కు ఇది మరింత భారంగా తయారవుతుందని మూడీస్ వెల్లడించింది. తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాకిస్థాన్ నడుచుకోవాలని మూడీస్ నొక్కి చెప్పింది.అయితే పాకిస్థాన్‌లో రాబోయే ఎన్నికలు ముగిసిన తర్వాతనే ఆ దిశగా స్పష్టత వచ్చే అవకాశముందని పేర్కొంది.

# మోడీజీ..మీకు సాయం కావాలంటే మమ్మల్ని పిలవండి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జులై25:** విపక్ష కూటమి ఇండియాపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ పేర్లతో తమ కూటమిని పోల్చడంపై మండిపడ్డారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మా కూటమి నియంత్రిస్తుంది. బాధిత మహిళల, చిన్నారుల కన్నీళ్లను తుడవగలుగుతుంది. ప్రజలందరికీ ప్రేమను పంచుతుంది. మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పుతుంది. మేము భారతీయులం. ప్రధాని మోడీ మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మమ్మల్ని పిలవండి అని ట్విటర్ వేదికగా తెలిపారు. పార్లమెంట్‌లో మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రతిపక్ష ఎంపిలు నిరసన చేపట్టారు. దీంతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నందున ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యం లేకుండా ముందుకెళ్లే విపక్షాలను ఇంతవరకు చూడలేదని బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. విపక్షాలు అధికారంలోకి రావాలనుకోవడం లేదు. ఎప్పటికీ విపక్షంలోనే ఉండాలని అవి నిర్ణయించు కున్నట్లు కనిపిస్తోంది. పేరులో ఇండియా ఉంటు సరిపోదు. వారు దేశ ప్రజలను తప్పుదోవపట్టించేందుకు ఆ పదాన్ని ఉపయోగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది అంటూ విపక్షాలను ఉద్దేశించి ప్రధాని తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మణిపూర్ అంశంపై చర్చలకు ప్రభుత్వం సిద్ధమని హోంమంత్రి అమిత్‌షా మాట్లాడతారని ప్రకటించినా విపక్ష ఎంపీలు మాత్రం నిరసన కొనసాగిస్తున్నారు.

## ఆహారం కోసం..భవనంపై నుంచి దూకిన బాలిక!

**వాషింగ్టన్, జులై 25:** ఆహారం కోసం ఎనిమిదేళ్ల బాలిక మొదటి అంతస్తు నుంచి దూకింది. తల్లిదండ్రులు ఆమెకు కొన్ని రోజులుగా ఆహారం ఇవ్వకపోవడమే ఇందుకు కారణం. అమెరికాలోని వెస్ట్ వర్జీనియాలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, ర్యాన్ కీత్ హర్డ్‌మన్, ఎలియో ఎమ్ దంపతులు ఆర్నాల్డ్స్ బర్గ్లో నివాసముంటున్నారు. వీరికి నలుగురు పిల్లలు. తమ ఎనిమిదేళ్ల కుమార్తెకు చాలా రోజులుగా ఆహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. బాలికను బయటకు రాకుండా ఇంట్లోనే నిర్బంధించారు. ఆకలికి తట్టుకోలేక చిన్నారి టెడ్డీబేర్ సాయంతో మొదటి అంతస్తు నుంచి కిందకు దూకింది. దగ్గర్లో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి ఆహారాన్ని అడిగింది. అందులో ఉన్న ఒక ఉద్యోగి పాప పరిస్థితిని గమనించి ఆహార పదార్థాలు అందించాడు. అనుమానంతో ఆమెను ప్రశ్నించగా, ఆమె తన తల్లిదండ్రుల గురించి వివరించింది. విషయం తెలుసుకున్న ఉద్యోగి అధికారులకు సమాచారం అందించాడు. 'నేను చాలా రోజులుగా ఆకలితో ఉన్నాను. అమ్మ, నాన్న నన్ను సరిగా చూసుకోవడం లేదు. ఇంట్లో నుంచి బయటకు రానివ్వడం లేదు. నన్ను శిక్షించేవారు. అందుకే పై నుంచి దూకాను. మూడు రోజుల క్రితం ఒక బర్గర్ మాత్రమే తిన్నాను' అని బాలిక తెలిపింది. వారి ఇంటిని అధికారులు సోదా చేశారు. ఇంట్లో ఆహారం ఉన్నా పెట్టడంలేదని తేలింది. వారి నుంచి మాదక ద్రవ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.దీంతో బాలికతల్లిదండ్రులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.



## మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు పాక్షిక పునరుద్ధరణ

**న్యూఢిల్లీ, జులై 25:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో దాదాపు రెండున్నర నెలల తరువాత ఇంటర్నెట్ సేవలను పాక్షికంగా పునరుద్ధరించారు. బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలకు అనుమతించిన ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్ సేవలపై మాత్రం నిషేధం కొనసాగించింది. అలాగే సోషల్ మీడియా వెబ్‌సైట్లను నిలిపివేశారు. వైఫై హాట్ స్పాట్లకు అనుమతి ఇవ్వలేదు. యూజర్లు విపిఎన్ సాఫ్ట్‌వేర్‌లను తొలగించాలని, కొత్త వాటిని ఇన్‌స్టాల్ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మెయితీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడంతో మే 3 నుంచి మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటన పార్లమెంట్‌ను కుదిపేస్తున్నది. మణిపూర్ అంశంపై ప్రభుత్వం చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని. కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాల అలసత్వం వల్లే రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఎయిర్‌హోస్టెస్ గీతికా శర్మ కేసు..
# సంచలన తీర్పు వెల్లడించిన ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ, జులై 25:** హర్యానాలో సంచలనం సృష్టించిన ఎయిర్‌హోస్టెస్ గీతికా శర్మ ఆత్మహత్య కేసులో ఆ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే గోపాల్ గోయల్ కందాకు భారీ ఊరట లభించింది. 11 యేళ్ల కిందటి నాటి ఈ కేసులో కందాని నిర్దోషిగా ప్రకటిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించింది ఢిల్లీరౌస్ ఎవెన్యూ కోర్టు. ప్రముఖ వ్యాపారవేత్త అయినా కందాకు చెందిన ఎండిఎల్ఆర్ ఎయిర్‌లైన్స్‌లో గీతికా శర్మ ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేసేది. అదే సమయంలో కందాకు చెందిన ఓ కంపెనీకి ఆమె డైరెక్టర్‌గా కూడా బాధ్య తలు చేపట్టింది. అయితే 2012 ఆగస్టు 5వ తేదీన ఢిల్లీ అశోక్ విహార్‌లోని తన ఇంట్లో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఆ సమయంలో సిర్సా ఎమ్మెల్యే అయిన కందా, కాంగ్రెస్ భూపిందర్ సింగ్ హుడా నేతృత్వంలోని ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి హోదాలో ఉన్నారు. అయితే తన సూసైడ్ నోట్‌లో కందాతో పాటు ఆయన దగ్గర పని చేసే ఉద్యోగి అరుణ్ చందా తనను వేధించారంటూ గీతిక పేర్కొంది. దీంతో భారత్ నగర్ పోలీసు స్టేషన్‌లో గోపాల్‌తో పాటు అరుణ్‌పైన్ 'ఆత్మహత్యకు ఉసిగొల్పారనే' నేరం కింద అభియోగాలు నమోదు అయ్యాయి. అంతేకాకుండా అత్యాచారం, అసహజ శృంగారం సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆ తర్వాత ఈ రెండు సెక్షన్‌లను కొట్టేసింది. ఆ సమయంలో కేసు నేపథ్యంలో కందా తన పదవికి రాజీమానా చేసి, పోలీసులకు లొంగిపోవాల్సి వచ్చింది. అంతకుముందు అరుణ్ చందాను పోలీసులు గాలించి మరీ అరెస్టు చేశారు. అదే యేడాది ఛార్జిషీట్ దాఖలు చేశారు. అయితే ఇన్నేళ్లుగడచినా అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ వాళ్లు విఫలమయ్యారంటూ స్పెషల్ జడ్జి వికాస్ ధూల్ గోపాల్‌ను, అరుణ్‌ను నిర్దోషులుగా ప్రకటిస్తూ మంగళవారం సంచలన తీర్పు వెల్లడించారు.

## ప్రాణాంతక 'మెర్స్' కలకలం: అబుదాబీలో ఒక కేసు నమోదు



**జెనీవా, జులై 25:** కొవిడ్-19 మహమ్మారి నుంచి ప్రపంచ దేశాలు కోలుకుం టున్నప్పటికీ, పలుదేశాల్లో మాత్రం ఈ తరహా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఈక్రమంలో కరోనా వైరస్ కుటుంబానికి చెందిన ప్రాణాంతక మెర్స్-కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) మళ్లీ కలకలం రేపింది. అబుదాబీలో ఓ28 యేళ్ల యువకుడిలో ఈ వైరస్ వెలుగు చూసింది. దీన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా నిర్ధారించింది. అయితే అతడు సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి పరీక్షించగా, ఎవ్వరిలోనూ వైరస్ గుర్తించలేదని తెలిపింది. యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్‌లోని అల్‌ఐన్ నగరానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. అనం తరం పిసిఆర్ పరీక్షలు జరపగా మెర్స్-కోవ్‌గా నిర్ధారణ అయింది. అయితే అతడితోపాటు సన్నిహితంగా మెలిగిన 108 మందిని పరీక్షించగా, ఎవ్వరిలోనూ వైరస్‌జాడలు కనిపించలేదని ప్రపంచఆరోగ్య సంస్థ వెల్లడించింది. దీంతో ఒంటెలవంటి జంతువుల నుంచే ఇది సోకి ఉండవచ్చని అను మానించారు.అయితే ఇన్‌ఫెక్షన్ బారినపడిన ఓ వ్యక్తి ఒంటెలతో సమీపంగా మెలిగిన దాఖలాలులేవని సమాచారం.మరోవైపు ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితిపైనా డబ్ల్యూహెచ్ఒ,యుఎఇ ఆరోగ్యశాఖనుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు.

# మణిపూర్‌లో మరో ఘోరం : మహిళపై బిఎస్ఎఫ్ జవాన్ లైంగిక దాడి

**ఇంఫాల్, జులై 25:** మణిపూర్ అల్లర్లలో రోజుకో అఘాయిత్యం వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేస్తుండగా తాజాగా బిఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడటం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. మణిపూర్‌లోని ఓ కిరాణా దుకాణంలో మహిళపై జవాన్ లైంగిక దాడికి పాల్పడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు అతడిపై చర్యలకు ఉపక్రమించారు. జవాన్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి అంతర్గత దర్యాప్తు ప్రారంభించినట్లు బిఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన జులై 20న జరిగినట్లు సమాచారం. మరోవైపు ఈ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వారిని గుర్తించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. ఐపి అడ్రస్ ఆధారంగా ఈ వీడియోను ఎక్కడి నుంచి పోస్టు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు నిందితుడిని తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మే 4న ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు సహా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం నేరస్తులపై కేంద్రం సరైన చర్యలు తీసుకోకపోతే తామే రంగంలోకి దిగాల్సి వస్తుందంటూ తీవ్రంగా హెచ్చరించింది. నేరస్తుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని మోడీ చెప్పారు. ఈ తరహా ఘటనపై భారీ స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నా, బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉన్న ఓ జవాన్ ఇలా ప్రవర్తించడం సరికాదం టూ సామా జిక మాధ్యమాల్లో విమర్శలు చెలరేగుతున్నాయి.





## బిజెపి ఎంపీలు సహా 100 మంది ప్రయాణికులను వదిలేసిన పైలట్

**రాజ్‌కోట్, జులై 25:** దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియా మరోసారి వార్తల్లో నిలిచింది. విమానం టేకాఫ్ చేసేందుకు పైలట్ నిరాకరించడంతో వంద మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమనాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానంలో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ సమయంలో ప్రయాణికుల్లో ముగ్గురు బిజెపి ఎంపిలు కూడా ఉండడం విశేషం. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాత్రి 8.30 గంటల సమయంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమానాశ్రయం నుంచి ఎయిరిండియా విమానం ఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. అయితే విమానం టేకాఫ్ చేసేందుకు పైలట్ నిరాకరించారు. డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనలప్రకారం, తన పనిగంటలకు మించి పనిచేయడంతో విమానాన్ని టేకాఫ్ చేసేందుకు పైలట్ ససేమిరా అన్నారు. దాంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆ వందమంది ప్రయాణికుల్లో రాజ్‌కోట్ ఎంపి మోహన్ కుందరియా, జామ్‌నగర్ ఎంపీ పూనమ్ మాదమ్, రాజ్యసభ ఎంపీ కేసరీదేవ్ సిన్హ్‌ఝాలా కూడా ఉన్నారు.దాంతో విమానాశ్రయంలో తీవ్ర గందరగోళవాతావరణంనెలకొంది. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో ఎయిరిండియా వివరణఇచ్చింది.ఆపరేషనల్ కారణాల వల్ల విమానం ఆలస్యమైందని తెలిపింది.

## దేశంలో కరోనా తాజా కేసులు- 21

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 21 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,968మంది కోలుకోగా 1449 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,080కి చేరగా,80,21,456మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,087కి చేరింది.అందులో 68,34,127 మంది కోలుకున్నారు.71,945మంది మరణించారు.

## 20యేళ్లలో తొలిసారి..మహిళను ఉరితీయనున్న సింగపూర్



**సింగపూర్, జులై 25:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో మరణ శిక్ష పడిన ఇద్దరు దోషులను సింగపూర్ ఈ వారం ఉరితీయనుంది. ఇందులో ఓ మహిళ కూడా ఉంది. కాగా సింగపూర్‌లో ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం గత 20 యేళ్లలో ఇది తొలిసారి కావడం విశేషం. 50గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో దోషిగా తేలిన 56యేళ్ల వ్యక్తిని ఈ బుధవారం జులై 26 చాంగీ జైలులో ఉరితీయనున్నట్లు స్థానిక హక్కుల సంస్థ ట్రాన్స్‌ఫర్మేటివ్ జస్టిస్ కలెక్టివ్ (టిజెసి) వెల్లడించింది. ఇక వచ్చే శుక్రవారం అంటే జులై 28న 45 యేళ్ల మహిళ సారిదేవి దామనికి కూడా ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఉరిశిక్ష అమలు తేదీలపై ఇప్పటికే వారి కుటుంబాలకు నోటీసులు పంపించారని టిజెసి పేర్కొంది. ఈ ఉరిశిక్ష అమలైతే దాదాపు గత 20 యేళ్లలో సింగపూర్‌లో ఓ మహిళను ఉరితీయడం ఇదే తొలిసారి కానుంది. గతంలో డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో దోషిగా తేలిన 36యేళ్ల మహిళ యెన్ మే వుయెన్‌కు 2004లో ఉరిశిక్ష అమలు చేశారని టిజెపి కార్యకర్త కోకిల అన్నామలై తెలిపారు. అయితే ఈ ఇద్దరి ఉరిశిక్ష అమలును నిలిపివే యాలని హక్కుల సంఘాలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి. సింగపూర్‌లో హత్యలు, కిడ్నాప్‌ల వంటి తీవ్రమైన నేరాలకు మరణశిక్షలు విధిస్తారు. ఇక మాదకద్ర వ్యాల అక్రమ రవాణాను నిరోధించేందుకు కూడా అత్యంత కఠినచట్టాలను అమలు చేస్తున్నారు. 500గ్రాముల కంటే ఎక్కువ గంజాయి, 15 గ్రాముల కంటే ఎక్కువ హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసుల్లో దోషులకు మరణశిక్ష తప్పదు. కరోనామహమ్మారి నేపథ్యంలో రెండేళ్ల పాటు మరణ శిక్షల అమలును నిలిపివేసిన సింగపూర్,ఈ మధ్య మళ్లీ శిక్షల అమలు చేపట్టింది. అలా ఇప్పటివరకు 13 మందిని ఉరితీసింది. ఆ మధ్య ఇద్దరు భారత సంతతి వ్యక్తులకు కూడా మరణశిక్ష అమలు చేసిన విషయం విదితమే.



## తిరుమలను వీడని ముసురువాన పెరుగుతున్న చలి

**తిరుమల,జులై 25 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపడీనం ప్రభావంతో తిరుపతి జిల్లా అంతటా చిరుజల్లులతో కూడిన వాన ఏకధాటిగా పడుతోంది. సోమవారం రాత్రినుంచి మొదలైన వాన మంగళవారం రాత్రి కూడా కురుస్తూనే ఉంది, చిరుజల్లులతో ముసారు పట్టుకుంది. కలియుగవైకుంఠం తిరుమలకొండపైకూడా ఉదయంనుంచి భక్తులు తిరుమలలో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఆలయంలోపలకు చేరుకునేందుకు సామాన్యభక్తులు, విఐపి భక్తులు, అన్ని దర్శనాల భక్తులు తడుస్తూనే వెళుతున్నారు. దర్శనానంతరంఆలయం వెలుపల భక్తులు మళ్ళీ లడ్డూప్రసాదం అందుకునేందుకు, అన్నప్రసాదాలకు చిరుజల్లులతో తడూస్తూనే ఉన్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు తోడు వాతావరణంలో మార్పురావడంతో కలియుగవైకుంఠం తిరుమలలో చలితీవ్రత పెరిగింది. ఇటీవల వర్షాలు కురుస్తుండంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. రెండురోజులుగా విడవకుండా మోస్తరువాన కురుస్తుండటంతో తిరుమలలో చలితీవ్రత పెరిగింది. భక్తులు చాలా మంది ఉదయంనుంచి గదులనుంచి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడంకనిపిస్తోంది. ఇంకా సాయంత్రం 4గంటల తరువాత తిరుమలలో వాతావరణం పూర్తిగామారిపోయిపొగమంచుతో కమ్మేస్తోంది. భక్తులు,వాహనాలు దగ్గరకు వస్తేగానీ కనిపించని పరిస్థితిఉంది.సాయంత్రం సహస్రదీపాలంకరణ సేవను నిర్వ హించిన అర్చకులు మలయప్పస్వామి ఉత్సవర్లను ఘటోపాసనం క్రింద ఊరేగించారు.



రామచంద్రాపురం హాసన్‌బాద్‌లో పిల్లి రవీంద్రనాథ్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకుంటున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

## రాజ్యసభ సభ్యుడు బోస్ కుమారుని పరామర్శించిన ఆర్ఎస్

### వైఎస్సార్సీ ఎంపీ ఇంటికి టిడిపి నేతలు

**రామచంద్రాపురం,జులై 25, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుబాస్ చంద్రబోస్ పెద్ద కుమార్డు రవీంద్రనాథ్‌ను ఏపీ శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్,రామచంద్రాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం (ఆర్ఎస్) పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఎంపీ బోస్ కుమార్డు అనారోగ్యకారణాలతో ఇటీవల గుండెకు సంబందించిన శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు రామచంద్రాపురంలోని హాసన్‌బాద్‌లోని బోస్ స్వగృహంనకు వెళ్ళారు.రవీంద్రనాథ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కాసేపు ఎంపీ సుబాస్ చంద్రబోస్‌తో మాట్లాడారు. రామచంద్రాపురంలో ఇటీవల కాలంలో మంత్రి వేణుగోపాలకృష్ణ, రాజ్యసభ సభ్యులు పిల్లి సుబాస్ చంద్రబోస్‌ల మధ్య నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.సుబ్రహ్మణ్యం వెంట చింతపల్లి వీరభద్రరావు, ఎం.సూర్య నారాయణ, కడియాల రాఘవన్, వినోద్, జాస్తి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారు సిపిటి తప్పనిసరిగా పాస్ కావాలి

**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కారుణ్య (కాంపాసినేటివ్) నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారంతా కంప్యూటర్ ప్రొఫిషియెనీ్స టెస్టు(సీపీటీ)లో తప్పనిసరిగా పాస్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.2023,ఫిబ్రవరి24న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా సీపీటీ పాస్ కావాల్సిందేని సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.టైపిస్టు,లోయర్ డివిజన్ టైపిస్ట్,అప్పర్ డివిజన్ టైపిస్ట్, టైపిస్ట్ కం అసిస్టెంట్ పోస్టులకు ఇంగ్లీషు, తెలుగు టైప్ రైటింగ్ పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలన్న అర్హతను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఉద్యోగాలు పొందిన రెండేళ్ళలోగా ఉద్యగులు సీపీటీలో అర్హత సాధించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సీపీటీలో అర్హ్వత సాధించిన తరువాతే సర్వీసును రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులో ప్రభుత్వ పేర్కొంది.ఈ నిబంధన ఎప్పటినుంచో అమలవుతున్నా,ఇందుకు సంబంధించి తాజా ప్రభుత్వం మరొక ఉత్తర్వుజారీ చేసింది.నిజానికి ఉద్యోగ నియామకానికి ముందే ఈ పరీక్షను నిర్వహిస్తారు.సాధారణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారికి సీపీటీ కావాల్సి ఉంటుంది.పాలనా వ్యవహారాల్లో కంప్యూటర్ వినియోగం పెరిగిన తరువాత ప్రభుత్వం ఈ అంశాన్ని తప్పని సరిచేసింది.




మునేరు కాజ్‌వేను మూసివేస్తూ హెచ్చరిక పోస్టర్ ఏర్పాటుచేసిన పోలీసులు

## మునేటి కాజ్‌వేపై వాహనాల రాకపోకలు నిలిపివేత

**జగ్గయ్యపేట, జులై 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం లింగాల మునేటి కాజ్‌వేపై వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఈమేరకు మంగళవారం వత్సవాయి ఎస్ఐ అభిమన్యు ప్రమాద హెచ్చరికపోస్టర్‌ను మునేటి వద్ద ఏర్పాటుచేసి ప్రత్యేక పోలీస్ నిఘా అమలుచేశారు.భారీ వర్షాల కారణంగా తెలంగాణా నుండి ఆంధ్రాలోనికి ప్రవేశిస్తున్న మునేరు లింగాల వద్ద కాజ్‌వేపై ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో ఈమార్గాన్ని మూసివేస్తూ ట్రాఫిక్‌ను మరోమార్గంలోకి మళ్ళించారు. వత్సవాయి నుండి వేమవరం, పెనుగంచిప్రోలు, మక్కపేటల మీదుగా మాత్రమే జగ్గయ్యపేట ప్రాంతం వైపు ప్రయాణాలు చేయాలని సూచించారు. కాగా పెనుగంచిప్రోలు మండలంలో అమ్మవారి వారధి కూడా మునేటి ప్రవాహానికి మునిగిపోయే అవకాశాలుండటంతో పోలీసులు ప్రత్యేక పికెటింగ్ ఏర్పాటు చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

**బనగానపల్లె,జులై25,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా స్పష్టం చేశారు.మంగళవారం బనగానపల్లె పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్ నందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,డీఆర్వో పుల్లయ్య, నంద్యాల,డోన్ ఆర్డీవోలు,జెడ్పీటీసీ సభ్యులు,ఎంపిటిసి సభ్యులు,నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్లు,ఎంపిడివోలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల పై నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నాలుగు గంటలపాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ సమస్యల పరిష్కారం పై అధికారులకు దిశానిర్ధేశం చేసినట్లు ఆయన తెలిపారు.హౌసింగ్, పంచాయతీరాజ్,గ్రామ నీటి సరఫరా,జలవనరులు, ఆర్ అండ్‌బీ,ఇళ్లపట్టాలు,రెవెన్యూ,వ్యవసాయ,వ వ్యవసాయ అనుబంధ రంగ సంస్థలు,ఉపాధిహామీ,వైద్య ఆరోగ్యం, విద్య,స్త్రీ శిశు సంక్షేమం తదితర శాఖల పురోగతి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇళ్లపట్టాలు,హౌసింగ్ నిర్మాణాల పై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించిన అంశాలను నోట్ చేసుకుని నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు.గడప గడపకు మన ప్రభుత్వం కింద మాట ఇచ్చిన పనులన్నింటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జగనన్న సురక్షలో మ్యూటేషన్ దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కుటుంబ తగాదాలు, కోర్టు పెండింగ్‌లో ఉన్న కేసులను మినహాయించి మిగిలిన భూసమస్యలన్నింటిని రెవెన్యూ అధికారుల ప్రకారం క్లియర్ చేయాలన్నారు.వైఎస్సార్ జలయజ్ఞం కింద పూర్తయిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పట్టాలు అడుగుతున్నారని 15వేల పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. కొలిమిగుండ్ల మండలంలో 25టీఎంసీల నీటి నిల్వకు మల్టీపర్పస్ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సీజన్‌లో అవుకు,అలగనూరు రిజర్వాయర్లలో పూర్తిస్థాయిలో నీటిని నింపి సాగు,తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.చాలా గ్రామాల్లో పందుల బెడద ఉందని వాటి తరలింపుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ భూసమస్యలన్ని రెవెన్యూ రికార్డుల మేరకు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు.ఎస్సార్బీసీ పరిధిలోని బోగస్ పట్టాలు మంజూరు చేసిన వారి పై పోలీసులు,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించిన మేరకు మైనింగ్ ప్రాంతాల్లో మృతదేహాల పూడ్చివేతకు అవసరమైన మట్టి తరలింపుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.జలజీవన్ మిషన్ కింద మంజూరు చేసిన 79 పనుల్లో 18 పనులు పూర్తయ్యాయని మిగిలినవన్నీ వేగంగా పూర్తి చేసేందుకు చర యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

బనగా నపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించిన పనులను గురించి సుదీర్ఘంగా చర్చించి చాలా సమస్యలకు పరిష్కారం తీసుకువచ్చామన్నారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన సచివాలయాలు,ఆర్‌బీకేలు,హెల్త్ క్లినిక్ తదితర వాటిని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆయన సూచించారు.గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు కోరిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు.అసైన్డ్ భూములు,ఇళ్లపట్టాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.ఆర్‌అండ్‌బీ రోడ్లు,పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,బనగానపల్లె ఎంపిపి మానసవీణ,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,గుండం నాగేశ్వరరెడ్డి,ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్‌రెడ్డి,కాపులపల్లె రామకృష్ణారెడ్డి,జిల్లెల్ల శివరామిరెడ్డి,జిల్లెల్ల శివశంకర్‌రెడ్డి,అల్లె సురేష్ కుమార్‌రెడ్డి,మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,పేరుసోముల బాబు,బిజనవేముల ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం

## కళ్యాణదుర్గం మండలంలో వెంకటాంపల్లి, కుందర్పి మండలంలోని బండమీదపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఆహారశుద్ధి ప్రాజెక్టులు, ఒక్కో ప్రాసెసింగ్ సెంటర్‌కు రూ.5.50 కోట్లు: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జులై 25 ప్రభాతవార్త:** తాడేపల్లి క్యాంపు కార్యాలయంనుండి మంగళవారం 1,719 కోట్లతో తలపెట్టిన 11 ఆహార శుద్ధి ప్రాజెక్టులకు వర్చువల్‌లో శంకుస్థాపన ప్రారంభోత్సవాలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎఎఫ్ ఏకాలజి సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఫిషరీస్ డిడి శాంతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌చార్జ్ పీటర్ సైమన్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, ఎపిఒ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడారు. జిల్లాలో కళ్యాణదుర్గం మండలంలోని వెంకటాంపల్లి, మారుమూల మండలమైన కుందర్పి మండలంలోని బండమీదపల్లి గ్రామాల పరిధిలో ఆహారశుద్ధి ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపనను సిఎం చేయడం జరిగిందని తెలిపారు. టమోటా సాగు చేసే రైతులు, ఇతర కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసే రైతులు దాదాపు 60 వేల మంది దీనిద్వారా లబ్ధి పొందనున్నారని తెలిపారు. ఆర్డీటి ఎలాలజీ సెంటర్ ఆధ్వర్యంలో 2 ఎపి ఒలు ఏర్పాటు చేసుకుని ప్రాసెసింగ్ సెంటర్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఎకాలజీ సెంటర్ వారు ఎంతో ప్రోత్సహిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రతి ఏడాది 13 లక్షల 25 మెట్రిక్ టన్నుల టమోటా ఉత్పత్తి అవ్వడం జరుగుతోందని తెలిపారు. సరిహద్దు ప్రాంతాలకు గతంలో ఇంత ప్రోత్సాహం ఎప్పుడూ లేదని, ఏపి ఫుడ్స్ ప్రాసెసింగ్ సొసైటీ జిల్లాలో ఏర్పాటు చేసే ఒక్కో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ కోసం 5.50 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు అంత సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌ల ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆర్డీటి ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడారు. మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 2 ప్రైమరీ ప్రాసెసింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఎక్కువ ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి 4వతేదీన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని పిలిపించి రాయలసీమ ఎఫ్ఇఒ సమ్మేళనం ఇక్కడ నిర్వహించడం జరిగిందని, ఆ సమ్మేళనంలో ఆర్‌బికెలు, ఎఫ్ఇఒలు ఏ విధంగా అనుసంధానం చేయాలనే విషయంపై చర్చ చేసి కొన్ని సిఫార్సులు ఇవ్వడం జరిగిందని, దానిని మీరు పరిగణంలోకి తీసుకోవాలని, రాష్ట్రంలో ఆర్‌బికెలల సామర్థ్యాన్ని ఇంకా పెంచవచ్చని, ఎఫ్ఇఒల సామర్థ్యాన్ని కూడా పెంచి రైతులకు ఇంకా ఎక్కువ సేవ చేసేందుకు అవకాశం వుంటుందని కోరారు. ఆర్‌బికెల నుండి ఎఫ్ఒలకు సహకారం అందిస్తే బాగుంటుందని ఆర్‌బికెలకు ఎఫ్ఇఒలను అనుసంధానం చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కుందుర్పి మండల కేంద్రానికి చెందిన ఎఫ్ఒ అధ్యక్షురాలు కుందిర్పమ్మ మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ మేము రైతు ఉత్పిత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకున్నామని సంఘంలో 3 వేల మంది వాటాదారులు వున్నామని తెలిపారు. ఒక్కొక్క వాటాదారుడు వెయ్యి రూపాయలకు పైగా చొప్పున మొత్తం 7.24 లక్షలను వాటాలుగా వేసుకున్నామని, నాబార్డ్ ద్వారా మా సంఘానికి 5 లక్షల గ్రాంట్ ఇచ్చిందని, దాని ద్వారా వ్యాపారాలు చేసి 22 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా అవసరమైన అన్ని పొందుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్నామని పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రైతులకు, ప్రజలకు మీ వల్ల బంగారు భవిష్యత్తు వచ్చిందన్నారు. మీ వెనుక తామంతా అండగా వుంటామని, మరిన్ని అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేయాలన్నారు. ఎంతో మంది రైతులు టమోటా పండిస్తున్నారని ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు మంజూరు చేయడం వల్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద కళ్యాణదుర్గం మండలంలోని వెంకటాంపల్లి, కుందర్పి మండలంలోని బండమీదపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లకు సంబంధించి భూమి పూజ శిలాఫకాలను జిల్లా కలెక్టర్, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎంపిపి మారతమ్మ, జెడ్‌పిటిసి బొమ్మన్న, సర్పంచు చంద్ర నాయక్, కుందుర్పి జెడ్‌పిటిసి రాధాస్వామి, తదితరులు పాల్గొన్నారు.



విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఇతరశాఖల అధికారులు

# లోకేష్ పాదయాత్రకు వాడవాడలా ఘనస్వాగతం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం సంతనూతలపాడు మండలంలో చేపట్టిన పాదయాత్రకు వాడవాడలా ప్రజలు టీడీపీ నేతలు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీఎన్ విజయ్‌కుమార్‌ను పూలతో స్వాగతించి గజమాలతో సత్కరించారు. మంగళవారం సంతనూతలపాడు పెద్దచెరువు సమీపంలో గల పొగాకు కంపెనీల వద్ద ఉన్న విడిది గృహం నుండి లోకేష్ తన పాదయాత్రను ప్రారంభించారు. లోకేష్ తన పాదయాత్రను సంతనూతలపాడు, ఎండ్లూరు, రెడ్డిపాలెం, పేర్నమిట్ట, పీర్ల మాన్యం వరకు మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా మైనంపాడు డొంక వద్ద టీడీపీ నాయకులు ఆళ్ళ ఆంజనేయులు, సంనతూతలపాడు బస్టాండ్ సెంటర్ వద్ద మాజీ సర్పంచ్ అంకారావు, ఎండ్లూరు డొంక వద్ద టీడీపీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, సుబ్బారావుల ఆధ్వర్యంలో నారా లోకేష్, బీఎన్ విజయ్‌కుమార్‌లను గజమాలతో సత్కరించారు. సంతనూతలపాడులో మాజీ మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా మోటారు సైకిల్ మెకానిక్‌తో ప్రత్యేకంగా 15 నిమిషాల పాటు సమీ నిర్వహించారు. వారి సమస్యలపై నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. తమకు సబ్సిడీ కార్డులు, ఐడీ కార్డులు ఇవ్వాలని అన్నారు. 50సంవత్సరాల తదుపరి తమకు పింఛన్లు ఇవ్వాలని, అదే విధంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభ్యున్నతికి పాలుపడాలని, మాజీ మంత్రి యువగళం నేత నారా లోకేష్‌కు వివరించారు. తదుపరి మోటారు సైకిల్ మెకానిక్‌లతో నారా లోకేష్ టీ తాడారు. మోటారు సైకిల్ మెకానిక్‌ల సమస్యలను టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకువచ్చి అధికారంరలోకి వచ్చిన తరువాత తగు మేరకు సమస్యలు పరిష్కరిస్తామని నారా లోకేష్ వారికి హామీ ఇచ్చారు. సంతనూతలపాడు పెద్దచెరువు వద్దగల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నారా లోకేష్ చిత్రపటం వద్ద మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కే.ప్రసాద్ తదితరులు సంతనూతలపాడులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా టీడీపీ పాలనలో సీపీడబ్ల్యూడీ స్కీమ్ కింద రూ.5.70కోట్లను మంజూరు చేశారని మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరావు నారా లోకేష్‌కు వివరించారు. మండలంలోని కామేపల్లివారిపల్లి, ఎండ్లూరు, సంతనూతలపాడు, గుడిపాడు గ్రామాల్లో ట్యాంకులను ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంతనూతలపాడు హైస్కూల్, రెవెన్యూ కార్యాలయం వెనుక వైపున రెండు ట్యాంకులను 50శాతం మేరకు నిర్మాణం చేపట్టారన్నారు. అయితే వైసీపీ పాలనలో నిధులు విడుదల కాక సదరు కరెంటు డ్రాక్టర్ అసంతపూర్తిగా పనులు నిలిపివేశారని అన్నారు. దీని సురక్షిత మంచినీరు లభించే అవకాశం కలదన్నారు. ప్రస్తుతం సురక్ష మంచినీరు అందక ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే సంతనూతలపాడులో సీపీడబ్ల్యూడీ స్కీమ్‌ను పునరుద్దరించాలని నారా లోకేష్‌ను కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయిందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నిలిచిపోయిన తాగునీటి స్క్రీమ్‌ను పునరుద్దరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. కాగా వర్షంలో సైతం లోకేష్ పాదయాత్రను తిలకించేందుకు ప్రజలు, మహిళలు, కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. పలు ప్రాంతాల్లో లోకేష్, విజయ్‌కుమార్‌లను స్వాగతించారు. సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో మాజీ సర్పంచ్ దంపతులు వెంకారావు ఆధ్వర్యంలో భారీగా గజమాలను జేసీబీ ద్వారా నారా లోకేష్ విజయ్‌కుమార్‌లకు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, బాపట్ల టీడీపీ ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ, సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు టీడీపీ మండలాల కన్వీనర్‌లు మద్దిన హరిబాబు, జి.రాఘవరావు, మండవ జయంతిబాబు, తేళ్ళ మనోజ్, చీమకుర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఆర్.అంకారావు, బాపట్ల నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి వెంకట సురేష్‌బాబు, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు మాధవిలత, టీడీపీ జిల్లా నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, ఎస్.రుద్రయ్య, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, ఈదర విష్ణు, చెరుకూరి శ్రీనివాసరావు, అబ్బూరి శ్రీనివాసరావు, నల్లూరి నారాయణరావు, శ్రీరామమూర్తి, బొడ్డు శంకర్, నారాయణస్వామిచౌదరి, మట్ట పోలిశెట్టి, ఎస్.ఉమా, కే.పద్మ, బొమ్మినేని సుబ్బారావు మీరయ్య, చుండూరి శ్రీనివాసరావు, కే.గోపి, నరసింహారావు, నల్లూరి గోపి తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి,సంక్షేమాలే ఉదయభాను ఉచ్ఛ్వాస నిశ్వాసాలు

## దమ్ముంటే టిడిపి నాయకులు అవినీతిపై ఆధారాలు చూపండి : వైఎస్సార్సీ నేతల ధ్వజం

**జగ్గయ్యపేట, జులై 25, ప్రభాతవార్త :** కోట్లాది రూపాయల నిధులు రప్పించి జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ చరిత్ర లిఃస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభానుపై నిరాధార ఆరోపణలుచేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు దమ్ముంటే నిజాయితీగా తగిన ఆధారాలతో ముందుకు రావాలంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్‌చేశారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నిరాధార ఆరోపణలు చేశారంటూ వైఎస్ఆర్‌సిపినేతలు ఖండించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధి పనుల నిర్వహణలో చరిత్ర సృష్టించిన ఉదయభానుకే తిరిగి నియోజకవర్గ ప్రజలు పట్టం కడతారన్నారు. గంజాయి వ్యాపా రాలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్న టిడిపి నాయకులు ఆధారాలు చూపించే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. ఉదయభానుకు ప్రజల నుండివస్తున్న ఆదరణను చూసి సహించలేక అసత్య ఆరోపణలతో రాజకీయ లబ్ధిపొందాలని ప్రయత్నించటం సిగ్గుచేటన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు వస్తుందోరాదో అనే మీమాంసలోవున్న రాజగోపాల్ ముందుగా తన పరిస్థితిని తాను తెలుసుకోవాలన్నారు. ఏపార్టీ అధికారంలోవున్నా గంజాయి నడుస్తూనే ఉన్నదని దానికి సంబంధించిన అధికారులు దాడులుచేస్తూ నిందితులను అరెస్ట్ చేస్తున్నారన్నారు. ఇప్పటికే పట్టణంలో పలుచోట్ల గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు వస్తున్న సమాచారాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి అరికట్టాలని విప్ ఉదయభాను పోలీసులకు ఆదేశాలిచ్చారన్నారు. యువతను పెడత్రోవ పట్టిస్తూ బీరు, బిర్యానీలతో పెడత్రోవ పట్టిస్తున్నది శ్రీరాం సోదరులేనని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తిరుగులేని మెజార్టీతో ఉదయభాను గెలిచి తీరుతారన్నారు. ఫోటోగ్రాఫర్ గోపి విషయంలో ఉదయభాను జరిగిన నేరాన్ని సమర్థించలేదని, చట్టప్రకారం వ్యవహరించాలనే ఆదర్శవంతంగా స్పందించారని పేర్కొన్నారు. కాగా సమావేశంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పి రోశయ్య, కొలగాని రాము, ఏ బాజీ, ఏ భవానీప్రసాదు, కాశీ కిషోర్, లాహోరి బద్దునాయక్, షేక్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు

# ఓటర్ల జాబితా సవరణలో మొదలు కాని రివిజన్

## రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు లేఖ



**అమరావతి, జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల జాబితా సవరణ 4వ రోజు కూడ కొందరు జిల్లా అధికారులు ఆసక్తి చూపటం లేదని ఎమ్మెల్సీ అశోక్ పేర్కొన్నారు. అనేక నియోజకవర్గాల్లో ఇంకా రివిజన్‌మొదలుకాలేదని అన్నారు.. ఈ విధంగాజరిగితే ఎన్నికల సంఘం చెప్పిన రివిజన్ కార్యక్రమం సక్రమంగా సాగదనే ఆందోళన నెలకొందన్నారు. కొన్ని చోట్ల బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కూడా ఇవ్వలేదన్నారు. ఆయా వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపూర్ జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అశోక్ బాబు లేఖలో పేర్కొన్నారు.

# మంత్రి కెటిఆర్ మానిప్యులేటర్

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఈజీ ఆఫ్ డూయింగ్ మ్యానిపులేటర్ రాష్ట్ర ఐటి, మునిసిపల్ శాఖ మంత్రి కెటిఆర్ అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. టిఎస్ ఐపాస్ కింద ప్రభుత్వం తప్పుడు సమాచారం అందిస్తున్నదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఇటీవల వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో కల్పించబడని ఉద్యోగాలను కల్పించినట్లు, లేని ఉద్యోగాలను ఉన్నట్లు చూపినట్లు చూపడం రివాజుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రామారావు మరో డ్రామకు తెరతీశారని ప్రజలు అర్థంచేసుకోవాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఆర్టీఐ చట్టం ప్రకారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పద్మనాభరెడ్డి సేకరించిన సమాచారం జతచేస్తూ రేవంత్ ఈ వాఖ్యలు చేశారు.

# ఢిల్లీ ప్రదర్శనలో చార్మినార్ పెయింట్స్ అండ్ బ్రషెస్ గ్రూప్‌నకు అవార్డు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో పెయింట్స్ అండ్ బ్రషెస్ ఎగ్జిబీషన్‌లో చార్మినార్ పెయింట్స్ అండ్ బ్రషెస్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అవార్డు గెలుచుకుంది. చార్మినార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ ఎగ్జిబిషన్‌లో స్టాల్ ఏర్పాటు చేయగా పలువురు సందర్శకులను అది




ఆకర్షించింది. మేకింగ్ ఇండియా కింద భారత దేశం అంతటా చార్మినార్ గ్రూప్ పెయింట్ బ్రష్, హార్డ్‌వేర్, బ్రష్ ఫిలమెంట్, హార్డ్‌వేర్, బ్రష్‌ఫిలమెంట్ పెయింట్ రోలర్, ఫోజెన్‌ఫుడ్స్, పౌల్ట్రీఎగ్ ఉత్పత్తులను చేస్తున్నది.ఇపుడు చార్మినార్ కంపెనీ షర్మోట్టి బ్రాండ్ పేరుతో పెయింట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. 60రోజుల్లోనే షర్మోట్టి భారతదేశం అంతటా మార్కెట్ పై పట్టు సాధించింది.

# ఆగస్టు 13న సరూర్‌నగర్‌లో 'యాదవుల యుద్ధభేరి సభ'

## యాదవ విద్యావంతుల వేదిక

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జనామా దామాషా ప్రకారం అన్ని పార్టీలు రాజకీయ ప్రాతినిథ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న సరూర్‌నగర్ స్టేడియంలో యాదవులు యుద్ధభేరి సభను నిర్వహిస్తున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం



యుద్ధబేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న వెంకట్‌యాదవ్, జానయ్యయాదవ్, మురళీయాదవ్, కరాటే కళ్యాణి తదితరులు

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యుద్ధబేరి పోస్టర్‌ను ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ వట్టె జానయ్య యాదవ్, నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ నల్లగొర్ల మురళీయాదవ్, గొర్లకాపరుల సంఘం నాయకులు పాడబోయిన శ్రీహరియాదవ్,నటి కరాటే కళ్యాణితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు 18శాతం ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయని కానీ జనాభాకు అనుగుణంగా ప్రాతినిథ్యం దక్కడం లేదన్నారు. యాదవుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. అలాగే బిసిలలలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యాదవులు, ఉపకులాలకు 22ఎమ్మెల్యే, 7ఎమ్మెల్సీ, 5 ఎంపిస్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ఈ యుద్ధభేరి సభకు రాష్ట్రంలోని యాదవులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు సాధం బాలరాజు యాదవ్, ఎం.లలితయాదవ్, బిక్షపతి యాదవ్, అచ్యుత యాదవ్, గౌతమ్ యాదవ్, సైదులు యాదవ్, చక్రధర్ యాదవ్, డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లోని సిఆర్‌టి పోస్టులను

# ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలి

## రాష్ట్ర గిరిజన సంఘం డిమాండ్

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో నడుస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్(సీఆర్‌టీ) పోస్టులను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీలను భర్తీ చేసేందుకు అభ్యయర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నది. ఈ పోస్టుల్లో గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీరామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీల నియామకానికి గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కానీ జిల్లా అధికారులు అందకు విరుద్ధంగా నాగర్ కర్నూల్ జిల్లాతోపాటు చాలా జిల్లాల్లో నియామకాలు చేపడుతున్నారని వారు మండిపడ్డారు.

# 'వార్'రూమ్‌గా ఇందిరాభవన్!

## బిఆర్ఎస్‌ను ఢీకొట్టేందుకు పకడ్బందీ వ్యూహరచన

## ఇందిరాభవన్ అప్పగించాలని ఎపిసిసికి టిపిసిసి ప్రతిపాదన

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక దృష్టిని సారించింది. కర్నాటక ఫలితాలు అనుకూలంగా రావడంతో ఇక తెలంగాణాలో కూడా పాగా వేస్తే దక్షిణాది రాష్ట్రాలపై సాధించిన పట్టుతో కేంద్రంలో అధికారంకు చేరుకావాలనే తపన జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో కనపడుతున్నది. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు నల్లేరుపై నడుకలా తీర్చిదిద్దేందుకు ఇటీవల తెలంగాణ బిజెపిలో చోటుచేసుకున్న పరిణామాలు ఊతం ఇచ్చాయి. వైరిపక్షాలలో సంభవిస్తున్న పరిణామాలను జాగ్రతగా గమనిస్తూ అందుకు సంబంధించిన వ్యూహాలను సిద్ధం చేసేందుకు తెలంగాణ పిసిసి చర్యలు చేపట్టింది. అసెంబ్లీ ఎన్నికల వార్ రూమ్ ఏర్పాటు చేసి తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు 17 మంది సమన్వయకర్తలు నియమించాలని టిపిసిసి నిర్ణయించింది. 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు 119 మంది ప్రధాన కార్యదర్శులను సమన్వయకర్తలుగా నియమించనున్నారు. ప్రతి పది బూతులకు ఒక ఫెసిలిటేటర్ ప్రతి బూతుకు ఒక బూత్‌స్థాయి ఏజెంట్ నియమించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇటీవల నిర్ణయం తీసుకొంది. అందులో భాగంగానే గాంధీభవన్ లోని ఇందిరాభవన్‌నే వార్' రూమ్‌గా వాడుకోవాలనే నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం ఇందిరాభవన్ ను ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపయోగించుకుంటున్నది.

అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు టిపిసిసికి ఇందిరాభవన్ అప్పగించాలని ఎపిపిసి అధ్యక్షుడు రుద్రరాజుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ప్రతిపాదన పెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం కర్నాటక ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచే మొదలైంది. బిజెపి అంతర్గత కుమ్ములాట రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో తెలంగాణలో ఇన్నాళ్ళు త్రిముఖ పోటీ ఉంటుందనే రాజకీయవాతావర్ణం ఒక్కసారిగా మారిపోయింది. బిజెపి నాయకత్వ స్వయంకృపారాధం వల్ల కాషాపార్టీ ప్రజాదరణ క్రమంగా తగ్గిపోతున్నదనే వాదనలు ప్రబలుతున్నాయి. ఇన్నాళ్ళు త్రిముఖ పోటీ వల్ల పాలక పార్టీకి సానుకూల వాతావర్ణం వుంటుందనే అనిశ్చితి రాజకీయవర్గాల్లో వుండేది.

బిజెపి బలహీనపడటంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం పొదుకుంటున్నది. తెలంగాణలో 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అనే రీతిలో నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సందడి చేస్తున్నారు. బిజెపి సెల్ఫ్‌గోల్‌తో తెలంగాణలో ద్విముఖ పోటీ వాతావర్ణం ఏర్పడినదని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు.

అధికార బిఆర్ఎస్ పార్టీ పాలనపరమైన అనుకూలతలు వుండటంతో సంక్షేమం,అభివృద్ధి వంటి అస్త్ర, శస్త్రాలు ప్రయోగిస్తూ ప్రజలను ప్రతిపక్షాల వైపు కన్నెత్తి చూడకుండా చేస్తున్నది. మరోవైపు ప్రతిపక్షాలు చేసే పొరపాట్లను తమకు అనుకూలంగా మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల వ్యూహంలో బిఆర్ఎస్ ఇప్పటికైతే తమదే పైచేయి అనే రీతిలో ధాంభికం ప్రదర్శిస్తున్నది. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు వెళ్ళేలా టిపిసిసి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వందరోజుల ప్రణాళిక తయారించి ఎన్నికల బరిలో దిగాలని టిపిసిసి సమావేశం నిర్ణయం తీసుకొంది. ఆ దిశగా చర్యలు వేగవంతం చేసే పనిలో తెలంగాణ కాంగ్రెస్ పూనుకొంది. ఎన్నికలలో బలమైన అభ్యర్థులను పోటీకి నిలపడం,పార్టీ సంస్థాగతంగా బలంగా కనిపించడానికి నాయకుల మధ్య వైరుద్యాలను తగ్గించి ఐకమత్యత పెంచడం వంటి చర్యలకు ఉపక్రమిస్తున్నది. అయితే ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వాడుకుంటున్న ఇందిరా భవన్‌ను వార్ రూమ్ కింద ఉపయోగించుకోవాలని టిపిసిసి నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో ఆ భవనాన్ని అప్పగించాల్సిందిగా ఏపి కాంగ్రెస్ అధ్యక్షుడు రుద్రరాజును పిసిసి కోరినట్లు తెలిసింఇ. ఆ భవనాన్ని ఏఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీఖాన్ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ప్రీతమ్, ప్రధానకార్యదర్శి చరణ్ కౌసిక్ తదితరులు పరిశీలించి ఎన్నికల కోసం ఎలా ఉపయోగించుకోవచ్చునో అనే అంశంను చర్చించారు.

మూడు అంతస్తుల ఆభవనంలో ఇప్పటికే అపుడపుడు సమావేశాలు పెద్దపెద్ద మీడియా సమావేశాల కోసం తెలంగాణ పిసిసి వినియోగిస్తున్నది. ఇపుడు స్వాధీనం చేసుకొని మొదటి, రెండో అంతస్తులలో ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గాల కోసం ప్రత్యేక డెస్క్‌టాప్ ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన 88 అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పర్యవేక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయబోతున్నారు. మూడో అంతస్థులో ఎన్నికలకు సంబంధించి కొత్తగా నియమించుకునే వారికి కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు నేతృత్వంలో శిక్షణ ఇస్తారు. ఇక్కడ ఒకేసారి గరిష్ఠంగా మూడు వందల మందికి శిక్షణ ఇచ్చేలా మౌళిక వసతులుఏర్పాటు చేయబోతున్నారు.

# ఇంటర్ స్పాట్ డిఎ వెంటనే విడుదల చేయాలి

## విద్యా శాఖ కార్యదర్శికి టిపిటిఎల్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో పాల్గొన్న లెక్చరర్లకు డీఏను ఇవ్వడంతోపాటు.. సప్లిమెంటరీ స్పాట్ రెమ్యూనరేషన్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రవేటు టీచర్స్ లెక్చరర్స్ ఫోరమ్(టీపీటీఎల్ఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫోరమ్ నాయకులు మంగళవారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు వినతి పత్రం సమర్పించారు. మార్చ్, ఏప్రిల్‌లో జరిగిన స్పాట్ వాల్యూయేషన్ (మూల్యాంకనం)లో పాల్గొన్న లెక్చరర్స్‌కి ఇప్పటి వరకు ఇవ్వకుండా డీఏను ఆపారు. 2 నెలలు గడిచినా ఇవ్వకపోవడం అన్యాయమని ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమార్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, టీపీటీఎల్ఎఫ్ నాయకులు కె విజయ్, పి విజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. మూల్యాంకనం ముగిసి 2 నెలలు ముగిసినా ఇప్పటి వరకు డీఏ ఇవ్వలేదన్నారు. డీఐఈవోలను డీఏ గురించి అడిగితే తమ దగ్గర డబ్బులు లేవని చెబుతున్నారని అన్నారు. చాలీ చాలని జీతాలతో గడుపుతున్న ప్రైవేటు లెక్చరర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే డీఏను విడుదల చేయాలని వారు విద్యాశాఖ కార్యదర్శిని కోరారు. స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి వెరిఫై చేస్తానని చెప్పారని నాయకులు తెలిపారు.

# కలబ్‌గూర్ శివారులో ఆడశిశువు లభ్యం

## ఆస్పత్రికి తరలింపు.. కొనసాగుతున్న చికిత్స

**సంగారెడ్డి టౌన్, జులై 25, ప్రభాతవార్త:** ఆడబిడ్డ పుట్టిందనో, అక్రమ సంతానమనో తెలియదు కాని ఆ కసాయి తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన శిశువును



ఆసుపత్రిలో శిశువుకు చికిత్స అందిస్తున్న దృశ్యం

గ్రామ శివారులో వదిలేసిన ఘటన మండలంలోని కలబ్‌గూర్ గ్రామ శివారులో మంగళవారం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మంజుల పండరీనాథ్ ఆడ శిశువును సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ శిశువును పరిశీలించి స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్‌లో చికిత్సను అందించారు. ప్రస్తుతం ఆ శిశువు ఆరోగ్యంగా సురక్షితంగా ఉన్నట్లు డాక్టర్ ధ్రువీకరించారు.

# మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

## పిల్లలను ఇబ్బంది పెట్టారని ఆరోపణలు

**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** ఐటి, మునిసిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడకల్లో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలో చినపిల్లలను ఇబ్బంది పెట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని మానవహక్కుల కమిషన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆయన మానవహక్కుల కమీషన్ ఆఫీసుకు వెళ్ళి స్థానిక ఎమ్మెల్యే సర్పంచ్‌లు 15రోజులుగా పిల్లలను కెటిఆర్ అనే పదం వచ్చేలా కింద కూర్చో బెట్టారని ఆయన ఆరోపించారు. పాఠశాలలో బడుగుబలహీన వర్గాల పిల్లలు చదువుతుంటారని వారిని అలా ఇబ్బంది పెట్టవచ్చా అని ఆయన ప్రశ్నించారు. నేషనల్ చిల్డ్రన్స్ కమీషన్ కు కూడా లేఖలు రాస్తామని తెలిపారు. మొక్కలు చనిపోతున్నాయని చర్యలు తీసుకొనే కలెక్టర్లు చిన్న పిల్లలను ఇబ్బంది పెడితే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్,జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్, విజయారెడ్డి, రోహిన్‌రెడ్డి, సంధ్యారెడ్డి, అయోధ్యరెడ్డి, లింగం యాదవ్ ,వచన్‌కుమార్ శ్రీకాంత్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం

# ఎంత అప్పు తెచ్చారు.. ఎప్పుడు తీర్చారు?

● శ్వేతపత్రం విడుదల చేయాలి : ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్ యాదాద్రి-భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటూ కాళేశ్వరం అప్పులు ఎప్పుడో తీరిపోయాయి అని చెప్పిన సిఎం కెసిఆర్ అసలు ఎన్ని కోట్ల అప్పు తెచ్చారు..ఎప్పుడు అప్పు తీర్చారో చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.86 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఆర్థిక మంత్రి అసెంబ్లీ సాక్షిగా రూ.80 వేల కోట్లు అప్పు తీసుకొచ్చినట్లు తెలిపాడని పేర్కొన్నారు. అప్పు ఎప్పుడు తీర్చరో ఏ విధంగా తీర్చరో చెప్పాలన్నారు. దేశ ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ఎంపిలు అడిగిన ప్రశ్నకు తెలంగాణ రాష్ట్రం రూ. 3 లక్షల 68 వేల కోట్ల అప్పుల్లో ఉందని సమాధానం చెప్పినట్లు గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. వనమ వెంకటేశ్వరరావు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చాలా సంతోషంగా ఉందన్నారు. క్యాబినేట్‌లో ఓ మంత్రిపై కూడా ఇలాగే ఉందని ఉమ్మడి కరీంనగర్‌లో ఓ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎంపితో సీఎం కెసిఆర్ రాజీనామా చేయించాలన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని డిస్ క్వాలిఫైడ్ కేసులల్లో సుప్రీం కోర్టు గైడ్ లెన్స్ ప్రకారం 6 నెలల్లో తీర్పు వెల్లడించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు న్యాయస్థానంపై మంచి అభిప్రాయం ఉందని ఇప్పటి వరకు అఫిడవిట్ విషయంలో కేసులు ఎదుర్కొంటున్న నాయకుల విషయం త్వరగా తేల్చాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,ఉడత మల్లేశం యాదవ్, అంబటిపల్లి బాలేష్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, సుభాష్‌రెడ్డి, రోశయ్య, విభీషణ్‌రెడ్డి, వేణుగోపాల్, రమేష్‌గౌడ్, సుగుణ, జ్యోతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# గెస్టు ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలి

## డిఐఇఓలకు ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాలు

**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసిన వారిని ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరానికి రెన్యూవల్ చేయాలని ఇంటర్ విద్య కమిష నర్ జిల్లా ఇంటర్ విద్యాధికారు(డీఐఈవో)లను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సర్క్యులర్‌ను ఇంటర్ విద్య కమిషనర్ మంగళవారం జారీ చేశారు. ఈ నెల 21న హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గత ఏడాది పనిచేసిన గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేయాలని సూచించారు.

గత ఏడాది పనిచేసిన వారు లేకుంటే.. ఈ ఏడాది కొత్తగా తీసుకునే వారిని మాత్రం నోటిఫికేషన్ మేరకు భర్తీ చేయాలని కమిషనర్ సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. అయితే కోర్టు తీర్పు మేరకు తమను వెంటనే రెన్యూవల్ చేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఇంటర్ బోర్డు ముందు ధర్నా చేపట్టారు. ధర్నా చేసిన గెస్ట్ లెక్చరర్లను.. ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి ముషీరాబాదన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గెస్టు లెక్చరర్ల ధర్నాకు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు గత ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేశారు. ఈ ఏడాది వారినందరినీ రెన్యూవల్ చేయనున్నారు.

# ఇంజినీరింగ్ మొదటి విడతలో 52,541 మంది రిపోర్ట్

## రెండో విడతలో 30,125 సీట్లు

## రేపటి వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 అడ్మిషన్లలో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపుల్లో 52,541 మంది కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రెండో విడత కౌన్సెలింగ్‌కు 30,125 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. సీట్ల కోసం రేపటి(గురువారం) వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్న 82,666 సీట్లకు గానూ మొదటి విడతలో 70,665 సీట్లను కేటాయించారు. కేటాయించిన సీట్లలో మంగళవారం సాయంత్రం వరకు 52,541 మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. సెంకడ్ విడతకు సంబంధించి 30,125 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. కంప్యూటర్‌సైన్స్ మరియు ఐటీ విభాగంలో 55,876 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో మొదటి విడతలో 52,637 సీట్లను కేటాయించారు. కేటాయించిన సీట్లలో 39,867 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేయగా.. మరో 16,009 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ విభాగంలో 17,274 సీట్లు ఉండగా.. వాటిలో మొదటి విడతలో 13,595 సీట్లను కేటాయించారు. అందులో 9,746 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. వాటిలో 7528 సీట్లు రెండో విడతలో అందుబాటులో ఉన్నాయి. సివిల్ మరియు మెకానికల్‌లో 8261 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 3642 సీట్లను కేటాయించారు. మొదటి విడత కేటాయింపులో 2385 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. మరో 5876 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1255 సీట్లు అందుబాటులో ఉంటే.. వాటిలో 791 సీట్లను కేటాయించారు. కేటాయించిన వాటిలో 543 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేయగా రెండో విడతలో 712 సీట్లు అందుబాటులో ఉన్నట్టు కమిషనర్ మంగళవారం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.




మణిపూర్ మారణహోమానికి వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహిస్తున్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు. చిత్రంలో నారాయణ, అజీజ్‌పాషా, కూనంనేని, తమ్మినేని, నరసింహారావు

# మణిపూర్ అల్లర్ల వెనుక బిజెపి కుట్ర

## ప్రధాని నోరు మెదపకపోవడం దారుణం

## మత ఘర్షణలతో రాజకీయ లబ్ధికి యోచన

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 25, ప్రభాతవార్త:** మణిపూర్ అల్లర్ల ఘటన వెనుక కేంద్రంలోని బిజెపి కుట్ర దాగిఉందని సిపిఐ, సిపిఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు. మణిపూర్ రాష్ట్రం రావణకాష్టంగా కాలుతున్నప్పటికి ప్రధాని నరే ంద్రమోదీ నోరు విప్పకపోవడం అత్యంత దారుణమని, మణిపూర్ రాష్ట్రం భారతదేశంలో భాగం కాదా? అని నాయకులు ప్రశ్నించారు. కేంద్రం లోని బిజెపి పెద్దల ప్రోద్బలంతోనే మణిపూర్‌లోని బిజెపి సిఎం అల్లర్లను ప్రోత్సహిస్తున్నారని వారు అగ్రహం వ్యక్తం చేశారు. మత ఘర్షణలో రాజకీయ లబ్ధిపోందాలని చూస్తున్న బిజెపిని కేంద్రంలోనూ, మణిపూర్‌లోనూ గద్దె దింపాలని ఇందుకు ప్రజాస్వామ్య లౌకికవాద శక్తులన్ని ఏకమై ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. మహిళలపై దాడులకు పాల్పడటమే బేటి బచావో నినాదమా అని వారు ఎద్దేవా చేశారు. మణిపూర్‌లో అల్లర్లను అరికట్టాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని, మణిపూర్ సిఎం రాజీనామా చేయాలని, బిజెపికి హఠవో దేశ్‌కు బచావో అని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు మంగళవారం లిబర్టి చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలను చేబూని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ మాట్లాడుతూ మణిపూర్‌లోకి చైనా ద్వారా ఆయుధాలతో టెర్రరిస్టులు దేశంలోకి చొరబడుతున్నారని అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మణిపూర్‌లోని బిజెపి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, తక్షణమే టెర్రరిస్టులను అరెస్టు చేసి ఆయుధాలను స్వాదీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో వాతావరణ శాంతియుతంగా ఉండాలని, అల్లర్లను అదుపు చేయాలని నేటి వరకు ప్రధాని నరేంద్రమోదీ కోరుకోవడం లేదన్నారు. మణిపూర్‌లో భూగర్భ సంపదను కార్పోరేట్ శక్తులకు అంటగట్టాలని, 54 వేల ఎకరాల భూమిని అదానీకి ఇప్పటికే అప్పగించారని ఆయన ఆరోపించారు.

**అధికారం కోసమే బిజెపి కుట్ర : కూనంనేని**


అధికారాన్ని శాశ్వతంగా అట్టిబెట్టుకునేందుకు కేంద్రంలోని బిజెపి ఆనేక కుట్రలకు పాల్పడుతున్నదని రాష్ట్రాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టి మేజార్టి ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ధ్వజమెత్తారు. బిజెపి పాలిత రాష్ట్రాలలోనే అత్యధికంగా మతవిద్వేషాలు, మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. మణిపూర్ మహిళలపట్ల వ్యవహరించిన తీరు దారుణమన్నారు. అలాంటి వారు దేశద్రోహులకంటే ప్రమాదకరమన్నారు. మహిళలపై అత్యాచార ఘటనలలో 80 నుంచి 90 శాతం వరకు బిజెపికి చెందినవారే ఉన్నారని వారిపై కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**బిజెపి ఎదిగిన రాష్ట్రాల్లోనే మత ఘర్షణలు : తమ్మినేని**

దేశంలో మత ఘర్షణల ద్వారానే బిజెపి ఎదుగుతున్నదని, బిజెపి ఎదిగిన రాష్ట్రాల్లోనే మత ఘర్షణలు జరుగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. మణిపూర్ ఘర్షణలు రాజకీయ ఎత్తుగడలలో ఒక భాగమన్నారు. సమానత్వంపేరుతో సివిల్ కోడ్‌ప్రవేశపెట్టి, మేజార్టి, మైనార్టిల మధ్య చిచ్చుపెట్టాలని బిజెపి చూస్తున్నదని నిశితంగా విమర్శించారు. తద్వారా మేజార్టి ఓట్లు తమ వైపు ఉంటాయని కుట్ర చేస్తున్నదని చెప్పారు. మణిపూర్ ఘటన, సివిల్ కోడ్ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కెసిఆర్, జగన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు వ్యతిరేకించినా దీనికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు రావాలని పిలుపునిచ్చారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ మణిపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి. నరసింహా అధ్యక్షత వహించగా సిపిఐ, సిపిఎం నాయకులు ఎస్.ఛా యాదేవి, వి.ఎస్.బోస్, డిజి.నరసింహారావు, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లండన్ ట్రిప్‌లో సూపర్‌స్టార్ ఫ్యామిలీ ఎంజాయ్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా తన లేటెస్ట్‌మూవీ 'గుంటూరు కారం' సినిమా షెడ్యూల్‌ను ఇటీవలే ముగించారు. ఈ షెడ్యూల్ పూర్తయిన వెంటనే మహేష్ తన ఫ్యామిలీతో కలిసి లండన్ ట్రిప్‌కు వెళ్లారు. అక్కడ ఫ్యామిలీతో సరదాగా సమయాన్ని గడుపుతున్నారు.. తాజాగా ఆయన లండన్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫ్యామిలీతో కలిసి ఓ రెస్టారెంట్‌లో మహేష్‌బాబు సందడి చేశారు. ఈ ఫొటోలో ఆయన క్యాట్‌అండ్ కూల్ లుక్‌లో కన్పిస్తున్నారంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. కాగా 'గుంటూరు కారం' మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో ఈచిత్రంపై అభిమానుల్లో, ఇండస్ట్రీల్లో భారీ అంచనాలు నెలకొన్నాయనే సంగతి తెలిసిందే.

# 'ఎల్‌జీఎం' రిలీజ్ డేట్

ప్రేమించిన అబ్బాయని పెళ్లిచేసుకుని అత్తారింటిలోకి అడుగుపెట్టాల్సిన అమ్మాయి అత్తగారితో కలిసి ఉండలేనని, వేరు కాపురం పెడదామని పెళ్లికి ముందే ఈ కాబోయే వరుడితో అంటే..తనకు కాబోయే అత్త ఎలాంటిదో తెలుసుకోవాలంటే ఆమెతో ఓ వారం ట్రిప్ వెళతానని అమ్మాయి చేసుకోబోయే అబ్బాయితో అంటే.. ఓ వైపు తల్లి . మరోవైపు కాబోయే భార్య మధ్య ఆ కుర్రాడు ఎలా ఇబ్బంది పడ్డాడనే కథాంశంతో రూపొందించిన చిత్రం ఎల్‌జిఎం.. ఇండియన్ లెజెండరీ క్రికెటర్ ఎమ్మెస్ ధోనీ, ఎల్‌జిఎం చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది.. ఇందులో హరీష్ కళ్యాణ్, ఇవానా నదియా యోగిబాబు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై సాక్షి దేవి, వికాస్ హస్జా, నిర్మిస్తున్నారు.. ఆగస్టు 4న ఈచిత్రం రిలీజ్ కానుంది..తెలుగు రాష్ట్రాల్లో జిఆర్ఆర్ ఫిల్మ్స్ త్రిపుర ప్రొడక్షన్స్ బ్యానర్లు విడుదల చేస్తున్నాయి..



# 'గాండీవధారి అర్జున' టీజర్

దేశరక్షణకు సంబంధించి పెద్ద సమస్య ఏర్పడుతుంది.. ఈ ఎమర్జెన్సీ నుంచి కాపాడే వ్యక్తి ఎవరా? అని అందరూ ఆలోచిస్తుంటే.. అంత హై రిస్క్ నుంచి కాపాడే ఏకైక వ్యక్తిగా అర్జున్ వారికి కన్పిస్తాడు.. ఇంతకీ ఆ ఎమర్జెన్సీ పరిస్థితులు ఏంటి? అర్జున్ ఎవరు? తనేం చేశాడు? అనే వివరాలు తెలియాలంటే మాత్రం ఆగస్టు 25న రిలీజ్ అవుతున్న గాండీవధారి అర్జున్ సినిమా చూడాల్సిందే అంటున్నారు స్టార్‌ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్ ప్రసాద్... మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా నటిస్తునన యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది.. ఎప్పటికపుడు డిఫరెంట్ మూవీస్‌తో మెప్పించే వరుణ్‌తేజ్ ఈసారి అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. వరుణ్‌తేజ్ లుక్ పరంగా స్టైలిష్‌గా కన్పిస్తూనే,, యాక్షన్ సన్నివేశాల్లో



అదరగొట్టేశారు.. ప్రతి సన్నివేశం వావ్ అన్పించేలా భారీగా తెరకెక్కించారు.. సన్నివేశాలను చిత్రీకరించిన తీరు, సౌండ్, విజువల్స్ ఈ సన్నివేశాలు మనల్ని ఓ డిఫరెంట్ యాక్షన్ మోడ్‌లోకి తీసుకెళుతున్నాయి.. కచ్చితంగా యాక్షన్ సన్నివేశాలు హైలెట్‌గా నిలుస్తాయనటంతో సందేహం లేదు.. వరుణ్‌తేజ్ ఇప్పటి వరకు కన్పించని సరికొత్త లుక్‌లో మెప్పించ బోతున్నారు. టీజర్‌లో కీలకపాత్రలో నటిస్తున్న నాజర్‌తోపాటు హీరోయిన్ సాక్షి వైద్య కూడ కన్పించింది.. అయితే యావత్ దేశానికి ఎదురైన రిస్క్ పరిస్థితి ఏంటనే విషయాన్ని మేకర్స్ రివీల్ చేయలేదు.. ఇప్పటికే ప్రీలుక్, పోస్టర్స్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజగా టీజర్‌తో ఈ అంచనాలు మరింత పెరిగాయి..షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకోవటంతో బిజీగా ఉంది. ఆగస్టు 25న సినిమాను గ్రాండ్ రిలీజ్ కానుంది.. వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా యూరోపియన్ దేశాలతోపాటు యుఎస్‌లోనూ షూటింగ్‌ను హ్యూజ్ బడ్జెట్‌తో ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్ఎన్‌ప్రసాద్, బాపినీడు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నారు.


**సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.. చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ వంటి పెద్దసంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించిన ఈచిత్రం ఈనెల 29న విడుదల కాబోతోంది. ఈనేపథ్యంలో హీరో సంజయ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

## ఆ కాన్సెప్ట్ బాగా నచ్చింది:



ఈ కథ మా నాన్న ద్వారా నా వద్దకు వచ్చింది. డైరెక్టర్‌గారు నాకు స్టోరీ చెబుతూనే ఆయన తెగ నవ్వుకున్నారు.. నాకు కాన్సెప్ట్ బాగా నచ్చింది.. వెంటనే ఒకే చేశా.. ఓ పిట్ట కథ తర్వాత ఓ వెబ్‌సిరీస్ చేశా. తెలుగులోపెద్దగా ఆడలేదు.. హిందీలో బాగా ఆడింది.. ఓ పిట్ట కథ సినిమా తర్వాత నటుడిగా ప్రూవ్ చేసుకునేందుకు కాస్త గ్యాప్ తీసుకున్నా.. అందరితో ఫీడ్‌బ్యాక్ తీసుకుని మంచి అడుగు వేయాలని అనుకున్నా.. ఓ పిట్టకథ ఓటిటిలో చాలా బాగా ఆడింది.. చాలా మందికి తెలియదు గానీ, అమెజాన్‌లో ఫాసెస్ట్ 100 మిలియన్ వ్యూస్ సాధించిన సినిమా అదే.. నేను డాగ్ లవర్ కాబట్టి షూటింగ్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎంజాయ్ చేశా... ఫస్ట్ సినిమా చాలెంజింగ్‌గా అన్పిం చింది.. ఆ తర్వాత చాలా ఒత్తిడికి గురయ్యా... దీంతో తర్వాత నుంచి ఛాలెంజింగ్ అనే పదం పక్కనపెట్టేశా.. ఛాలెంజింగ్ అనేది తీసుకోను. లీడ్‌రోల్‌నే విభిన్న పాత్రలు చేయాలని ఉంది.. ఒక యాక్టర్‌గా ప్రూవ్ చేసుకోవాలని ఉంది. విలన్‌గా ఓ తమిళ చిత్రం చేస్తున్నా..శింబు హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో ప్రణవి రోల్ ఫుల్‌లెంగ్త్‌లో ఉంటుంది. చాలా ముఖ్యమైన పాత్ర ఆమెది.. జనరల్‌గా రాత్రిపూట బాయ్‌ఫ్రెండ్, గర్ల్‌ఫ్రెండ్ మాట్లాడుకునేలా ఉంటుంది.. అదే రియాలిటీ ఉంటుంది.. ఈ రియాలిటీకి యంగ్ జనరేషన్ కనెక్ట్ అవుతుంది.. ఈసినిమాలో బేబీ (కుక్క)దే కీ రోల్.. అదే సినిమాను మొత్తం డిసైడ్ చేస్తుంది.. నేన మా నాన్ననుచూసి ఇండస్ట్రీకి వచ్చా.. ఆ తర్వాత నేను బన్నీని చూసే అడుగుపెట్టా... ఆయనలాగా కష్టపడి పైకి రావాలని ఉంది. బన్నీ జర్నీ నాకు తెలుసు..ఆయన పడే కష్టం మా నాన్న నాకు రోజు చెబుతూ ఉంటారు. ప్రస్తుతం హీరోగా రెండు సినిమాలు ఉన్నాయి.. అవి హోల్డ్‌లో పెట్టా.. ఒక సినిమా షూట్ స్టార్ట్ అయ్యింది.. ఓ పిట్ట కథకు కోడైరెక్టర్‌గా పనిచేసిన సాయికృష్ణ దర్శకత్వంలో సినిమాచేస్తున్నా... నాకు వెబ్‌సిరీస్ అని, సినిమా అని వేరే కేటగిరీలు ఉండవు. కెమెరానే నా కేటగిరీ.

# కూతుర్ని సైంటిస్ట్ చేస్తా:




బాలీవుడ్ బ్యూటీ అలియాభట్ తన కుమార్తె రాహానిని తనమాదిరిగా సినిమాల్లోకి రావద్దని, తన అడుగుజాడల్లో నడవాలని చెప్పదట.. రాహా తనజీవితాన్ని ఎలా నిర్దేశించు కున్నా పర్వాలేదని పేర్కొంది.. అయితే ఆలియా తన మనసు లోని కోరికను ఎట్టకేలకు బయటపెట్టింది. తన కుమార్తెను పెద్ద శాస్త్రవేత్తగా చూడాలని అనుకుం టోందట.. గొప్పగొప్ప పరిశోధనలు చేసి దేశానికి మంచి పేరు తీసుకొచ్చేకుమార్తెగా రోహాని భావిస్తోందనట.. రాకెట్ సైన్స్‌లో కూతురు జెమ్‌లా తయారవ్వాలని చెబుతూ ఆలియా తన గొప్ప డ్రీమ్‌ను తెలియజేసింది.. ఈ బ్యూటీ కోరికపై నెటిజన్లు చాలా సరదాగా స్పందించారు.. 'అవును రాహా సినిమాలో శాస్త్రవేత్త అవుతుంది... అందుకు కరణ్‌జోహార్ కథను సిద్ధం చేసి పెడతారు' అంటూ ఫన్నీ పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఆలియాభట్ ప్రస్తుతం కరణ్‌జోహార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ'లో నటిస్తున్న విషయం విదితమే.. ఇందులో రణబీర్ సింగ్‌కు జోడీగా ఆలియా నటిస్తోంది..ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలతో ఈసినిమాపై బారీ అంచనాలు ఏర్పడ్డాయి.. సీనియర్ నటులు ధర్మేంద్ర, షబానా ఆజ్మీ, జయా బచ్చన్ వంటివారు కీలకపాత్రల్లో ప్రేక్షకులను మెప్పించనున్నారు. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





న్యూ ఈవెంట్ పిక్: 'బవాల్' మూవీ ప్రమోషన్స్‌లో వరుణ్‌తో జాన్వీకపూర్

# కోడి రామకృష్ణ జయంతి సుమన్‌కు 'నట కేసరి' ప్రదానం

శతాధిక చిత్ర దర్శకుడు కోడి రామకృష్ణ జయంతి వేడుకలను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు..వాసవి ఫిల్మ్ అవార్డ్సు సారధ్యంలో నిర్వహించిన ఈవేడుకలో సినిమా రంగంతో పాటు పలు రంగాల్లో సేవలు చేస్తున్న ప్రముఖులు, ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేశారు. ప్రముఖ నటుడు సుమన్‌కు నట కేసరి బిరుదు ప్రదానంచేశారు. కార్యక్రమంలో కోడి రామకృష్ణ



కుమార్తె కోడి దివ్య, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, ప్రముఖ నటులు మురళీ మోహన్, బాబూమోహన్, దర్శకుడు రేలంగి నరసింహారావు, రోజారమణి,కవిత, దివ్యవాణి, వంశీ రామరాజు, బండారు సుబ్బారావు, మద్దుల ప్రకాష్, విజయలక్ష్మి, నంద కుమార్, రాయ వరపు భాను, తుమ్మలపల్లి రామసత్యనారాయణ పాల్గొన్నారు. దర్శకుడు రామ్ అబ్బరాజు, కథా రచయిత భాను, దర్శకుడు వెంకట్ పెదిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు ప్రభు పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమ నిర్వాహకుడు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, విబిజి రాజు, కొత్త వెంకటేశ్వరరావులకు అభినందనలు తెలిపారు.

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' టీజర్ డేట్ లాక్

వెర్సటైల్ యాక్టర్ ధనుష్ హీరోగా ఇటీవల విడుదలైన 'సార్' మూవీ పెద్ద హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మూవీ 'కెప్టెన్ మిల్లర్'.. ప్రారంభం నుంచి అందరిలో ఈ మూవీలో మంచి అంచనాలు ఉన్నాయి.. అరుణ్ మతేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీలో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శివరాజ్‌కుమార్, సందీప్ కిషన్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈమూవీని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్



త్యాగరాజన్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. విషయం ఏంటంటే.. కెప్టెన్ మిల్లర్ మూవీ ఫస్ట్‌లుక్ టీజర్‌ను ఈనెల 28న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తాజాగా ఒక పోస్టర్ ద్వారా తెలిపారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలను ముమ్మరం చేశారు.

# ఆల్‌టైమ్ ఫాంటసీ క్లాసిక్ 'భైరవద్వీపం'

వైవిధ్యమైన కథలను స్వాగతించే నటసింహ నందమూరి బాలకృష్ణ 1993లో తెలుగుసినిమా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే అద్భుతాన్ని సృష్టించేందుకు లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాస రావుతో కలిసి పనిచేశారు. ఒక ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించి, ప్రేక్షకులను అందులోకి తీసుకువెళ్లిన భైరవద్వీపం చిత్రం 1994 ఏప్రిల్ 14న విడుదలైంది.. ఈచిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందిస్తూ అప్పట్లో బాక్సాఫీసు వద్ద అద్భుతాలను సృష్టించింది.. క్లాప్స్ ఇన్ఫోటైన్‌మెంట్ ఈ ఎవర్‌గ్రీన్ మూవీని ఈ తరం ప్రేక్షకుల కోసం ఆగస్టు 15న అప్‌గ్రేడ్ చేసిన 4కె క్వాలిటీతో రీరిలీజ్‌కు సిద్ధమైంది..



చంద్రశేఖర్ కుమారస్వామి, క్లాప్స్ ఇన్ఫోటైన్‌మెంట్ పి.దేవ్ వర్మ భైరవద్వీపం 4కె విడుదలతో ప్రేక్షకులకు అత్యుత్తమ సినిమాటిక్ అనుభూతిని అందిస్తున్నారు. రావి కొండలరావు రాసిన మ్యూజికల్ స్టోరీని దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు స్వయంగా అద్భుతమైన స్క్రీన్‌ప్లేను అందించారు. మాధవపెద్ది సురేష్ సంగీతం ఈచిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా తెలిసింది.. చందమామ విజయ కంబైన్స్ బ్యానర్‌పై నిర్మాత బి.వెంకటరామిరెడ్డి రూపొందిస్తు న్నారు.. ఈచిత్రం భారీ బాక్సాఫీసు నంబర్లు, ప్రేక్షకుల ఆదరణతో పాటు 9 నంది అవార్డులను గెలుచుకుంది..

# 'మిస్టర్ ప్రెగ్నెంట్' గీతం విడుదల

హే చెలి.. అడిగాను కౌగిలి.. తీయగా తీరాలి ఈ చలి.. అంటూ ప్రేమికుడు తన మనసులోని ప్రేమను ప్రేయసికి చెబుతూనే కొంటెగా కవ్విస్తున్నాడు.. అసలు ఈప్రేమికులు ఎవరు? వారేం చేశారనే విషయాలు తెలియాలంటే మిస్టర్ ప్రెగ్నెంట్ మూవీ చూడాల్సిందే అంటున్నారు దర్శక, నిర్మాతలు. బిగ్‌బాస్ ఫేం సోహెల్ హీోగా రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా మైక్ మూవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల, వెంకట్ అన్న పరెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'మిస్టర్ ప్రెగ్నెంట్'..శ్రీనివాస్ వింజనం పాటి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ అయిన టీజర్, పాటలకు మంచి స్పందన వస్తోంది..తాజాగా మంగళ వారం ఈసినిమా నుంచి 'హే చెలి...' అనే ఆహ్లాదకరమైన మెలొడీ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు.. మన సుని తాకే చల్లటి చిరుగాలిలా పాట అన్పిస్తోంది.. విజువల్స్ ఆ ట్యూన్‌కు అనుగుణంగా అద్భుతంగా ఉన్నాయి. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్య క్రమాలు జరుపుకుంటోంది.. ఈమూవీ ఆగస్టు 18న ప్రేక్షకుల ముందుకు రానుంది..



# అతి వ్యాయామం అనర్థమే..

వ్యాయామాలు చేయడం వల్ల ఆరోగ్యంగా, దృఢంగా మారతామని తెలుసు. అయితే అతి దేనికైనా అనర్థమే. దీన్ని గుర్తించక కొందరు.. మితిమీరి కసరత్తులు చేస్తుంటారు. అవసరానికంటే ఎక్కువగా శ్రమపడి పోతుంటారు. మరి ఆ విషయాన్ని ఎలా గుర్తించాలి తెలుసుకుందాం..

- రోజూ గంటలు గంటలు వ్యాయామం చేసి.. ఆ తర్వాత నిస్సత్తువతో మంచానికో, కుర్చీకో పరిమితం అవుతున్నారా? ఏ చిన్న పని చేయాలన్నా కండరాల నొప్పులూ.. ఇతరత్రా నిరాసక్తతో ఇబ్బంది పడుతున్నారా? అయితే మీ వ్యాయామ ప్రణాళికను సరిచూసుకోండి.



- సైక్లింగ్, స్విమ్మింగ్, నడక, పరుగు వంటి ఏరోబిక్ వ్యాయామాలు చేస్తున్నప్పుడు..ఆ కాసేపు ఆయాసంగా అనిపించినా వెంటనే ఉత్సాహం వచ్చేస్తుంది. చెమట పట్టిన శరీరం గాలిలో తేలిపోతున్నట్టు తేలిగ్గా అనిపిస్తుంది. అలాకాకుండా మీ శరీరం మీకు భారంగా అనిపిస్తోందా? అయితే మీరు అవసరానికిమించి శ్రమపడుతున్నారనే అర్థం. ఇలాంటప్పుడు ముందు మరింత ఎక్కువ ప్రొటీన్ ఆహారాన్ని తీసుకోవడానికి ప్రయత్నించండి. అప్పటికీ సమస్య అదుపులోకి రాకపోతే..మీ వ్యాయామ సమయాన్ని కుదించుకోవాల్సిందే..
- సాధారణంగా వ్యాయామాల వల్ల ఉత్పత్తయ్యే ఎండార్ఫిన్స్ మనసుని రోజంతా ఉత్సాహంగా ఉండేలా చూస్తాయి. అలాకాకుండా ఆకారణంగా ఏదో ఆందోళనా, వ్యాకులతా, ఒత్తిడీ వంటి సమస్యలు కనిసిస్తే.. మీ వ్యాయామ తీరుని సమీక్షించుకోండి.
- మీ శరీరానికి సరిపోయే వ్యాయామం గాఢమైన నిద్రనిస్తుంది. కానీ అతి వ్యాయామం వల్ల కలత నిద్రే మిగులుతుంది. శరీరం నుంచి చెమట రూపంలో అతిగా గ్లూకోజ్ పోవడమూ కారణమే!
- ఆకస్మాత్తుగా మూత్రం రంగు కాస్త ఎర్రగా మారినట్టు అనిపిస్తోందా? ఇందుకూ మీరు గంటల తరబడి చేసే కసరత్తులే కారణం కావొచ్చు. ఈ పరిస్థితి ఒక్కోసారి డీహైడ్రేషన్ సమస్యకు దారి తీయొచ్చు. లేదంటే అంతర్గత రక్తస్రావాలూ జరగొచ్చు. ఇలాంటప్పుడు వైద్యులను సంప్రదించడమే మేలు. ❑

# మహిళల సమస్యలకు సహజసిద్ధ పరిష్కారం..

ఇంటి పనులు, ఆఫీస్ బాధ్యతలతో.. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే తీరిక కూడా దొరకదు చాలామందికి. దీనికి తోడు నెలసరి, గర్భధారణ, ప్రసవానంతరం, మెనోపాజ్..తదితర దశల్లో తలెత్తే శారీరక, మానసిక సమస్యలు మరో సవాలు. ఇక వీటి నుంచి బయటపడేందుకు రోజుల తరబడి మందులు వాడలేం.. నెలల కొద్దీ ఆహార పద్ధతుల్ని పాటించే ఓపికా ఉండదు. స్వీయానుభవంతో ఇలాంటి సమస్యల్ని గుర్తించిన రిచా.. సుళబమైన పద్ధతుల్లో, ఒకే వేదికగా వీటికి పరిష్కారం చూపాలనుకుంది. ఈ ఆలోచనతోనే కార్పొరేట్ కెరీర్‌కు స్వస్తి చెప్పి.. వ్యాపారవేత్తగా మారిన ఆమె.. సహజసిద్ధమైన పద్ధతుల్లోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని చేరువ చేయడానికి ప్రయత్నిస్తోంది. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏ బాధ్యతనైనా సమర్థంగా నిర్వర్తించగలుగుతారు. అందుకే ముందు వారు తమ ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్య మివ్వాలం'టోన్న రిచా.. తన వ్యాపార ప్రయాణం గురించి ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..



రిచా పెండేక్‌ది ఢిల్లీ. ఎంబిఎ కోసం ముంబయి వచ్చిన ఆమె.. పెళ్లి తర్వాత ఇక్కడే సెటిలయ్యారు. చదువు పూర్తయ్యాక కార్పొరేట్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. 12 ఏళ్ల పాటు విభిన్న హోదాల్లో పనిచేశారు. 'నాది వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబం.. అయినా నేను ఈ రంగంలోకి రావాలని కానీ, వస్తానని కానీ ఎప్పుడూ అనుకోలేదు. కార్పొరేట్ రంగంలోనే అంచెలంచెలుగా ఎదిగి సిఇఓ స్థాయికి చేరుకోవాలని కలలు కనేదాన్ని.. అంటున్న రిచా.. అనుకోకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు.

**అడుగడుగునా ప్రోత్సహించే వారే...** తన తల్లిదండ్రులకు రిచా ఒక్కరే కూతురు. దాంతో అల్లారుముద్దుగా ఆమెను పెంచారు. అన్ని విషయాల్లోనూ ప్రోత్సహించేవారు. ఇక భర్త, అత్తమామలు కూడా ఇలాంటి వారే దొరకడం తన అదృష్టమంటున్నారామె. మనలోని తపనకు కుటుంబ ప్రోత్సహం తోడైతే ఏదైనా సాధించగలం. ఈ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని, అమ్మానాన్నలతో పాటు అత్తమామలు, భర్త కూడా నన్ను ప్రోత్సగించే వారే దొరికారు. ఇక నేను అమ్మనయ్యాక మా అత్తయ్య నాతో ఓ మాట అంది ఇంత చదువు చదివి ఇంట్లో కూర్చోవడ మెందుకు? బేబీని నేను చూసుకుంటా.. నువ్వు నీ కెరీర్‌పై దృష్టి పెట్టు అని! ఆ మాటలు నాలో సరికొత్త ఉత్సాహం నింపాయి. ఆ తర్వాత తిరిగి కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టా.. అంటోందామె.

**వాళ్ల సమస్యలు చూశాక...** ఇలా 12 ఏళ్ల పాటు ఈ రంగంలో పనిచేసిన ఆమె.. ఎంత బిజీగా ఉన్నా.. తన ఆరోగ్యంపై దృష్టి పెట్టేది. ముఖ్యంగా పోషకాహారానికి సంబంధించిన విషయాలు తెలుసుకోవడమన్నా. వాటి గురించి ఇతరులకు వివరించడమన్నా ఆమెకు మక్కువ ఎక్కువ. ఇలా తన కెరీర్‌లో భాగంగా ఎంతోమంది సహోద్యోగుల జీవనశైలిని దగ్గర్నుంచి గమనించింది రిచా. ఈ క్రమంలో వారు తమ ఆరోగ్యాన్ని, ఇతర పనుల్ని బ్యాలన్స్ చేసు కోలేకపోవడం. ఫలితంగా పలు అనారోగ్యాలకు గురవడం.. గుర్తించింది. మరోవైపు నెలసరి దగ్గర్నుంచి గర్భధారణ, ప్రసవానంతరం, మెనోపాజ్.. వంటి దశల్లో మహిళలు ఎదుర్కొనే శారీరక, మానసిక సమస్యల్ని స్వీయానుభవంతో తెలుసుకుంది. అప్పుడే వీటికి పరిష్కారం చూపాలన్న ఆలోచన వచ్చిందంటోంది రిచా. 'చాలామంది మహిళలు ఇంటి బాధ్యతలపై పెట్టినంత శ్రద్ధ తమ ఆరోగ్యంపై పెట్టరు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాల బారిన పడుతుంటారు. మా ఇంట్లో ఆడవాళ్ల సంఖ్య ఎక్కువ! దీంతో ఇలాంటి అనుభవాలు నేను ప్రత్యక్షంగా చూశాను. ఇక నేను పనిచేసే చోట నా కొలీగ్స్‌లో చాలామంది ఇలాంటి సమస్యలే నా దృష్టికి తెచ్చేవారు. మరోవైపు నా ప్రెగ్నెన్సీ, ప్రసవానంతర సమయాల్లోనూ కొన్ని సమస్యలు నాకు సవాలు విసిరాయి. ఇవన్నీ ఆలోచిస్తున్నప్పుడే ఎలాగైనా వీటన్నింటికీ సమాధానం చూపాలనిపించింది. మహిళల్లో వివిధ దశల్లో తలెత్తే సమస్యలకు విరుగుడుగా ఓ వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన చేశాను. ఇదే 2019లో నా భర్తతో కలిసి న్యూట్రిజో అనే సంస్థను ప్రారంభించేందుకు కారణమైంది అంటోందీ టెకీ.

**స్ట్రిప్స్. బార్స్ రూపంలో....** నెలసరి దగ్గర్నుంచి గర్భధారణ. ప్రసవానంతరం, మెనోపాజ్..దాకా ఆయా సమస్యల్ని బట్టి పోషకాలతో కూడిన సహజసిద్ధమైన స్ట్రిప్స్, బార్స్, బైట్స్ తయారుచేస్తున్నారు రిచా. మా ఉత్పత్తుల తయారీలో వాడే ప్రతి పదార్థం ప్రయోగశాలల్లో పరీక్షించాకే. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆమెదం పొందాకే ఉపయోగిస్తుంటాం. నెలసరి నొప్పిని నివారించే ఓరల్ స్ట్రిప్స్, తల్లిపాల ఉత్పత్తికి తోడ్పడే లాక్టో బార్స్/బైట్స్, గర్భిణిగా ఉన్నప్పుడు వేవిళ్లకు పరిష్కారంగా ఓరల్ స్ట్రిప్స్, గర్భిణులకు పోషకాలతో కూడిన స్ట్రిప్స్, మహిళల చర్మ-కేశ సౌందర్యాన్ని ఇనుమడించే బార్స్, వంటి ఉత్పత్తులు ప్రస్తుతం మా వద్ద లభిస్తున్నాయి. వీటన్నింటి లోకెల్లా లాక్టో బార్స్‌కి ఎక్కువ డిమాండ్ ఉంది. డేట్స్, మెంతులు, క్రాన్‌బెర్రీ, అలీవ్ గింజలు మునగాకులు, బఠానీ.. వంటి సహజ పదార్థాల్ని ఈ బార్స్ తయారీలో వాడతాం. అలాగే ఇతర ఉత్పత్తుల్లోనూ పూర్తిగా సహజసిద్ధంగా దొరికే పదార్థాల్నే ఉపయోగిస్తాం. ఇక వీటి తయారీలో కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్, షుగర్స్, వంటివేవీ ఉండవు. కాబట్టి ఇవి వంద శాతం సహజసిద్ధమైనవి. అలాగే తయారీ దగ్గర్నుంచి ప్యాకింగ్ దాకా మేం ఉపయోగించే నానోటెక్నాలజీ వల్ల పదార్థాల ఎక్కువ కాలం నిల్వ ఉండడంతో పాటు.. 40 సెకన్ల లోపే వాటిలోని పోషకాల్ని శరీరం గ్రహించగలదు.. అని చెప్పుకొచ్చిందామె.

**విదేశాలకూ విస్తరిస్తా...** ప్రస్తుతం తన ఉత్పతుల్ని తన వెబ్‌సైట్‌తో పాటు ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్స్‌లోనూ విక్రయిస్తోన్న రిచా.. స్థానికంగా పలు ఆస్పత్రులతోనూ భాగస్వామ్యం కుదుర్చుకుంది. త్వరలోనే నా వ్యాపారాన్ని యుఎఇ, సింగపూర్, వంటి దేశాలకూ విస్తరించాలను కుంటున్నా. అలాగే రొమ్ముక్యాన్సర్, పిసిఓఎస్.. తదితర సమస్యలకూ సహజసిద్ధమైన పరిష్కారాలు చూపే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. మహిళలకు సంబంధించిన ప్రతి ఆరోగ్య సమస్యకూ సులభమైన, సహజసిద్ధమైన పరిష్కార మార్గాలు కనుకుంటూ, విశ్వసనీయమైన బ్రాండ్‌గా ఎదగడమే నా లక్ష్యం. ❑

# విశ్రాంతి పొందడానికి దారుంది ..

**ఆఫీసులో, ఇంట్లో బాధ్యతల్ని నిర్వర్తించే క్రమంలో మహిళలు పూర్తిగా అలసిపోతుంటారు. తిరిగి శరీరం ఉత్తేజితమవ్వాలంటే. విశ్రాంతి తీసుకోవడమే కాకుండా. మీ కోసం మీరు ఈ పనులు చేసి చూడండి. అంటున్నారు మానసిక నిపుణులు. అవేంటంటే..**

**మనసు విప్పి చెప్పండి..** ఇబ్బందుల్లేని జీవితం ఉండదు. అలాగని ప్రతిదీ మనసులో పెట్టుకుని బాధపడనక్కర్లేదు. కొన్నిసార్లు మనకున్న సమస్యను మనసుకి నచ్చిన వారితో పంచుకుంటేనే పరిష్కారం సాధ్యమవుతుంది. ఇలా మీ భావాలను స్వేచ్ఛగా పంచుకోగలిగేవారితో మాట్లాడి చూడండి.

**ధ్యానం చేస్తే :** మనసులో అలజిడి, ఒత్తిడి, విసుగు వంటివి కనిపిస్తుంటే.. ధ్యానం మనసుకెంతో హాయినిస్తుంది. శారీరకంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకోసం సుఖాసనంలో కూర్చుని, ఎడమచేతిని ధ్యాన ముద్రలో ఉంచి కుడి చేత్తో శ్వాసను నిలపడం, వదలడం చేయండి. పచ్చని చెట్ల మధ్య కూర్చుని చేస్తే ప్రాణవాయువు బాగా అంది ఆందోళన తగ్గుతుంది. ప్రతికూల ఆలోచనలు పోతాయి.



**ఆరోమా థెరపీ :** విశ్రాంతి పొందేందుకూ, మెదడుకు సాంత్వన అందించేందుకూ ఈ థెరపీ సాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో రెండు చుక్కల లావెండర్ నూనెని కలుపుకొని స్నానం చేయండి. లేదంటే ఆరోమానూనెలతో తయారుచేసిన కొవ్వొత్తుల్ని ఇంట్లో వెలిగించుకోవచ్చు. ఇవన్నీ ఓ ఒత్తిడిని తీసి పారేసేవే.

**నువ్వేస్తే పోలా :** నవ్వు అనేక రోగాలకు మంచు అంటే నమ్ముతారా? ఇప్పటికే అనేక అధ్యయనాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. హాయిగా నవ్వడం వల్ల ఒత్తిడి స్థాయిలు చాలా సులువుగా అదుపులోకి వస్తాయి. కామెడీ షో, హాస్య కథలు, సినిమాలు..ఇలా మీకు నవ్వు తెప్పించే విషయాల్లో కాస్త మునిగి తేలండి. మిమ్మల్ని మీరే మర్చిపోతారు. ఒత్తిడి దూరమవుతుంది.

**వ్యాయామం :** ఈ ఫలితాలు అందడానికి కేవలం మారథాన్‌లో పరుగెత్తాల్సిన అవసరమే లేదు. మీకు తోచిన వ్యాయామం దేన్నయినా చేయొచ్చు. దానివల్ల పీల్‌గుడ్ రసాయనాలు విడుదల అవుతాయి. ముఖ్యంగా శరీరం మొత్తాన్ని కదిలిస్తూ బ్రిస్క్‌వాక్ చేయొచ్చు.❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపో తుంది. ❑

# క్యారెట్ కార్న్ బజ్జీ



వర్షాకాలంలో వేడివేడి బజ్జీలు తినడానికి ఎక్కువ ఇష్టపడుతుంటారు. చాలామంది. అయితే ఈసారి క్యారెట్ కార్న్ బజ్జీ ట్రై చేసి చూడండి. మరి ఆ తయరీ విధానమేంటో చూసేయండి..

**కావల్సినవి :** క్యారెట్-3 (పెద్దవి, గుండ్రంగా లేదా పొడవుగా కట్ చేసుకోవాలి), శనగపిండి-1 కప్పు, ఉప్పు, కారం-సరిపడా, కార్న్ పౌడర్-పావు కప్పు, బేకింగ్ సోడా -కొద్దిగా, నీళ్లు-తగినన్ని, నూనె - డీప్‌ఫ్రైకి సరిపడా..

**తయారీ విధానమిలా :** ముందుగా ఒక బౌల్‌లో శనగపిండి, కార్న్‌పౌడర్, ఉప్పు, కారం, గరంమసాలా, బేకింగ్ సోడా వేసుకుని.. కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ ఉండలు లేకుండా, బజ్జీల పిండిలా పలుచగా కలుపుకోవాలి. అందులో క్యారెట్ ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి ముంచి.. నూనెలో దీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ఈ బజ్జీలను వేడివేడిగా సాస్‌లో లేదా అల్లం చట్నీలో నంజుకుని తింటే రుచిగా ఉంటాయి. ❑

# సహజంగా వదిలించేద్దాం !

పిల్లలకు స్కూళ్లు మొదలయ్యాయి. ఉదయాన్నే మల్లె పూవులా పంపిస్తామా. సాయంత్రానికి మరకలతో వచ్చేస్తారు. వాటిని వదలగొట్టేసరికి మనకి నీరసం వస్తుంది. రసాయన ఉత్పత్తులు పిల్లలకు అలర్జీలకు కారణమవుతాయేమోనన్న భయం. ఈ సహజ చిట్కాలు ప్రయత్నించండి.

**బేకింగ్ సోడా..** పాఠశాలంటే చదువే కాదు.. ఆటలు కూడా చెమటలు కక్కుకుంటూ వస్తారు కదా. దుమ్ముతో కలిసి దుస్తులు ఒకలాంటి వాసన వస్తాయి. వాటిని కొద్ది సేపు బేకింగ్ సోడా వేసిన నీటిలో నానబెట్టి ఉతకండి. వాసనతోపాటు దుమ్మూ వదులుతుంది.



**నిమ్మ..** చెమట కారణంగా తెల్ల షర్టుల చేతుల కింద పసుపు వర్ణంలోకి మారతాయి. బస్సు, స్కూల్లో, గ్రిల్స్ తుప్పు మరకల ప్రమాదం కూడా! ఈ రెంటికీ నిమ్మతో చెక్ పెట్టేయొచ్చు. దుస్తులు నానబెట్టే నీటిలో నిమ్మరసం పిండండి. కాసేపయ్యాక రుద్ది, జాడించేస్తే చాలు.

**డిస్టిల్డ్ వైట్ వెనిగర్..** దుస్తులు మెరవాలి. మెత్తగా, మృదువుగా ఉండాలని ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లను వాడుతుంటాం కదా! బదులుగా జాడించే నీటిలో వెనిగర్‌ని కలపండి చాలు.

**పౌడర్..** కూర, నూనె మీద పడేసుకున్నారా? ఆ మరకల మీద పౌడర్ లేదా మొక్కజొన్న పొడి చల్లి కొద్దిసేపు వదిలివేయండి. తర్వాత సబ్బుతో ఉతికితే తేలిగ్గా వదులుతాయి.

**పాలు..** స్కూలన్నాక ఇంకు మరకలు సరేసరి. ఒక పాత్రలో తగినన్ని పాలు తీసుకొని మరక వరకూ మునిగేలా ఉంచండి. కొన్ని గంటలు అలా వదిలేసి, తర్వాత ఉతికేస్తే సరి. ❑

# కీళ్ల నొప్పుల నివారణ కోసం..

ఆర్థరైటిస్ సమస్య ఉన్నవారికి సహజంగానే ఎప్పటి కప్పుడు నొప్పులు వస్తుంటాయి. చలి కాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఒకవేళ అధిక బరువు ఉన్నట్లయితే తగ్గడానికి ప్రయత్నిం చాలి.



- అలొవెరా (కలబంద)ను అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. అలొవెరాలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల అర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. ఇందుకుగాను కొద్దిగా కలబంద గుజ్జును తీసుకుని నేరుగా సంబంధిత ప్రదేశంలో రాయాలి.
- శల్లకి అనే వృక్షానికి చెందిన జిగురుతో కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇందులోనూ యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. దీన్ని తెలుగులో ధూపము, గుగ్గిల అని పిలుస్తారు. దీని జిగురును నిత్యం 1 గ్రాము మోతాదులో తీసుకోవచ్చు. దీని వల్ల కీళ్ల నొప్పులు తగ్గుతాయి. శల్లకి మనకు మార్కెట్‌లో ట్యాబ్లెట్లు, క్రీముల రూపంలోనూ లభిస్తుంది. 3. నీలగిరి ఆకుల తైలాన్ని 15 చుక్కల మోతాదులో తీసుకుని దానికి 2 టేబుల్ స్పూన్ల బాదం నూనె నొప్పిగా ఉన్న దగ్గర మాలిష్ చేయాలి కొంత వరకు రిలీఫ్ అవుతుంది. ❑

# మార్గం చూపే మహాభారతం



స్థితిగతులనేవి విధివిధేయా లంటారు కొందరు. అదేంకాదు, అన్నీ మనచేతిలోనే ఉంటాయంటారు ఇంకొందరు ఏదీ మన అధీనంలో ఉండదు. అనుకుంటే అది నిరాశావాదం. అంతా మన సొంతమే అనుకుంటే అహంకారం, నిదానంగా ఆలోచిస్తే నిజమేంటో తెలుస్తుంది. అనాదిగా మనవాళ్లు సృష్టిరహస్యం తెలుసుకోవడానికి కృషి చేస్తూనే ఉన్నారు. ఆ మర్మం గ్రహించినవారు చీకూచింతా లేక నిశ్చింతగా ఉంటారు. అర్థంకాని సామాన్యులే సతమతమవుతుంటారు. సగటు మనిషికి చావుపుట్టుకల రహస్యం పట్ల ఆసక్తి లేకపోవచ్చు. చావు గురించి బెంగ లేకున్నా భయం లోలోపల బాధపడుతుంటుంది. తాను లేకపోతే తనవాళ్ల గతి ఏమిటన్న భీతి కలుగుతుంది. మహాభారతం మరణభయాన్ని పోగొట్టగల ధర్మరాజు ఒకరోజు మార్కండేయ మహర్షి ఆశ్రమానికి వచ్చిడు. ధర్మపత్ని ద్రౌపది కష్టాలపాలు అయినందుకు కన్నీళ్లు పెట్టుకున్నాడు. సతీసావిత్రి మృత్యువును పసిగట్టి సత్యవంతుణ్ణి రక్షించుకున్నట్టు ద్రౌపది సకల సౌభాగ్యవతి కాగలదని ధైర్యం నూరిపోశాడు మహర్షి. అహంకార, మమకారాలు భవరోగ కారణాలు. ప్రారబ్ధ కర్మ స్వయంకృతా పరాధం. భవిష్యత్తులో కర్మబంధం ఏర్పడకుండా సద్భావన కలిగి సన్మార్గంలో పయనించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అదే జీవన్ముక్తి. ఒక జీవి ఎరుకతో, విచక్షణతో చేసే పనులన్నీ దివ్యకర్మలే అవుతాయి. హంస వలె పాలు, నీరు వేరుచేయగల స్థితిలో పరమ పురుషార్థం (మోక్షం) సాధించడమే జీవిత గమ్యం.❑

ఆధ్యాత్మికం

# కొత్త ఆలోచనే రావట్లేదు..

**అలవాటు ఉన్నదే.. ఆనందంగా, చిటికెలో చేసిందే.. ఎన్నోసార్లు పైవాళ్లతో శభాష్ అనిపించుకున్న పనే! ఒక్కసారిగా బుర్రంతా ఖాళీ అయిపోయిన భావన. ఎంత ప్రయత్నించినా అలసటే తప్ప కొత్త ఆలోచనలే రాకపోవడం.. భయం పుట్టిస్తుంది. కానీ.. ఇది చాలా సాధారణమంటున్నారు నిపుణులు.**

- బయటపడాలంటే.. అనవసర భయం, పోటీని తట్టుకోలేక పోవడం, ఆత్మవిశ్వాసం తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలు. మరి మీదేంటి? కొత్త నీరొస్తోంటే. పాత నీరు వెళ్లిపోవడమనేది పాత సామెత. మిమ్మల్ని మీరు కొత్తగా ఆవిష్కరిస్తున్నంత కాలం ఎవరూ మీ స్థానాన్ని భర్తీ చేయలేరు. కాబట్టి కొత్త పోటీదారులను చూసి భయపడొద్దు. వాళ్లతో సమానంగా నేర్చుకుంటూ ముందుకు సాగండి. పోటీ కూడా ఉత్సాహాన్ని తెచ్చిపెట్టగలదు.
- ఇన్నేళ్ల అనుభవం.. నేను నేర్చుకునేదేంటి? ఇల్లు, ఆఫీసు సరిపోతోంది. ఇంక సమయమేది? చాలామంది మహిళలు ఆగిపోయేది ఇక్కడే. కాలాన్ని బట్టి మార్పులు వస్తుంటాయి. వాటిని గమనించడం, ఆకళింపు చేసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. అలాగని మార్పును గ్రహించి నాకు రాదు, చేతకావట్లేదు. నేను చేయలేను అనుకోవడమూ మంచిది కాదు. కొద్ది రోజులు ఆలోచనలను పక్కన పెట్టి మనసు స్థిమితపడేలా ప్రయత్నించండి. తర్వాత ఏం చేయొచ్చా అని మార్గం వెతుక్కుంటే సరి.
- అప్పటికీ ప్రయోజనం లేదా? ప్రతి ఒక్కరికీ స్నేహితులు, అభిమానించే వ్యక్తులు, మెంటార్లు ఉంటారుగా! మీకెవరు? వాళ్ల వద్దకు వెళ్లి సమస్యను వివరించండి. మీ మనసు తెలిసినవాళ్లు, ఎదుగుదలను గమనించిన వార్తైతే ఇంకా మంచిది. వాళ్ల సాయం కోరొచ్చు.
- ఒకరోజు పదివేల అడుగులు. 5 కి.మీ పరుగు కుదిరే పనేనా? ఒళ్లు అలసిపోతుంది వునా! కెరియర్ కూడా అంతే కొత్త అంశాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను ఒడిసిపట్టుకోవడం.. ఏదైనా చిన్న చిన్న టాస్కులుగా విడగొట్టుకొని చేసుకుంటూ వెళ్లండి. నేర్చుకోవడం సులువవుతుంది. మీమీద మీకూ నమ్మకమూ ఏర్పడుతుంది. ఈ క్రమంలో వచ్చే చిన్న చిన్న విజయాలను ఆస్వాదించడం మర్చిపోవద్దు. గతంలో ఇంతకంటే పెద్దవే సాధించినా.. ఈకొత్త ప్రయాణంలో ఇదీ సానుకూల మార్పే కదా! ❑



# ఇంటిని అలంకరిద్దామిలా ..

**సిరామిక్‌తో తయారు చేసే వస్తువుల్ని ఇష్టపడని వారుండరు. విరిగిపోతాయనో, పిల్లలు కుదురుగా ఉండనివ్వరనో వాటిని ఇంట్లో పెట్టుకోడానికి అంతగా ఆసక్తి చూపించం. అన్ని చోట్ల కాకపోయినా కొన్ని అనువైన స్థలాల్లోనైనా వీటిని పెడితే అందం, ఆహ్లాదం..**

**డైనింగ్ ప్రాంతం ...** భోజనాల బల్ల మీద గిన్నెలు, ప్లేట్లు, కొవ్వొత్తులు పెట్టే స్టాండ్లకు వీటిని ప్రయత్నించండి. తినేటప్పుడు ఎలానూ పిల్లలు మన పర్యవేక్షణలోనే ఉంటారు కాబట్టి పాత్రలు విరుగుతాయన్న భయం ఉండదు. ప్లాస్టిక్ వినియోగాన్నీ తగ్గించిన వారమవుతాం.




**గోడల్ని...** సిరామిక్ వాల్ డిజైన్స్ మార్కెట్లో చాలానే అందుబాటులోకి వచ్చాయి. ఇంటి అందాన్ని అవి మరింత పెంచుతాయి. చేయాల్సిందల్లా ఒక్కటే తగిన స్టాండ్‌ను ఏర్పాటు చేయాలి. మంచి బౌల్స్, కుండీలను తెచ్చుకుని వాటిలో పువ్వులు వేసి ఫ్లవర్‌వాజ్‌లుగా అలంకరిస్తే సరి.

**మొక్కలకు..** ఇంటి ముందు మొక్కలను అలంకరణగా పెట్టుకోవడానికి ఇప్పుడు చాలా మంది ఇష్టపడుతున్నారు. మట్టి, ప్లాస్టిక్ కుండీల్లో కాకుండా ఒక్కసారి సిరామిక్‌ను ప్రయత్నించి చూడండి. ❑

## హైదరాబాద్, వైజాగ్‌లో ప్రారంభం కానున్న

# టి20, టెస్ట్ మ్యాచ్‌లు



**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ఐదు టి20ల సిరీస్, భారత్, ఇంగ్లండ్ మధ్య జరగనున్న ఐదు టి20ల సిరీస్‌ల్లోని మ్యాచ్‌లకు హైదరాబాద్, వైజాగ్ క్రికెట్ స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం నిరీక్షిస్తున్న తెలుగు రాష్ట్రాల అభిమానులకు ఈ నాలుగు మ్యాచ్‌లు ప్రత్యక్షంగా చూసే అవకాశం దక్కనుంది. అప్‌కమింగ్ సీజన్‌లో సొంతగడ్డపై జరగనున్న మ్యాచ్‌ల వివరాలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకటించింది. సొంతగడ్డపై భారత జట్టు ఆడనున్న 16 అంతర్జాతీయ మ్యాచ్‌ల వివరాలను వెల్లడించింది. ఇందులో అయిదు టెస్ట్‌లు, మూడు వన్డేలతో పాటు 8 టి 20లు ఉన్నాయి. అమితాబ్ విజయ్‌వారిగ్య, జయేంద్ర సెహగల్, హరినారాయణ్ పుజారీలతో కూడిన బిసిసిఐ టూర్స్, ఫిక్చర్స్, టెక్నికల్ కమిటీ సొంతగడ్డపై భారత్ ఆడబోయే మ్యాచ్ వేదికలను వెల్లడించింది. రొటేషన్ పాలసీలో భాగంగా ఈ వేదికలను ఖరారు చేసినట్లు పేర్కొంది. వన్డే ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌తో టీమిండియా హోమ్ సీజన్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు జరిగే మూడు వన్డేల సిరీస్‌కు మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అనంతరం అక్టోబర్5 నుంచి నవంబర్ 19 వరకు వన్డే ప్రపంచకప్ జరగనుంది.

మెగా టోర్నీ అనంతరం నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు భారత్, ఆస్ట్రేలియా మధ్య అయిదు టి20ల సిరీస్ జరగనుంది. నవంబర్ 23న విశాఖ వేదికగా తొలి టీ 20 జరగనుండగా, నవంబర్ 26న త్రివేండ్రం వేదికగా రెండో టి20, నవంబర్ 28న గౌహతి వేదికగా మూడో టి20, డిసెంబర్ 1న నాగ్‌పూర్ వేదికగా నాలుగో టీ20 జరగనుంది. చివరి టీ20 డిసెంబర్ 3న హైదరాబాద్ వేదికగా జరగనుంది. వన్డే ప్రపంచకప్‌లో ఆతిథ్య హక్కులు దక్కని మైదానాలకు ఓదార్పుగా భారత్, ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మ్యాచ్‌లు కేటాయించారు. వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఇంగ్లండ్‌తో భారత్ అయిదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. జనవరి 24న హైదరాబాద్ వేదికగా తొలి టెస్ట్ జనగనుండగా ఫిబ్రవరి 6న వైజాగ్ రెండో టెస్ట్ జరగనుంది.

## ఆసియా గేమ్స్ నుంచి తప్పుకొంటున్నా పాక్ క్రికెటర్ సంచలన నిర్ణయం

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ మహిళా జట్టు మాజీ కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆసియాగేమ్స్‌లో ఆడనున్న పాక్ జట్టు నుంచి తాను తప్పుకుంటున్నట్లు మంగళ వారం ప్రకటించింది. టోర్నీకి పిల్లలను అనుమతించకపోవోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు బిస్మాహ్ మరూఫ్ తెలిపింది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే క్రికెటర్లు తమ పిల్లల్ని వెంట తీసుకురావద్దని ఆసియా గేమ్స్ నిర్వాహకులు నిబంధన పెట్టారు. దీంతో రెండేళ్ల



చంటిబిడ్డను వదిలి వెళ్లడం ఇష్టం లేని మరూఫ్ టోర్నీ నుంచి తప్పుకుంది. ఇక బిస్మాహ్ పాక్ ప్రధాన బ్యాటర్లలో ఒకరు. 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆమె పాక్ తరపున 108 వన్డేల్లో 2602 పరుగులతో పాటు 44 వికెట్లు, 108 టి 20ల్లో 2202 పరుగులతో పాటు 36 వికెట్లు పడగొట్టింది. 2021 ఏప్రిల్‌లో బిస్మాహ్ బిడ్డకు జన్మనివ్వడం కోసం క్రికెట్‌కు బ్రేక్ ఇచ్చింది. మళ్లీ అదే ఏడాది డిసెంబర్‌లో మైదానంలో అడుగుపెట్టింది. 2022లో బిస్మాహ్ పరుగుల వరద పారించింది. పాక్ మహిళల జట్టు తరఫున ఆ ఏడాది వన్డేలు, టి20ల్లో అత్యధిక పరుగులు కొట్టి రికార్డు సృష్టించింది. అంతేకాదు ఒక్క సెంచరీ లేకుండానే వన్డేల్లో ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఆమె పేరు మీదే ఉంది. దురదృష్టవశాత్తు పాక్ జట్టు బిస్మాహ్ మరుఫే సేవల్ని కోల్పోనుంది. పిల్లల్ని వెంట తీసుకురావద్దనే నియమం కారణంగా ఆమె తన చిన్న పాపతో చైనాకు రాలేని పరిస్థితి అని మహిళల జట్టు హెడ్ తానియా మల్లిక్ పేర్కొంది. ఇక ఈ యేడాది ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుంచి 26 వరకు చైనాలోని హాంగ్జూ నగరం వేదిక కానుంది.



## డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో పడిపోయిన టీమిండియా స్థానం!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో సెకండ్ టెస్ట్ డ్రాగా ముగియడంతో డబ్ల్యుటిసి పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ర్యాంకు పడిపోయింది. ఫస్ట్ ర్యాంక్ నుంచి రెండో స్థానానికి దిగింది. దాయాది పాకిస్థాన్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. డబ్ల్యూటిసి 2023చ 25 సైకిల్ ఇటీవల ప్రారంభమైన విషయం తెలిసిందే. వెస్టిండీస్ సిరీస్‌తో టీమిండియా మూడోసారి తనప్రయాణాన్ని ప్రారంభించింది. తొలి టెస్టులో గెలిచిన రెండో టెస్టు కూడా గెలిచేదే. కానీ వరుణుడు అడ్డురావడంతో చివరి రోజు ఆట సాగలేదు. దీంతో మ్యాచ్ డ్రా అయింది. దీంతో ఒక గెలుపు, ఒక డ్రాతో పాయింట్లు తగ్గిపోయాయి. ఇదే సమయంలో శ్రీలంకతో ఆడిన మ్యాచ్‌లో గెలవడంతో పాకిస్థాన్ తొలి స్థానంలోకి వెళ్లింది. ప్రస్తుతం జరుగుతున్న రెండో టెస్టు కూడా గెలిచేలానే ఉంది. దీంతో పాయింట్లు పెరగడంతోపాటు, తొలిస్థానంలోనే కొన్ని రోజులు పాక్ కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం పాకిస్థాన్ 12 పాయింట్లు, ఇండియా 16 పాయింట్లతో ఉన్నాయి. అయితే పాక్ 100 శాతంవిన్నింగ్ పర్సంటేజీతో తొలి స్థానంలో ఉంది. టీమిండియా 66 శాతంతో ఉంది. ఇక ఈ లిస్ట్‌లో రెండు విజయాలు, ఒక ఓటమి, ఒక డ్రాతో ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఒక గెలుపు, రెండు ఓటములు, ఒక డ్రాతో నాలుగో స్థానంలో ఇంగ్లండ్ నిలిచాయి. వెస్టిండీస్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రెండేళ్లపాటు సుదీర్ఘంగా ఈ చాంపియన్‌షిప్ కొనసాగనున్న నేపథ్యంలో మ్యాచ్‌లు జరిగే కొద్దీ ర్యాంకులు తారుమారయ్యే అవకాశంఉంది. ఇకఅంతకుముందు జరిగిన 2డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు టీమిండియా అర్హత సాధించింది. కానీ కప్‌నుఅందుకోలేకపోయింది. తొలిసారిన్యూజిలాండ్, ఇటీవలఆస్ట్రేలియా గెలిచాయి.

## లైవ్‌లోనే సొమ్మసిల్లిన సీనియర్ కామెంటేటర్

**కాలిఫోర్నియా:** సీనియర్ కామెంటేటర్, మాజీ ప్రీమియర్ లీగ్ గోల్‌కీపర్ షకా హిస్లాప్ లైవ్‌లోనే ఒక్కసారిగా కుప్పకూడంతో మైదానాంలోని వాతావరణం ఆందోళనకరంగా మారింది. వెంటనే సహాయక సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం హిస్లాప్ పరిస్థితి ఫర్వాలేదని వైద్యులు తెలిపారు. అయితే ఇలా జరగడానికి కారణమేంటో తెలియడంలేదని, కొన్ని పరీక్షలు చేసిన తర్వాత వెల్లడిస్తామని పేర్కొన్నారు.

కాలిఫోర్నియాలో ఎండ క్కువగా ఉండటంతో కళ్లు తిరిగిపడిపోయి ఉండవచ్చని సహచరులు చెబుతున్నారు. కాలిఫోర్నియాలో రియల్ మాండ్రిడ్, ఎసి మిలన్ జట్ల మధ్య స్నేహపూరిత మ్యాచ్ జరిగింది. హోస్ట్ డాన్ థామస్‌తో కలిసి షకా హిస్లాప్ కామెంట్రీ చేశాడు. అప్పటి వరకు బాగానే ఉన్న హిస్లాప్ ఒక్కసారిగా కిందకు ఒరుగుతూ పడిపోయాడు. వెంటనే థామస్ సహాయం కోసం అరుస్తూ సిబ్బందిని హెచ్చరించాడు. దీనికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన 54 యేళ్ల షకా హిస్లాప్ ఫుట్‌బాల్ కెరీర్ ముగిసిన తర్వాత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

## మేం మ్యాథ్స్‌లో వీక్, అందుకే ఇప్పటి వరకు గుర్తించలేకపోయాం: ఇషాంత్, జహీర్



**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ బౌలర్ ఇషాంత్ శర్మ, మాజీ ఆటగాడు జహీర్ ఖాన్ కామెంటేటర్లుగా అవతారమెత్తిన విషయం తెలిసిందే. తమదైన శైలిలో కామెంట్రీ చేస్తూ వీరిద్దరు అలరిస్తున్నారు. అయితే వీరు ఓ విషయంలో మాత్రం ఆశ్చర్యపోయారు. ఇదేంటి తమ మధ్య పోలిక ఇలా ఉందేంటని విస్మయానికి గురయ్యారు. ఈ ఘటన వెస్టిండీస్, భారత్ మధ్య రెండో టెస్టుకు కామెంట్రీ చేస్తున్న సమయంలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే వర్షం కారణంగా వెస్టిండీస్‌తో రెండో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. వరుణుడు ఆటంకం కలిగించడంతో అయిదో రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇదే సమయంలో జియో సినిమాకు ఇషాంత్, జహీర్ కామెంట్రీ చేస్తున్నారు. మ్యాచ్ కొనసాగకపోవడంతో ఆ ఛానల్ వీరిద్దరి టెస్టు గణాంకాలను ప్రదర్శించింది. అయితే అందులో చాలా విషయాల్లో ఒకేరకమైన గణాంకాలు ఉండటంతో వీరిద్దరూ ఆశ్చర్యపోయారు. వీరితో పాటు కామెంట్రీ నిర్వహిస్తున్న వసీం జాఫర్, ఆకాశ్ చోప్రా కూడా . ఇప్పటి వరకు ఈ విషయాన్ని గమనించలేదే అంటూ అవాక్కయ్యారు.

## రోల్స్‌రాయిస్ కారులో ధోనీ చక్కర్లు

**రాంచి:** టీమిండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనికి కార్లు, బైకులంటే మహాప్రీతి అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రాంచీలోని తన ఇంట్లో ఉన్న గ్యారేజీని చూస్తే ఎవరికైనా ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. ధోని కలెక్షన్‌లో ఉన్న వింటేజీ కార్లు, బైకులు చూస్తే వాహన ప్రియులకు మతి పోవాల్సిందే! ధోనీ దగ్గర అనేక రకాల విలాసవంతమైన కార్లు ఉన్నాయి. అందులో ప్రఖ్యాత రోల్స్ రాయిస్ మరింత ప్రత్యేకం.



తాజాగా ఈ కారులో ధోని చక్కర్లు కొట్టిన వీడియో వైరల్‌గా మారింది. రాంచీ వీధుల్లో రాయల్‌బ్లూ కలర్‌కారులో ధోని జామ్‌జామ్ అంటూ దూసుకుపోయిన దృశ్యాలు అభిమా నులను ఆకట్టుకుంటున్నాయి. కాగా ఇటీవలే మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ కారణంగా ధోనీ గ్యారేజీలో ఉన్న ఆటోమొబైల్ కలెక్షన్‌ను చూసే అవాకశం ఫ్యాన్స్‌కు లభించింది. తాజాగా మిస్టర్ కూల్ కారు నడుపుతున్న వీడియో వెలుగులోకి వచ్చింది. ఇక ఐపిఎల్ 2023లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ధోని విజేతగా నిలిపిన విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్లో గెలుపొందిన సిఎస్‌కె ఏకంగా అయిదోసారి ఛాంపియన్‌గా అవతరించింఇ. తద్వారా ఐపిఎల్‌లో అత్యధిక సార్లు టైటిల్ గెలిచిన కెప్టెన్‌గా ధోనీ ముంబై ఇండియన్స్ సారథి రోహిత్ శర్మ రికార్డును సమం చేశాడు. ఇక కెప్టెన్‌కూల్‌ధోనీ టిమిండియాకు మూడు ఐసిసి టైటిళ్లు అందించిన విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. భారత జట్టు స్టార్ క్రికెటర్‌గా, సిఎస్‌కె సారథిగా ఇలా ఎన్నో విజయాలు అందుకున్న ధోని దాదాపు వెయ్యి కోట్లకు పైగానే ఆర్జించినట్లు అంచనా. ఇక ఇటీవలే సినీరంగంలోనూ నిర్మాతగా అవతారమెత్తాడు ధోని. తమిళ ఇండస్ట్రీలో ఎల్‌జిఎం పేరిట సినిమా నిర్మించాడు.

## ఇన్వెస్టర్లకు సెబి గుడ్‌న్యూస్..

**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లలో అనేక మంది చిన్న ఇన్వెస్టర్లు ఉన్నారు. వారు ట్రేడింగ్ చేసే సొమ్ము కూడా చాలా తక్కువ. వారికి లిక్విడిటీ క్రంచ్ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనికి సెబి తీసుకుంటున్న నిర్ణయం చక్కటి పరిష్కారంగా మారనుంది. అతి త్వరలో మీరు స్టాక్స్ విక్రయించిన వెంటనే డబ్బు తక్షణమే ఇన్వెస్టర్ల ఖాతాకు బదిలీ చేయబడే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే దీనిపై తాము పనిచేస్తున్నట్లు సెబి చైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్ వెల్లడించారు. మార్కెట్ రెగ్యులేటర్ సెబి స్టాక్ మార్కెట్‌లోని ట్రేడ్‌ల తక్షణ పరిష్కారం కోసం టిప్లస్ఒ సిస్టమ్ అని పిలువబడే సిస్టమ్‌పై పని చేస్తోంది. ప్రస్తుతం ట్రేడింగ్ చేసిన తర్వాతి రోజు సెటిల్‌మెంట్ జరిగి డబ్బు జమ అవుతోంది. ఇదే విధంగా స్టాక్‌ను కొనుగోలు చేస్తే, అదే రోజున అది మీ డీమ్యాట్ ఖాతాలో ప్రతిబింబిస్తుంది. భారతదేశం తన అన్ని సెక్యూరిటీల కోసం టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్‌కు మారిన మొదటి ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని సెబి చీఫ్ వెల్లడించారు. ఈ చర్య ఇన్వెస్టర్లకు అదనంగా రూ.10వేల కోట్ల మార్జిన్ ఫండ్స్ అందించడంతో సహాయపడుతుందని ఆమె తెలిపారు. ప్రపంచంలోని చాలా అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్లు టిప్లస్2 సిస్టమ్‌పై పనిచేస్తుండగా, భారత్ టిప్లస్‌వన్ వ్యవస్థలో అగ్రగామిగా ఉందని అన్నారు. ఈ విధానం యేడాది జనవరి నెలాఖరులో పూర్తిగా అమల్లోకి వచ్చింది. సెకండరీ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్‌లలో వేగవంతమైన సెటిల్‌మెంట్ పబ్లిక్ ఇష్యూలలో త్వరిత కేటాయింపులు వంటి





పెట్టుబడిదారుల, మార్కెట్ స్నేహపూర్వక చర్యల కారణంగా ఇన్వెస్టర్లుయేడాదికి రూ.3,500 కోట్లవరకు ఆదా చేయగలిగారని సెబి చీఫ్ తెలిపారు.

## డిజిటల్ రియాల్టీలో రిలయన్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 25:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ డీల్ ప్రకటించింది. రిలయన్స్ గ్రూప్ దేశంలో డేటా సెంటర్‌లను అభివృద్ధి చేయడానికి బ్రూక్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డిజిటల్ రియాల్టీలో పెట్టుబడిని ప్రకటించింది. భారతదేశానికి చెందిన బ్రూక్ ఫీల్డ్ అండ్ డిజిటల్ రియాల్టీ కంపెనీల్లో 33.33శాతం వాటాను రిలయన్స్ కొనుగోలు చేస్తోంది. అవసరాన్ని బట్టి తర్వాతి కాలంలో పెట్టుబడి మొత్తాన్ని రూ.622 కోట్ల వరకు పెంచొచ్చని తెలుస్తోంది. డిజిటల్ రియాల్టీ ట్రస్ట్, బ్రూక్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉమ్మడి వ్యాపారం భారతదేశంలోని డిజిటల్ సేవల కంపెనీలకు కీలకమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది. ఇది అధిక-నాణ్యత, అధిక-కనెక్ట్ మరియు ఆన్-డిమాండ్ స్కేలబుల్ డేటా సెంటర్‌లను అమలు చేస్తుంది. తాజా ఒప్పందం తర్వాత ఉమ్మడి వ్యాపారంలో రిలయన్స్ సమాన భాగస్వామి అవనుంది. కొత్త జాయింట్ వెంచర్ 'డిజిటల్ కనెక్షన్ ఎ బ్రూక్‌ఫీల్డ్, జియో అండ్ డిజిటల్ రియాల్టీ కంపెనీ'గా రీబ్రాండ్ చేయబడుతోంది. జాయింట్ వెంచర్ ప్రస్తుతం



దేశంలో చైనా, ముంబైలలో డేటా సెంటర్లను అభివృద్ధి చేస్తోంది. చెన్నైలోని 100 మెగావాట్ల కాంప్లెక్స్‌లో మొదటి 20 మెగావాట్ల గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ 2023 చివరి నాటికి పూర్తవుతుందని రిలయన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 40 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముంబైలో 2.15 ఎకరాల భూమిని సేకరించినట్లు ఇటీవలే ప్రకటించింది. తాజా పెట్టుబడి డిజిటల్ పరివర్తన, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్, ప్లగ్ అండ్ ప్లే సొల్యూషన్‌లను అందించడంలో దోహదపడుతుందని జియో ప్లాట్‌ఫారమ్‌ల లిమిటెడ్ సిఇఒ కిరణ్ థామస్ అభిప్రాయపడ్డారు.

## స్పైస్‌జెట్ కార్యకలాపాలపై నిఘా తొలగింపు!

**న్యూఢిల్లీ, జులై 25:** గత కొన్ని నెలలుగా అనేక ఆర్థిక అవరోధాల్ని ఎదుర్కొంటున్న విమానయాన సంస్థ స్పైస్‌జెట్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నిఘా ఉంచిన విషయం విదితమే. మంగళవారం నుంచి నిఘాను తొలగించినట్లు సీనియర్ అధికారి తెలిపారు. డిజిసిఎ మార్గదర్శకాలకు అనుగుణంగా స్పైస్‌జెట్ విమానాల నిర్వహణకు చర్యలు తీసుకుందని, అందుకే కంపెనీ కార్యకలాపాలపై ఉన్న నిఘాను తీసేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గత యేడాది జూన్ 19 నుంచి జులై 6వ తేదీ మధ్య దాదాపు ఎనిమిది సాంకేతిక లోపాల కారణంగా డిజిసిఎ జూన్ 22న స్పైస్‌జెట్‌పై నిఘా ఉంచింది. వరుస సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్తగా నిఘా చర్యలు తీసుకున్నట్లు డిజిసిఎ అధికారులు గతంలో చెప్పారు. మరోవైపు ఆర్థికంగా పలు సవాళ్లను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌లో దాని ప్రమోటర్ అజయ్ సింఘ్ రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.





ఈ మూలధన నిధుల కేటాయింపు ద్వారా కంపెనీ ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు వీలవుతుందని కంపెనీ భావిస్తోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. వడ్డీరేట్ల విషయంలో అమెరికా ఫెడ్ నిర్ణయం, కార్పొరేట్ల ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. మరోవైపు విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలు, క్రూడాయిల్ ధరలు పెరుగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో చివరికి సెన్సెక్స్ 29.07 పాయింట్లు క్షీణించి 66,355.71 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 8.25 పాయింట్లు లాభపడి 19,680.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.87గా ఉంది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టివిఎస్‌కు చెందిన టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ ఐపిఒకు సెబీ ఆమోదం తెలిపింది. ఐపిఒలోభాగంగా రూ.750 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయనున్నారు. దాదాపు 2కోట్ల ఈక్విటీషేర్లను ప్రమోటర్లు, షేర్‌హోల్డర్లు వదులుకోనున్నారు. ఐపిఒద్వారా వచ్చిన మొత్తాన్ని రుణ చెల్లింపులకు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.




## పెరిగిన స్మార్ట్‌ఫోన్ల సేల్స్!

**న్యూఢిల్లీ, జులై 25:** ఈ యేడాది జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 3.61 కోట్ల యూనిట్ల సరఫరాను నమోదు చేసిందని, ఇది గతేడాది కంటే ఒకశాతం తగ్గిందని ప్రముఖ పరిశోధనా సంస్థ కెనాలిస్ నివేదిక తెలిపింది. గత త్రైమాసికంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ సరఫరా 18శాతం పెరగడం విశేషం. గత మూడు త్రైమాసికాలుగా భారీ క్షీణతను చూస్తున్న పరిశ్రమకు ఇది కొంత ఊరట కలిగించే అంశమని కెనాలిసిస్ అభిప్రాయపడింది. వచ్చే త్రైమాసికం నుంచి పండుగ సీజన్ మొదలు కానున్న నేపథ్యంలో కంపెనీలు అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నాయి. మాస్-మార్కెట్‌తో పాటు ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు ఆఫ్‌లైన్ మార్కెట్లో భారీ గిరాకీ కనిపించింది. కాబట్టి ఈ సారి పండుగ సీజన్‌లో ఆఫ్‌లైన్ మార్కెట్‌పై స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు దృష్టిసారిస్తాయని కెనాలసిస్‌కు చెందిన సన్యామ్ చౌరాసియా అన్నారు. ఈయేడాది ప్రారంభంలో రెండు ఫ్లాగ్‌షిప్ రిటైల్ స్టోర్లను ప్రారంభించిన ఆపిల్‌కు పోటీగా శాంసంగ్ మరిన్ని స్టోర్లను తెరిచింది. వన్ ప్లస్ కూడా టైర్-1, టైర్-2 నగరాలపై దృష్టిసారించి కొత్త స్టోర్లను ప్రారంభిస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో డిమాండ్ అత్యధికంగా ఉంది. ఆన్‌లైన్ విభాగంలో అమ్మకాలు స్థిరంగా ఉన్నాయి. కెనాలసిస్ నివేదిక ప్రకారం, జూన్ త్రైమాసికంలో శాంసంగ్ అగ్రస్థానంలో 66 లక్షల స్మార్ట్‌ఫోన్ సరఫరాతో 18శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది.

## వాణిజ్యం

## ఏడు కంపెనీలకు కేంద్రం ఝలక్

**న్యూఢిల్లీ, జులై 25:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ భారీగా ఉన్న విషయం విదితమే. కావున వాహన తయారీ సంస్థలు ఇలాంటి వెహికల్స్ తయారు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి ఫేమ్2 పథకం కింద ప్రయోజనాలను అందిస్తోంది. దీనిని అదునుగా తీసుకున్న చాలా కంపెనీలు నిబంధనలను పాటించలేదని గుర్తించి మొత్తం రికవరీ చేయాలనీ కేంద్రం ఆదేశించింది. నివేదిక ప్రకారం, ఫేమ్ 2 నియమాలను అదునుగా తీసుకున్న 7 కంపెనీలు రూ.469 కోట్లు క్లెయిమ్ చేసుకున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ మోసాన్ని గుర్తించిన కేంద్రం ఫేమ్ 2 కింద పొందిన మొత్తం డబ్బును తిరిగి వెనక్కి ఇవ్వాలని వెల్లడించింది. మరో 7 నుంచి 10 రోజుల్లోపు మొత్తం డబ్బును తిరిగి ఇవ్వని యెడల ఈ స్కీమ్ నుంచి కంపెనీని తొలగించనున్నట్లు పేర్కొంది. మన దేశంలో తయారైన విడి భాగాలను ఉపయోగించి ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసిన కంపెనీలకు మాత్రమే ప్రోత్సాహకాలు అందించాలని ఫేమ్ 2 నిబంధనలు చెబుతున్నాయి. అయితే హీరో ఎలక్ట్రిక్, ఒకినావా ఆటోటెక్, ఆంపియర్ ఈవీ, రివోల్ట్ మోటార్స్, బెన్లింగ్ ఇండియా, అమో మొబిలిటీ, లోహియా ఆటో వంటి కంపెనీలు చైనా విడిభాగాలతో వాహనాలను తయారు చేస్తున్నట్లు తెలిసింది. ఫేమ్ 2 నిబంధనలను అనుగుణంగా నడుచుకుంటున్నట్లు హీరో ఎలక్ట్రిక్, ప్రభుత్వానికి వివరణాత్మకంగా సమాచారం అందిస్తామని యాంపియర్, మాకు ఇప్పటి వరకు ఎటువంటి నోటీసు అందలేదని లోహియా కంపెనీలు వెల్లడించాయి. కాగా దీనిపైన స్పందించడానికి ఒకినావా అండ్ రివోల్ట్ నిరాకరించినట్లు తెలిసింది. మొత్తం మీద విదేశాల నుంచి ముడి భాగాలను దిగుమతి చేసుకుని వాహనాలను తయారు చేసినట్లు రుజువైతే



ఇప్పటి వరకు ప్రోత్సాహకాల కింద అందుకున్న మొత్తండబ్బు తిరిగి ఇచ్చేయాలని కేంద్రం స్పష్టం చేసింది.

## ట్విట్టర్ మార్పులపై మస్క్ వివరణ

**వాషింగ్టన్, జులై 25:** ట్విట్టర్ పేరును, లోగోను మార్చడంపై ఎలాన్ మస్క్ వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం ట్విట్టర్ బ్లూ బర్డ్ స్థానంలో ఎక్స్‌ను తీసుకు వచ్చారు. తద్వారా ట్విట్టర్ పేరును కూడా ఎక్స్‌గా మార్చినట్లు అయింది. ట్విట్టర్ పేరును మార్చడంపై చర్చ సాగుతోంది. అయితే ఈ చర్చకు ఎలాన్ మస్క్ ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు చేశారు. ట్విట్టర్‌ను ఇకపై సూపర్ యాప్‌గా మార్చాలని భావిస్తున్నానని, ఈ ఉద్దేశ్యంతోనే పేరు, లోగో మార్పు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వ్యాపార కమ్యూనికేషన్, ఆర్థిక ట్రాన్సాక్షన్స్ సహా విస్తృత ప్లాట్ ఫామ్‌గా దీనిని మార్చాలనుకుంటున్నట్లు చెప్పారు. వాక్ స్వాతంత్రానికి గుర్తుగా ట్విట్టర్‌ను మార్చాలని ఎక్స్ కార్పొరేషన్ దీనిని కొనుగోలు చేసిందని, అందులో భాగంగానే ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చామని మస్క్ తెలిపారు. కేవలం పేరు మార్చుకోవడం కాదని, ఇకపై ట్విట్టర్ లేదా ఎక్స్ అదే పని చేస్తుందన్నారు. ట్వీట్‌కు 140 అక్షరాల పరిమితి ఉన్నప్పుడు ట్విట్టర్ అనే పేరు సరిపోతుందని, కానీ ఇప్పుడు ఆ పేరు ఉండడంతో అర్థం లేదన్నారు. ప్రస్తుతం ఈ సోషల్ మీడియా వేదిక ద్వారా పెద్ద సైజ్ విడియోలు కూడా షేర్ చేయవచ్చునన్నారు. మరికొద్ది నెలల్లో ట్విట్టర్‌లో కీలక మార్పులు రానున్నట్లు చెప్పారు. ఇకపై యూజర్లు తమ ఆర్థిక లావాదేవీల కోసం ఇతర యాప్స్‌ను ఉపయోగించాల్సిన అవసరం లేదని, ఈ వేదికను అన్నింటికి అనుకూలంగా మార్చనున్నట్లు చెప్పారు. ఇప్పటికే విడియోకు సంబంధించి కొత్త ఫీచర్లు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఈ ఎక్స్ వేదిక మీ మొత్తం ఆర్థిక ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.